ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

14-1-2025 మంగళవారం సంపుటి: 30 సంచిక: 347 పేజీలు: 10+4 వెల: 6.50


క్రౌడ్ ఫండింగ్‌లో సిఎం అతిశికి ఒక్కరోజే రూ. 19.26 లక్షలు 5లో

భారత్ సరిహద్దు సమీపంలో చైనా సైనిక విన్యాసాలు!



## శుభాకాంక్షలు

మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు

-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు**

సంక్రాంతి పర్వదినం సందర్భంగా 'వార్త' కార్యాలయానికి 14వ తేదీ మంగళవారం సెలవు. 15వ తేదీ బుధవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 16 వ తేదీ గురువారం



# అభివృద్ధిలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం

## విద్య, వైద్యం, తాగునీటి రంగాలకూ పిపిపి, ఏప్రిల్ ఒకటి నుంచి అమలు


**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధి పథకాలన్నీ పిపిపి (పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యం) విధానంలోనే అమలు చేసేందుకు రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సిఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పష్టం చేసారు. ఇప్పటికే పి4 విధాన పత్రాన్ని చంద్రబాబు ప్రజలకు వెల్లడించారు,సామాజిక మాధ్యమాల్లో సవివరణ ఇచ్చారు. ఇదే క్రమంలోప్రజా, ప్రైవేటు భాగస్వామ్యంతోనే రాష్ట్రంలో అభివద్ధి పథకాలు అమలు చేస్తామని తాజాగా తెలిపారు. ఆయన అన్ని శాఖలకూ ఒక కార్యచరణను నిర్దేశించినట్లు తెలిపారు. గతంలోనూ పిపిపి విధానం అమలులో ఉన్నప్పటికీ ఇప్పుడు మాత్రం ఎక్కువగా ఈ విధానంతోనే ముందుకెళ్లాలని నిర్ణయించింది. గతంలో పరిశ్రమల ఏర్పాటులో మాత్రమే కనిపించిన పిపిపి విధానం ఇప్పుడు విద్య, వైద్యం, తాగునీరు వంటి అత్యవసర రంగాలకు కూడా విస్తరించాలని యోచిస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పిపిపి విధానాన్ని విస్తృతం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరంలో ఈ విధానానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించినట్లు తెలిసింది.

అన్ని శాఖలు తమ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలు, పనులపై ప్రతిపాదనలు కూడా సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. సాధారణంగా పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం తరపున భూమి ఇవ్వడం, అవసరమైన నీరు, రోడ్ల అనుసంధానం వంటి చర్యలు తీసుకుంటోంది. ఆతరువాత ఆయా సంస్థలు పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకుంటాయి. దీనినే పిపిపి విధానంగా చెబుతుంటారు. కొన్ని పరిశ్రమల్లో ప్రభుత్వం కూడా తన వాటా నిధులను పెడుతుంది. తద్వారా వీటిని కూడా పిపిపి విధానంగానే పరిగణిస్తారు. కొత్తగా మాత్రం అత్యంత కీలక రంగాల్లో కూడా ఇదే విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించడంతో ఆయా రంగాలు పూర్తిగా ప్రైవేటు చేతుల్లోకి వెళ్లిపోయే పరిస్థితి ఉంటుందన్న విమర్శలు వస్తున్నాయి. తాజాగా చేస్తున్న ఆలోచనలో విద్య, వైద్యం, తాగునీరు, గృహ నిర్మాణం, రవాణా అనుసంధానం వంటివి కూడా పిపిపి విధానంలోకి తీసుకురానున్నారు. ఆయా రంగాలకు చేసే ఆర్థికసాయం విషయంలో పిపిపి విధానానికి ప్రాధాన్యత ఇచ్చేలా ఉండాలని అన్ని శాఖలకూ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. కాగా, బడ్జెట్ ప్రతిపాదనల్లో రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులు, ఎక్స్‌టర్నల్లీ ఎయిడెడ్ ప్రాజెక్టులు, హడ్కో, నాబార్డ్ ఆర్థిక సాయంతో అమలుచేసే పథకాలపైనా సూచనలు చేస్తూ అవకాశం ఉన్నంత వరకు పిపిపి విధానాన్ని అమలు చేయాలని నిర్దేశించామన్నారు. ఆరోగ్యం, ఆదాయం, ఆనంద ఆంధ్రప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకుందామని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1995లో తాను పబ్లిక్ ప్రైవేట్‌పార్ట్‌నర్‌షిప్‌ను ప్రతిపాదించానని గుర్తు చేశారు. దీనివల్ల సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వాళ్లు కూడా ఉన్నత స్థానాలకు చేరుకున్నారని, గ్లోబల్ సిటిజన్‌గా, గ్లోబల్ లీడర్లు అవుతున్నారని చెప్పారు.

ఇప్పటికీ లక్షల కుటుంబాలు పేదరికంలోనే మగ్గుతున్నాయని, కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఏపీలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది కటిక పేదరికంలో ఉన్నారని చెప్పారు. వారికి విద్య, వైద్యం, పౌష్టికాహారం, మంచినీరు.. వంటి కనీస అవసరాలకు కూడా నోచుకోలేకపోతున్నారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

పేద వర్గాల చదువులు, ఉపాధి అవకాశాలు, నైపుణ్యం పెంచుకోవడానికి సహకరిస్తే ఆయా కుటుంబాలు అన్ని రకాలుగా నిలబడతాయని చంద్రబాబుచెప్పారు. సమాజంలో తమకు లభించిన అవకాశాలను అందిపుచ్చుకుని >>2

## వైభవంగా మహాకుంభ్ ఆరంభం



**ప్రయాగరాజ్, జనవరి 13:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక పండుగ మహాకుంభమేళా సోమవారం ఘనంగా ప్రారంభం అయింది. గంగా యమున సరస్వతి నదుల సంగమ ప్రదేశం ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌కు భక్తులు పోటెత్తారు. పుష్యపౌర్ణమి అయిన సోమవారం తెల్లవారుజామునుంచే లక్షలాదిమంది భక్తులు త్రివేణి సంగమానికి చేరుకుని పవిత్రస్నానాలు చేస్తుశారు. భక్తుల పూజలతో ఈ ప్రాంతం దేదీప్యమానంగా వెలుగుతోంది. ఉదయం 7.30 గంటలవరకే దాదాపు 35 లక్షలమంది ఇక్కడ పవిత్రస్నానాలు ఆచరించారని ప్రయాగరాజ్ మహాకుంభ్ కమిటీ ప్రకటించింది. 45రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి దేశ విదేశాలనుంచి కోట్లాదిమంది భక్తులు పర్యాటకులు రానున్నారు. మొత్తం 40 కోట్లమంది వస్తారని యుపి ప్రభుత్వం అంచనావేస్తోంది. భక్తులకు మెరుగైన సౌకర్యాలతోపాటు భద్రత కల్పించేందుకు రాష్ట్రప్రబుత్వం అన్ని ఏర్పాట్లుచేసింది. నదిలో నిరంతరం పహారా కాసేందుకు ప్రత్యేకంగా తేలియాడే పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటుచేసారు. అటు చిన్నచిన్న పడవలపై భద్రతా సిబ్బంది పెట్రోలింగ్ కూడాచేస్తున్నారు. భారతీయ >>2

## నలుగురు పిల్లల్ని కంటే రూ. లక్ష నజరానా

మధ్యప్రదేశ్ పరశురామ్ కల్యాణ్ బోర్డు కొత్త స్కీం 5లో

## తెలుగు వాకిళ్లలో భోగి మంటల సందడి



**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగునాట సంక్రాంతి సందడి మొదలైంది.సోమవారం తెల్లవారు జామునుంచే రాష్ట్రంలో సంక్రాంతి సందడి కనిపిస్తోంది. భోగి మంటలు గుండెల నిండుగా ఆనందరాగాన్ని పలికిస్తున్నాయి. సంక్రాంతి శోభతో తెలుగు లోగిళ్లు వెలుగులీనుతున్నాయి. భోగభాగ్యాల భోగిని సంక్రాంతిని ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు.

భోగి పర్వదినాన ఊరూవాడా తెల్లవారు జామునే సందడి నెలకొంది. ఏడాదంతా సుఖశాంతులతో ఉండాలని, నవ ధాన్యాలు, సిరి సంపదలు కలగాలని కోరుకుంటూ, భోగి మంటలు వేశారు. కొత్త కాలానికి స్వాగతం పలుకుతూ, భోగిమంటల చుట్టూ చిన్నా పెద్దా కేరింతలు కొట్టారు. విజయవాడలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇతర రాష్ట్రాల్లో స్థిరపడిన వారే కాక దేశ విదేశాల్లో ఉన్న తెలుగు వారు సైతం ఇందులో పాల్గొని ఉత్సాహంగా గడిపారు. మన సంస్కృతి సాంప్రదాయాలు నేటి తరానికి అందించాలనే లక్ష్యంతో వారిని దీనిలో భాగస్వామ్యం చేశారు. పిల్లలకు పండగ విశిష్టత, సంప్రదా >>2

# 'నామినేటెడ్'కు కసరత్తులు షురూ

**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం మూడో విడుత నామినేటెడ్ పోస్టుల భర్తీ చేసేందుకు పూర్వరంగం సిద్ధం చేసింది.ఇందుకు సంబంధించి సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,బిజెపినేత,మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో పలు పర్యాయాలు మంతనాలు జరిపారు.సాధ్యమైనంత వరకు వారం,రెండు వారాల గడువుల లోపల ఈ పోస్టులను భర్తీ చేస్తారు.ఈ పర్యాయం ఆయా కార్పొరేషన్ చైర్మన్లు,డైరెక్టర్లు పోస్టులను ప్రకటించే అవకాశం ఉంది. సిఎం చంద్రబాబు ఆదేశాలను అనుసరించి ఆయా కార్పొరేషన్ పోస్టుల భర్తీ విధానాన్ని ప్రభుత్వ యంత్రాంగం వెల్లడించింది.

కార్పొరేషన్ ఛైర్మన్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు/ బోర్డులను రెండు కేటగిరీలుగా వర్గీకరించింది. కేటగిరీలుగా వర్గీకరణ చేయడం పట్ల పదవులు పొందిన నేతలు పెదవి విరుస్తున్నారు. యాదవ, పద్మశాలీ కార్పొరేషన్లను, రాజమండ్రి, అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లను ఎ కేటగిరిలో చేర్చారు. మిగిలిన కుల కార్పొరేషన్లు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలను బి కేటగిరిలో చేర్చడం పట్ల పలు విమర్శలు వినవస్తున్నాయి. ఆర్‌టిసి జోన్ ఛైర్మన్లను కూడా ఎ కేటగిరి కింద ప్రభుత్వం చేర్చింది. ఈ మేరకు ప్రభుత్వం జిఓ ఎంఎస్ నెంబరు 8ని విడుదల చేసింది. కేటగిరి నామినేటెడ్ ఛైర్మన్‌కు నెలకు రూ.1.25 లక్షలుగా వేతనం నిర్ణయించారు. అలవెన్స్‌లు, సహాయ సిబ్బంది నియామకం, వారి జీతభత్యాలు మొత్తమ్మీద నెలకు రూ.2,77,500 డ్రా చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. బి కేటగిరి ఛైర్మన్లు, బోర్డు ఛైర్మన్‌లకు నెలకు వేతనంగా రూ.60 వేలుగా నిర్ణయించారు. అలవెన్స్‌లు, సిబ్బంది జీత భత్యాలతో కలిపి మొత్తమ్మీద రూ.1,93,500 నెలకు డ్రా చేసే అవకాశం ఉంది. ఎ కేటగిరిగా పేర్కొన్న విభాగాల్లో డైరెక్టర్‌గా నియమించిన వారికి నెలకు రూ.20 వేలు వేతనంగా పేర్కొంది. బి కేటగిరి డైరెక్టర్లుగా ఎంత వేతనమనే విషయంపై ప్రభుత్వం స్పష్టతనివ్వాల్సి ఉంది. ఈ జాబితాలో కుల సంఘాలతో పాటు కీలకమైన ఆర్‌టిఐ ఛైర్మన్లు, ఎపిపిఎస్‌సి డైరెక్టర్లు, ప్రెస్ అకాడమీ, ఎస్‌విబిసి ఛానెల్ ఛైర్మన్, డిజిటల్ కార్పొరేషన్‌తోపాటు పలు కీలక విభాగాలకు సంబంధించిన ఛైర్మన్లకు చోటు దక్కవచ్చనే ప్రచారం జరుగుతోంది.

**కేటగిరి ఎ లో కార్పొరేషన్ బోర్డు**

20 సూత్రాల ఆర్థిక పథకం, ఎపిఎస్ఎంఐ, ఎపిఐఐసి, సివిల్ సప్లై కార్పొరేషన్, ఎపి మార్క్‌ఫెడ్,

### కార్పొరేషన్లకు కేటగిరీలు

పద్మశాలీ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపిస్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపి అర్బన్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సీడ్ ఎపి, శాప్, వక్ఫ్‌బోర్డు, ఎపి ట్రైకార్, ఎపిఎస్ఆర్‌టిసి, ఎపి మారిటైమ్ బోర్డు, ఎపి టిడ్కో, ఎపి హౌసింగ్ బోర్డు, ఎపి యాదవ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపి కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోయర్స్ ఫెడరేషన్ లిమిటెడ్, ఎపి ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, ఎపిఐడిసిఎల్, ఎపిఆర్‌డిసి, ఎపి స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, ఎన్‌టిఆర్ వైద్యసేవ, స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ మిషన్, అన్నమయ్య, రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు, తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి), ఎపిఎస్ఆర్‌టిసి విజయనగరం, విజయవాడ, నెల్లూరు, కడప జోన్ రీజిన్ బోర్డు ఛైర్మన్లను ఎ కేటగిరిలో ప్రకటించారు.

ఎపిటిపిసి, ఎపి శెట్టి బలిజ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపి గవర వెల్ఫేర్ కార్పొరేషన్, ఎపి కళింగ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపి కురుభ/కురుమ, వన్యకుల క్షత్రియ, ఎపి గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్, ఎపి స్టేట్ బయో డైవర్సీ బోర్డు, ఎపి స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ (ఎపిఎస్ఎఫ్ఎల్), ఎపిటిఎస్ఎల్, ఎపి ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్, ఎపి ఖాదీ, ఇలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు, ఎపి అగ్రికల్చరల్ మిషన్, ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ, ఎపి స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్చన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ, ఎపిస్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ, ఎపి ఉమెన్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, హ్యాండ్లూమ్ వీవర్స్ కో ఆపరేటివ్ సొసైటీ, అమలాపురం, బొబ్బిలి, బాపట్ల, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు, ఎపి ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపి మాదిగ వెల్ఫేర్ కార్పొరేషన్, ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, ఎపి గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్‌లు బి కేటగిరి జాబితాలో ప్రభుత్వం పేర్కొంది.




## దావోస్‌కు సిఎం చంద్రబాబు బృందం

**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరగనున్న ప్రపంచ వాణిజ్య సదస్సులో పాల్గొనేందుకు సిఎం చంద్రబాబు నాయుడు పర్యటన ఖరారైంది. ఈ నెల 20 నుంచి 24 వరకు సిఎం చంద్రబాబు బృందం దావోస్‌లో పర్యటించనుంది. ఈ బృందంలో ఐటి మంత్రి లోకేష్, పరిశ్రమల మంత్రి టిజి భరత్, సిఎం సెక్రటరీ కార్తికేయ మిశ్రా, చీఫ్‌సెక్యూరిటీఆఫీసర్ శ్రీనాథ్ బండారు, ఆర్థికశాఖప్రిన్సిపల్‌సెక్రటరీ పీయూష్ కుమార్, ఐఅండ్‌సి డిపార్టుమెంట్ సెక్రటరీ యువరాజ్, ఎపిఇడిబి సిఇఓ సిఎం సాయికాంత్ వర్మ, కాకినాడ అర్బన్‌డెవలప్ మెంట్ అథారిటీ డైరెక్టర్ వికాస్ ముర్మట్ ఉన్నారు.

**ఐదుగురు ఐపిఎస్‌ల బదలీ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో ఐదుగురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. చింతపల్లి ఏఎస్పీగా నవజ్యోతి మిశ్రాకు పోస్టింగ్ ఇవ్వగా.. నంద్యాల ఏఎస్పీగా మందా జావలి ఆల్ఫోన్స్‌ను నియమించింది. కాకినాడ ఏఎస్పీగా పాటిల్ దేవ >>2

# మేం కలిసే పనిచేస్తున్నాం!

### భక్తులకు మరింత మెరుగైన సేవల కోసం సమష్టి కృషి

### తిరుమలలో టిటిడి ఛైర్మన్, ఇఒ, అదనపు ఇఒ సంయుక్త సమావేశం



సోమవారం తిరుమలలో టిటిడి ఇఒ, అదనపు ఇఒతో కలసి ఛైర్మన్ బిఆర్‌నాయుడు మీడియా సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**తిరుమల,జనవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** దురదృష్టవశాత్తు... పొరబాటున కొందరి నిర్వాకం వల్ల తిరుపతిలో 8వతేదీ రాత్రి తొక్కిసలాట ఘటన జరిగిందని, అంతమాత్రాన పాలకమండలి,అధికారుల మధ్య విభేదాలు ఉన్నట్లు ప్రచారం చేయడం మంచిదికాదని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఒకింత అసహనంతో వెల్లడించారు.

తిరుమల తిరుపతి దేవస్థానంలో పాలకమండలి, అధికారులు కలసి పనిచేసినపుడే లక్షలాదిమంది భక్తులకు సౌకర్యవంతమైన సేవలందించగలమన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న సామాన్య భక్తులకు త్వరితగతిన, మెరుగైన దర్శనం చేయించడానికి తామంతా కలసి పనిచేస్తున్నామని ఆయన నిర్మొహమాటంగా తెలిపారు.మా మధ్య భేదాభిప్రాయాలు లేవని, టిటిడిపై బురదజల్లే వార్తలు, అనవసరంగా దుష్ప్రచార వార్తలు రాసే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పడం మరీ విశేషం. తిరుమల విషయంలో ఒకటికి రెండుసార్లు పరిశీలించి, సంబంధిత వ్యక్తుల నుండి వాస్తవ సమాచారాన్ని తెలుసుకుని వార్తలు రాయాలని సూచించారు. కొన్ని పత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో టిటిడి ఛైర్మన్‌కు, ఇఒకు మధ్య మనస్పర్థలు ఉన్నాయంటూ వార్తలు రాయడం సరికాదన్నారు.

సోమవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరితో కలసి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సమష్టిగా మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులకు మరింత మెరుగైన,పటిష్టమైన, పారదర్శకంగా సేవలు అందించేందుకు అందరూ కలసి సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. పాలకమండలిలో కూడా సమిష్టిగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. పాలకమండలి తీసుకునే నిర్ణయాలను అమలుచేయడంలో కొన్ని సాంకేతిక కారణాలతో ఆలస్యం కావచ్చేమోగానీ, తొందరపడి అసత్యప్రచారం చేయవద్దని మీడియాకు విజ్ఞప్తి చేశారు. తిరుమల విషయంలో మీడియా >>2


సోమవారం హైదరాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన పతంగుల పండుగ దృశ్యాలు

# మేం కలిసే పనిచేస్తున్నాం!

>> సిబ్బంది కూడా కొంత మంచి దృష్టితో ఉండాలని ఆయన కోరారు. వైకుంఠ ఏకాదశికి భక్తులకు మెరుగైన సేవలందించామన్నారు. విద్యుత్‌కాంతులు, పుష్పాలంకరణలు, చక్కటి క్యూలైన్ల నిర్వహణ, శ్రీవారి దర్శనం, అన్నప్రసాదాలు, లడ్డూప్రసాదాల నాణ్యత బావుందని పెద్దసంఖ్యలో భక్తులు అభినందనలు తెలిపారన్నారు. తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో ఆరుగురు మరణించడం, 50మంది వరకు గాయపడటం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ,టిటిడిని, ప్రజలను ఎంతో బాధించిందన్నారు. ఇప్పటికే 31మందికి పరిహారం అందించామని, మరో 20మందికి రెండు మూడురోజుల్లో పరిహారం అందజేస్తామని ఛైర్మన్ వెల్లడించారు. ఇకపై చిన్నపొరబాట్లు కూడా జరగకుండా చాలా ముందు జాగ్రత్తతో సేవలు అందిస్తున్నామని బిఆర్‌నాయుడు తెలిపారు. ఇకనుండి దేవుడి గురించి,ఇక్కడ జరిగే మంచి కార్యక్రమాలు, నిత్యకైంకర్యాలు గురించి విస్తృత ప్రచారం చేయాలని ఆయన కోరారు.

**సమన్వయలోపం అస్సలు లేదు: ఇఒ శ్యామలరావు**

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పన, మరింతగా మంచి పనులు చేపట్టే విషయంలో టిటిడిలో పాలకమండలిలో చర్చించి తీసుకునే నిర్ణయాలను అమలు చేయడం తమ బాధ్యత అని టిటిడి ఇఒ శ్యామలరావు తెలిపారు. ఛైర్మన్,ఇఒ మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవని, సమన్వయలోపం అస్సలు లేదన్నారు. గత ఆరునెలల కాలంలో భక్తులకు అన్నప్రసాదాలు, లడ్డూల నాణ్యత మెరుగుపరచడం జరిగిందన్నారు. దళారీ వ్యవస్థను పూర్తిగా అరికట్టగలిగామన్నారు. విజన్ డాక్యుమెంట్ 2047 ప్రకారం మాస్టర్‌ప్లాన్‌ను అమలుచేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన సమయాల్లో వివిధ రంగాలకు చెందిన నిపుణుల నుండి సూచనలు, సహకారం తీసుకోవడం గత కొన్ని సంవత్సరాలుగా వస్తుందన్నారు. భక్తుల తొక్కిసలాట అంశం న్యాయవిచారణ పరిధిలో ఉందని, న్యాయవిచారణలో పూర్తి విషయాలు వెల్లడవుతాయన్నారు.

**భక్తులకు త్వరితగతిన దర్శనం: అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**

శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తుల సంఖ్య రెట్టింపవుతోందని, భక్తుల రద్దీకి తగ్గట్లు ఎక్కువ సమయం వేచిఉండకుండా త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించేందుకు చూస్తున్నామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి తెలిపారు. విచక్షణ కోటాను,మానవజోక్యాలను తగ్గించి భక్తులకు త్వరితగతిన దర్శనం చేసేలా సాంకేతికతను వినియోగించుకునేందుకు చూస్తున్నామన్నారు.

వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా అన్ని వర్గాల భక్తులకు భేషుగ్గా ఏర్పాట్లు చేసి సంతోషకరమైన దర్శనాలు చేయించామని వెల్లడించారు. దాతల విభాగాన్ని పూర్తిగా ఆడిట్ చేయించి, అర్హులైన దాతలకు సేవలందేలా, మధ్యవర్తులను పూర్తిగా నిషేధించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు మరింత పారదర్శకంగా వసతి గదులు కేటాయింపులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారి వాట్సాప్‌కే పూర్తిసమాచారం, రిజిస్ట్రేషన్ చేసే ఏర్పాట్లు జరుగుతున్నాయని అదనపు ఇఒ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధం, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్‌ఒ నీలిమ, విఎస్‌ఒ అల్లంసురేంద్ర పాల్గొన్నారు.

## మూడోరోజు సాగిన సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,( ఆత్రేయ పురం) ప్రభాతవార్త :** సంక్రాంతి పండగను తలపించేలా సంక్రాంతి పండగకు ముందే అంబరాన్ని అంటేలా ఆత్రేయపురంలో నిర్వహించిన సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు మూడవ రోజు రసవత్తరంగా సాగిన ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్,పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, హాజరయ్యారు. సత్యానందరావు, సుబ్రహ్మణ్యం,ఆకుల రామకృష్ణ జెండా ఊపి సెమీ ఫైనల్ డ్రాగన్ పడవ పోటీలను ప్రారంభించారు. ఉత్కంఠ భరితంగా డ్రాగన్ పడవల పోటీలు జరిగిన డ్రాగన్ పడవల పోటీల సెమీ ఫైనల్స్‌లో అద్భుతంగా ప్రతిభ కనబరిచి పల్నాడుపేంథర్స్, జంగారెడ్డిగూడెం జెయింట్స్, ఎన్టీఆర్ ఈగిల్స్ ఫైనల్‌కు చేరుకున్నాయి. ఫైనల్ పోటీలలో నువ్వా నేనా అన్నట్టు పోటీలో నిలిచిన జంగారెడ్డిగూడెం, పల్నాడు పెంథర్స్‌లో విజేత ఎవరో తేల్చడం నిర్వాహకులకు కష్టతరం అయ్యింది.ఎమ్మెల్యే సత్యానందరావు సూచనల మేరకు కను రెప్ప పాటు తేడాలో పోటీలో విజేతలుగా నిలిచిన జంగారెడ్డిగూడెం జెయింట్స్, పల్నాడు పెంధర్స్ జట్లను మొదటి విజేతలుగా నిర్వాహకులు ప్రకటించారు.రెండవ స్థానం రద్దు చేయడంతో మూడవ స్థానాన్ని ఎన్టీఆర్ ఈగల్స్ జట్టు కైవసం చేసుకున్నారు.విజేతలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతులమీదుగా రెండు జట్లకు చెరొక లక్ష రూపాయల నగదు బహుమతి, చెరొక ట్రోఫీలను , మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసారు.ఎన్టీఆర్ ఈగిల్స్ జుట్టు తృతీయ స్థానంలో నిలిచి రూ.30 వేలు నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు.

**ముగ్గుల పోటీల విజేతలు**

ఈ సంబరాలలో భాగంగా మొదటి రోజు జరిగిన రంగవల్లుల పోటీలలో రావులపాలెం గ్రామానికి చెందిన జి అమ్మాజీ మొదటి విజేతగా,ఈతకోట గ్రామానికి చెందిన కె సృజన రెండవ విజేతగా,రాజమహేంద్రవరానికి చెందిన టి ఆదిశ్రీ మూడవ విజేతగా నిలిచారు.


సోమవారం జమ్మూ కాశ్మీర్‌లో సోనామార్గ్ టన్నెల్‌ను ప్రారంభించి అందులో పర్యటించిన ప్రధాని మోడీ

# వైభవంగా మహాకుంభ్ ఆరంభం

>> విలువలు సంస్కృతిని గౌరవించే కోట్లాదిమందికి ఈరోజు చాలాప్రత్యేకమైన రోజని ప్రయాగరాజ్‌లో మహాకుంభ్‌మేళా ప్రారంభం అయిందని,విశ్వాసం భక్తి,సాంప్రదాయాల సంగమంతో ఎంతోమందిని ఒకచోటచేర్చిందని అన్నారు. మనదేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ఈ వేడుక ప్రతిబింబిస్తుందని పవిత్రస్నానాలు అంచరించి భగవంతుడి ఆశీస్సులు తీసుకునేందుకు లెక్కలేనంతమంది రావడం ఎంతో సంతోషంగా ఉందని మోడీ రాసారు. పదివేల ఎకరాల్లో కుంభ్‌మేళాకు ఏర్పాట్లుజరిగాయని ఏసమయంలో అయినా 50 లక్షలమందినుంచి కోటి మంది ఉండగలిగేలా సౌకర్యాలను కల్పించామని సిఎం యోగి ఆదిత్యనాథ్ ఇప్పటికే వెల్లడించారు. భద్రతకోసం 55 పోలీస్ స్టేషన్లనుప్రభుత్వం ఏర్పాటుచేసింది. 45వేల మంది పోలీసులను మొహరించింది. సాధువులకు సంబంధించిన 13 అఖాడాలు కుంభమేళాలో భాగం కానున్నాయి.

**మహాకుంభ్‌కు యుపి ఆదాయం రూ.2లక్షలకోట్లు!**

ఉత్తరప్రదేశ్‌లోని త్రివేణి సంగమంలో అట్టహాసంగా ప్రారంభం అయిన ప్రపంచ ఆధ్యాత్మిక పండుగలో తొలిరోజే 35 లక్షల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ఈసారి 40 కోట్లమందికిపైగాభక్తులు వస్తారన్న అంచనాలువేసిన ఉత్తరప్రదేశ్ యోగి ప్రభుత్వానికి ఈ పవిత్ర వేడుకలద్వారా సుమారు రెండులక్షలకోట్ల రూపాయలకుపైబడి ఆదాయం వస్తుందని అంచనావేస్తున్నారు. నాలుగువేల హెక్టార్లలో భారీ ఏర్పాట్లుచేసిన యుపి ప్రభుత్వం ఫిబ్రవరి 26వరకూ అనుక్షణం భక్తులకు భద్రతకల్పిస్తోంది. ఏడువేల కోట్ల బడ్జెట్‌తో రూపొందించిన ఈసౌకర్యాల కల్పన ఎంతో ఆసక్తిగా మారింది. యాత్రీకులు సగటున ఒక్కొక్కరు ఐదువేలు ఖర్చుచేసినా 40 కోట్లమందినుంచి రెండులక్షల కోట్ల వరకూ యుపి రాష్ట్రం ఆదాయం రాబడుతుందని అంచనావేస్తున్నారు. ఒక వ్యక్తి సగటు వ్యయం రూ.10వేలవరకూ ఉంటుందని న్యూస్ ఏజెన్సీలు అంచనావేస్తున్నాయి. ఈ పుష్కర రాబడులు జిడిపిలో ఒకటిశాతంకుపైగా పెరుగుదలను నమోదు చేస్తుందని సర్వేలు చెపుతున్నాయి. 2019లో జరిగిన అర్ధకకుంభమేళాకు 1.2 లక్షల కోట్లరూపాయలు ఆదాయం వచ్చిందని అధికారులు చెపుతున్నారు. ఆరకోజు 24కోట్లమంది భక్తులు సందర్శించారు. ఈ ఏడాది మహాకుంభమేళాకు 40 కోట్లమంది వస్తారని అంచనా. 144 ఏళ్లకు ఒకసారి వచ్చిన ఈ మహాకుంభ్‌లో పుణ్యస్నానాలకోసం దేశవిదేశాలనుంచి భక్తులు వస్తారు.


సోమవారం ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నివాసంలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోడీ, చిరంజీవి తదితరులు

# నారావారిపల్లిలో 33 కెవి సెమీ ఇండోర్ సబ్ స్టేషన్

## శిలాఫలకం ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**చంద్రగిరి, జనవరి 13 ప్రభాతవార్త:** తన స్వగ్రామం నారావారిపల్లిలో 33/కెవి సెమీ ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శిలాఫలకం అవిష్కరించి శంకు స్థాపన గావించారు. సంక్రాంతి సంబరాలకు విచ్చేసిన ముఖ్యమంత్రి సోమవారం పలు అభివృద్ధి, సామాజిక, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ సూక్ష్మనీటిసాగు పథకం ద్వారా నారావారిపల్లికి చెందిన బలరాం నాయుడు, జ్యోతి ఇద్దరు రైతులకు డ్రిప్ పరికరాలను అందజేశారు. ఆ మేరకు ఏపిఎంఐపి ప్రాజెక్టు ద్వారా అర్హులైన వారికి గుర్తించి అందజేయాలని జిల్లా అధికారి సతీష్‌ను ఆదేశించారు. నారావారిపల్లిలో ప్రతి ఇంటికి సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఏపిఎస్పిడిసిఎల్ సిఎండి సంతోష్ రావును ఆదేశించారు. ఏ.రంగంపేటలోని జడ్పీ హైస్కూల్‌ను స్టేట్ ఆఫ్ ఆర్ట్ ద్వారా ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడానికి శ్రీసిటీ సౌజన్యంతో రూ.1.10 కోట్లు వెచ్చించనున్నారు.

ఈనిధులతో పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఐఎఫ్‌పి ప్యానెల్స్, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, ఎఐ రోబొటిక్ ల్యాబ్, క్రీడా సామగ్రి మౌళిక సదుపాయాల కల్పనకు శంకు స్థాపన గావించారు. అదేవిధంగా నారావారిపల్లి పరిధిలోని 8 అంగన్వాడి కేంద్రాలలోని కార్యకర్తలకు సామర్థ్య పెంపుల కార్యక్రమాన్ని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, కేర్ అండ్ గ్రో సామాజిక చైతన్య ప్రతినిధుల ద్వారా తిరుపతి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు అమలుకై ముఖ్యమంత్రి సమక్షంలో ఎంఓయు కుదుర్చుకున్నారు. ఇది ఇప్పటికే కుప్పంలో 480 సెంటర్లలో తమ సేవలను నిర్వహిస్తున్నారు.

# జగ్గయ్యపేట ప్రాంతంలో జోరుగా కోడి పందాలు, జూదాలు

**నిన్న పందెం బరులను ధ్వంసం చేసిన పోలీసులు.. నేడు అడ్రస్‌లేని పోలీస్‌స్పెషల్ టీమ్**


జగ్గయ్యపేట ప్రాంతంలో జోరుగా కోడి పందాలు నిర్వహిస్తున్న దృశ్యం

**జగ్గయ్యపేట, జనవరి 13, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం భోగి పండుగతో పాటు కోడి పందాలు, కాయ్ రాజా కాయ్ జూదాలు జోరుగా ప్రారంభమయ్యాయి. గ్రామాల శివార్లలో పొలాలు, మామిడి తోటల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి బెట్టింగ్స్ బృందాలు విజృంభించాయి. తొలుత పోలీస్ స్పెషల్‌టీమ్ పేరుతో పోలీసులు కఠినవైఖరి అవలంభిస్తూ చదునుచేసివున్న పందాల శిబిరాలను దున్నించి ధ్వంసం చేశారు. అయితే తెల్లవారేసరికే పందాల శిబిరాలు యధావిధిగా దర్శనమిచ్చాయి. శిబిరాల నిర్వాహకులు భారీ బెట్టింగ్స్‌తో కోడి పుంజుల కాళ్లకు కత్తులు కట్టి పందాలు మొదలుపెట్టారు. పోలీస్‌స్పెషల్ టీమ్ అడ్రస్ లేకుండా పోయింది. కత్తి వేటుకు నేరకొరుగుతున్న పుంజుల రక్తం శిబిరాల్లోని సందర్శకుల కేరింతలకు దారితీస్తూ పందెంలో గెలిచిన వారి ఆనందోత్సాహాలు, ఓడిన వారి మౌన ముద్రలతో వాతావరణమంతా ఉద్వేగభరితంగా మారిపోతున్న దృశ్యాలు కన్పించాయి. ఇదిలాఉంటే ఒకపక్క కోడి పందాలు జరుగుతుండగా మరోపక్క పేకాటలు, మూడుముక్కల జూదాలు, మద్యం అమ్మకాలతో చట్టం అపహాస్యం పాలైంది. జగ్గయ్యపేట పట్టణం, మండలం, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండాల పరిధిల్లోని పలు గ్రామాల్లో పందాల శిబిరాలు కొనసాగుతున్నట్లు సమాచారం. పోలీసు అధికారులు అంతులేకుండా పోయారని, సెల్‌ఫోన్స్‌కుకాల్‌చేసినా అధికారులు స్పందించటంలేదని పలువురు ఆరోపించారు. దీంతో జూదాలను పరోక్షంగా పోలీసుల సహకారం ఉన్నట్లు చెప్పుకుంటున్నారు. జగ్గయ్యపేట ప్రాంతంలో ప్రతి ఏడాది సంక్రాంతి పర్వదిన మూడు రోజులపాటు కోడి పందాలు, రకరకాల జూదాలు, అక్కడే లిక్కర్ అమ్మకాలు కూడా జోరుగా నిర్వహించే దళారులకు ఈదఫా పోలీసులు హడలెత్తిస్తున్నారని తొలుత ప్రజానీకం అభిప్రాయపడేలా పోలీసులు ప్రవర్తించారు. జగ్గయ్యపేట పట్టణంతోపాటు మండలం, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల పరిధుల్లో పలు రియల్ ఎస్టేట్ ప్లాట్లు, పొలాల్లో పందెం బరులు ఏర్పాట్లు జరుగుతున్న నేపథ్యంలో అసాంఘికక్రీడలు కొనసాగుతున్నాయి. సంక్రాంతి, కనుమ పండుగల రెండురోజులు కూడా ఇవి కొనసాగనున్నాయి మరి!

# కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నివాసంలో సంక్రాంతి వేడుకలు

**హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి నివాసంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. దేశ రాజధాని ఢిల్లీలోని కేంద్ర మంత్రి నివాసంలో సోమవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్, మెగాస్టార్ చిరంజీవి, ఎంపిలు డా.లక్ష్మణ్, అనురాగ్ ఠాకూర్, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్‌రావు, గోడెం నగేష్, బాలశౌరి, కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, డి.కె.అరుణ సహా పలువురు తెలంగాణ బిజెపి నేతలు సైతం వేడుకలోపాల్గొన్నారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా గవర్నర్ బండారుదత్తాత్రేయలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడి, లోకసభ స్పీకర్ ఓం బిర్లా, మెగాస్టార్ చిరంజీవి, పివి సింధు, డా.నాగేశ్వర్‌రావులు జ్యోతినప్రజ్వలన చేశారు.

# తెలుగు వాకిళ్లలో భోగి మంటల సందడి

>> యాలను తెలియజేశారు. తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా భావి తరాలకు తెలియజేయడం, వారు పాటించేలా చేయడమే ఆశయంగా వేడుకలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పట్టణం నుంచి పల్లెకు చేరిన వారంతా వేకువజామునే లేచి భోగి మంటలు వేశారు. ఆటపాటలతో సందడి చేశారు. శ్రీసత్య సాయి జిల్లా పెనుకొండలోని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత నివాసం వద్ద ఉదయాన్నే భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ఒంగోలులోని టిడిపి ఆఫీసులో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు భోగి వేడుకల్లో పాల్గొన్నారు. విజయనగరం జిల్లా వ్యాప్తంగా భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడల వేకువ జాము నుంచే భోగి మంటలతో ప్రజలు సందడి చేశారు. గంగిరెద్దులు, హరిదాసులు ఆటపాటలతో అలరించారు. సంక్రాంతి శోభతో తెలుగు ఇళ్ళన్ని వర్ణించలేని ఆనంద ఫలాల రుచులను పండిస్తున్నాయి. భోగభాగ్యాల సంక్రాంతిని ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)కార్యాలయంలో భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భోగిమంటలు వెలిగించి సంబరాల్లో ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట టిడిపి కార్యాలయంలో సోమవారం ఘనంగా భోగి వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో పాల్గొని అభిమానులతో కలిసి ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు నృత్యం చేశారు. భోగి పండుగను పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయం ముందు భోగి మంటలు వేశారు. వేకువ జామున ఆలయ మహాద్వారం ముందు అధికారులు,అర్చకులు భోగి మంట వేశారు. శ్రీవారి సేవకులు, భక్తులు గొబ్బీలు పెట్టారు. భోగి పూర్తైన తరువాత శ్రీవారికి ధనుర్మాస కైంకర్యాలు, నిత్య కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి దర్శనానికి భక్తులను అనుమతించారు. శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండలోని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత నివాసం వద్ద ఉదయాన్నే భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ఒంగోలులోని టిడిపి ఆఫీసులో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు భోగి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అందరికీ భోగి శుభాకాంక్షలు తెలిపారు. విజయనగరం జిల్లా వ్యాప్తంగా భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడల వేకువ జాము నుంచే భోగి మంటలతో ప్రజలు సందడి చేశారు. నెల్లూరు జిల్లాలో భోగి పండుగను వైభవంగా జరుపుకున్నారు. నెల్లూరులో పలు డివిజన్లలో భోగి వేడుకల్లో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పాల్గొన్నారు. కార్యకర్తలతో కలిసి పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మంత్రి నారాయణ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం కొమరిపాలెంలో స్థానిక కూటమి నాయకుడు ద్వారంపూడి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో భారీ భోగిమంట ఏర్పాటు చేశారు. 20 అడుగుల ఎత్తు, 40 అడుగుల చుట్టూ విస్తీర్ణతతో భోగి మంట కోసం భారీగా దుంగలు ఏర్పాటు చేశారు. అనపర్తి ఎమ్మెల్యే ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి భోగిమంట వెలిగించి వేడుకలను ప్రారంభించారు. సంక్రాంతి శోభతో తెలుగు లోగిళ్లు వెలుగులీనుతున్నాయి. భోగభాగ్యాల సంక్రాంతిని ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు.

**భోగి శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు**

సిఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలందరికి భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగి మంటలతో సమస్యలన్నీ పోయి ప్రజలందరికీ భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. మంత్రి లోకేశ్ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలుపుతూ భోగి మంటలు జీవితాల్లో సరికొత్త కాంతులు తీసుకురావాలి తెలిపారు.

రాష్ట్ర ప్రజలందరికి భోగి పండుగ శుభాకాంక్షలు. పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని, పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలని తెలుగువారి మక్కువైన పండుగ భోగిపండగని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్‌వేదికగా పోస్టు చేసారు.భోగి ముచ్చట్లు తెలుగువారికే స్వంతమన్నారు.ఈ పండుగ అందరికి భోగభాగ్యాలను ఇవ్వాలని కోరారు.

## భాగస్వామ్యం

>> ఆయా రంగాల్లో అగ్రస్థానాలకు చేరుకున్న వాళ్లు చాలామంది ఉన్నారని, వాళ్లంతా సమాజానికి తమవంతు తిరిగి ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

పి4 విధానంపై ప్రతి ఒక్కరి సలహాలు, అనుభవాలు, ఆలోచనలు, సూచనలను స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని చంద్రబాబు చెప్పారు. దీనికోసం ప్రత్యేకంగా ఓ పోర్టల్‌ను తీసుకు వస్తామని, 30 రోజుల పాటు ప్రతి ఒక్కరి ఆలోచనలను స్వీకరిస్తామని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో జీరో పావర్టీని సాధిద్దామని అన్నారు. తెలుగు జాతిని నంబర్ 1 చేసే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని కోరారు.

## చంద్రబాబు బృందం

>> రాజ్ మనీశ్, తాడిపత్రి ఏఎస్పీగా రోహిత్ కుమార్ చౌదరి, రాజంపేట ఏఎస్పీగా మనోజ్ రామ్నాథ్ హెగ్డే బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేరిట ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. బదిలీ.ఆపై పదోన్నతి పొందిన ఈ ఐదుగురు ఐపీఎస్ లు ప్రస్తుతం గ్రేహౌండ్స్ లో అస్సాల్ట్ కమాండర్లుగా పని చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 15-01-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
విదియ రా.3.24
పుష్యమి ఉ.10.27
వర్జ్యం : రా.11.41-1.20
దు.మ.12.02-12.47
శుభసమయం: ఉ.7.00-7.40,
మ.2.30-3.15
రాహుకాలం – మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** మంచి చెడులను విశ్లేషించుకొని అడుగులను జాగ్రత్తగా ముందుకు వేస్తారు. శుభవార్తలు.

**వృషభం :** మీ పరోక్షంలో జరుగుతున్న అన్యాయాలు వెలుగు చూస్తాయి. బ్యాంక్ ఋణాలు మంజూరవుతాయి.

**మిథునం:** ముఖ్యపత్రములను పోగొట్టుకొనుట లేక తాత్కాలికముగా కనబడక పోవుట వంటి సమస్యలు ఎదురు అవుతాయి.

**కర్కాటకం :** ఋణాలు ఇవ్వడం, ఋణాలు తీసుకోవడం రెండు కలిసి రావు. అదృష్టాన్ని పెద్దగా నమ్మరు.

**సింహం:** మిత్రుల ద్వారా అందిన విలువైన సమాచారం ఆధారంగా నూతన ప్రణాళికలు ఏర్పరచుకుంటారు.

**కన్య :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ది పొందుతారు.

**తుల :** వృత్తి వ్యాపారాలు అనుకూలంగా వుంటాయి. ఉద్యోగాలకు పదోన్నతులు లభిస్తాయి.

**వృశ్చికం:** కళలు, రాజకీయ, రంగాలలోని వారికి సన్మాన యోగం. ఆర్థిక ప్రయోజనాలు పొందుతారు.

**ధనుస్సు:** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం:** వస్త్ర, వడ్రంగి, ఫాస్ట్‌ఫుడ్ వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** అర్థం లేని రాజకీయాలతో కాలాన్ని వ్యర్థంగా గడుపుతున్న వారిని హెచ్చరిస్తారు.

**మీనం:** బహిరంగ సమావేశాలలో పాల్గొంటారు. బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వారం - వర్జ్యం

తేది : 14-01-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
కృ.పాడ్యమి రా.3.22
పునర్వసు ఉ.10.16
వర్జ్యం : సా.6.20-7.56
దు.ఉ.9.03-9.48, 2) రా.10.27-11.12
శుభసమయం: ఉ.7.55-9.00,
సా.5.30-6.15
రాహుకాలం – మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారికి అనుకూలంగా ఉంటుంది. సంఘ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృషభం :** ఇంటా బయటా ప్రోత్సాహకరమైన పరిస్థితి ఉంటుంది. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** జీవిత భాగస్వామి సహాయ సహకారాలను అందుకుంటారు. ఇంటర్వ్యూలకు హాజరవుతారు.

**కర్కాటకం :** ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. వృత్తిలో అభివృద్ధి సాధిస్తారు.

**సింహం:** మీకు ఇష్టం లేని పనిని ఇతరుల వత్తిడి మేరకు గత్యంతరం లేకచేయవలసి వస్తుంది.

**కన్య :** గ్రంథాలను అధ్యయనం చేస్తారు. రచనా వ్యాసంగాలను సాగిస్తారు. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**తుల :** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా కాలాన్ని గడపగలుగుతారు. నూతన పరిచయాలు.

**వృశ్చికం:** రచనా ప్రాధాన్యంగా కలిగినటువంటి రంగంలోని వారికి నూతన అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** మంచి చెడులను విడమరచి చెప్పే సన్నిహిత వర్గం అందుబాటులో ఉంటారు.

**మకరం:** వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా చెప్పుకోదగిన ఒడిదుడుకులేవీ ఏర్పడవు.

**కుంభం:** తినకపోతే నీరసం, తింటే ఆయాసం అన్న విధంగా ఆరోగ్యం ఇబ్బంది పెడుతుంది.

**మీనం :** మంచి ఫలితాలను సాధించాలంటే, మంచి పరిచయాలు కూడా అవసరమేనని భావిస్తారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## రాష్ట్రస్థాయి ఎడ్ల విజేత ఎస్ఎస్ బ్రదర్స్ జట్టు

**కొవూరు (నెల్లూరు), జనవరి 13, ప్రభాతవార్త:** కొవూరులో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీల్లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అల్లూరుకు చెందిన ఎస్ఎస్ బ్రదర్స్ ఎడ్ల జట్టు ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ప్రథమ స్థానం పొందిన ఈ జట్టుకు రూ. 40,000తో పాటు వెండి కప్పును కూడా అందజేశారు. ద్వితీయ బహుమతిని సాధించిన వరిసిద్ది వినాయక పొట్టేలపాలెం ఎడ్ల జట్టుకు రూ25,000లతో పాటు వెండి కప్పును అంద జేశారు. తృతీయ బహుమతి 20,000 సాధించిన గంగపట్నం గ్రామానికి చెందిన చాముం డేశ్వర సీ ఫుడ్స్ ఎడ్ల జట్టు, నాల్గవ బహుమతి 15,000 పొందిన పాటూరుకు చెందిన రమ్య తల్లి ఎడ్ల జట్టు, ఐదో బహుమతి 10, 000లను రంగ నాయకులపేటకు చెందిన రంగనాథస్వామి ఎడ్ల జట్టు పొందారు.

# శ్రీకాళహస్తిలో సంక్రాంతి సంబరాలు



**శ్రీకాళహస్తి, జనవరి 13 ప్రభాతవార్త** ప్రతి ఏడాది మొదటగా వచ్చే పండుగల్లో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు ఎంతో ముఖ్యమైనవిగా చెప్పుకోవచ్చును. సంక్రాంతి సంబరాల్లో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలోని వీధుల్లో జనంతో నిండిపోయింది. ఆదివారం రాత్రి నుంచి నాలుగుమాడవీధుల్లో భోగి వెలిగించారు. రాగా ముత్యాలమ్మగుడి వీధిలోని ముత్యాలమ్మ ఆలయం,ఏడుగంగమ్మల ఆలయం, పెండ్లి మండపం, బేరివారి మండపం, శ్రీకాళహస్తీశ్వరాలయంలోని కంచుగడప వద్ద భారీ ఎత్తున భోగి మంటలను వేసి చలి కాచుకున్నారు. పట్టణంలోని ప్రధానవీధులయిన నెహ్రూవీధి, సినిమావీధి, బజారువీధి, నగరివీధులు జనంతోనూ, ద్విచక్రవాహనాలతో నిండిపోయాయి. ఈమార్గంలో ఉన్న బట్టల దుకాణాల్లో ఎటుచూసినా జనం పండగకు కొత్తబట్టలు కొనుగోలు చేసుకున్నారు. మూడు రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతుంది. ఇక గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన జనంతో వీధులు నిండిపోయాయి. ఆర్‌టిసి బస్టాండువీధుల్లో కూడా జనం కిటకిటలాడారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ఇళ్లకు కొత్తశోభను సంతరించుకున్నాయి. గ్రామీణులు ఇంటికి కొత్తరంగులు వేయడానికి రంగులను తీసుకువెళ్తున్నారు. ఇక ఆర్టిసి బస్టాండు, బాబుఅగ్రహారం, కుమారస్వామి తిప్పవీధులు జనంతోనిండిపోయాయి. ఎక్కడ చూసినా ప్రజలు తమ చిన్నారులకు కొత్తబట్టలను కొనుగోలుచేసుకుని కావాల్సిన సామగ్రిని తీసుకుని వెళ్తున్నారు. ఇక మార్కెట్‌వీధిలో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. కూరగాయల వ్యాపారస్తులుసైతం రోడ్లపైనే కూరగాయలను ఉంచి అమ్ముతున్నారు. ఇక బట్టల వ్యాపారస్తులు సైతం తమ రేట్లను తగ్గించలేదు. ఇక మహిళలు, యువతులు చీరల దుకాణాల్లో తమకు వచ్చిన వాటిని కొనుగోలు చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో దుకాణాలు కొత్తశోభను సంతరించుకున్నాయి. పండగ అంటే కొత్త బట్టల కొనుగోలుకే ప్రాధాన్యత ఇస్తున్నారు. దాంతో వీధికి నాలుగైదు బట్టల దుకాణాలు వెలుస్తున్నాయి. ఎన్ని దుకాణాలు వెలసినా రద్దీ మాత్రం తగ్గటం లేదు. ఇక సంక్రాంతి సందర్భంగా చెరుకు గడలు సిద్ధమయ్యాయి. మహిళలు రంగవల్లులకు రంగులు అద్దడం కోసం రంగులను కొనుగోలు చేయడం కనిపించింది. పెండ్లిమండపం వద్ద ట్రాఫిక్ ఎక్కువ కావడంతో పోలీసులు క్రమబద్ధీకరించారు.ఇక మహిళలు మట్టి గొబ్బెమ్మలను కొనటం కనబడింది. ముత్యాలమ్మగుడివీధిలోని కుమ్మరి మిట్ట వద్ద మట్టి ఏనుగులపై గొబ్బెమ్మను తయారుచేసిన విగ్రహాలను పూజలు జరిపి కొనుగోలు చేయటం కనబడింది. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో సోమవారం వ్యాపారాలకు వర్షం బ్రేక్ వేసింది. ఆదివారం రాత్రి నుంచి శ్రీకాళహస్తిలో వర్షం కురుస్తూనే ఉంది. సోమవారం వ్యాపారం సమయంలో వర్షం పట్టుకోవటంతో కిరాణ వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు రోజుల పాటు భారీ ఎత్తున బట్టల వ్యాపారాలు సాగాయి.

# తిరుమల సమాచారం

## సంక్రాంతి ఆనందం నింపాలి

**- టిటిడి ఛైర్మన్,ఇఒ,అదనపు ఇఒ శుభాకాంక్షలు**



**తిరుమల,జనవరి 13ప్రభాత వార్తప్రతి నిధి:** హిందువుల సంప్రదాయాలకు నిలయమైన తెలుగుపండుగల్లో ఎంతో ప్రాధాన్యత ఉన్న సంక్రాంతి ప్రజలకు ఆనందం నింపాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్య చౌదరి ఆకాంక్షించారు. శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరి ఇళ్లలో ఆనందం నింపాలని, ఆరో గ్యం, ఐశ్వర్యం కలగాలని కోరారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా భక్తులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తులతో కలసి ఛైర్మన్ భోగిమంటలు



**తిరుమల,జనవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై భక్తులతో కలసి సాంప్రదాయమైన భోగిపండుగను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు జరుపుకున్నారు. సోమవారం వేకువజామున 4గంటలకు తిరుమలలోని ఛైర్మన్ క్యాంపు కార్యాలయం వద్ద భోగిమంటలు వేశారు. శ్రీవారి భక్తులకు, సిబ్బందికి భోగిపండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలతో, సుఖసంతోషాలతో శ్రీవారి భక్తులు, తెలుగుప్రజలు పండుగలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ శ్రీవారి ఆశీస్సులు కలగాలని తెలిపారు.

## లడ్డూ వితరణశాల కౌంటర్లో అగ్నిప్రమాదం

**- 47వ కౌంటర్‌లో మంటలు - పరుగులుతీసిన భక్తులు**

**తిరుమల,జనవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం గోవిందనామస్మరణల నడుమ ..భక్తులరద్దీతో కిటకిటలాడే తిరుమలలోని లడ్డూప్రసాద వితరణశాలలో సోమవారం ఉదయం అకస్మాత్తుగా మంటలు లేచాయి. అక్కడ మొదటి అంతస్తులో ఒక్కసారిగా ఏం జరుగుతుందో తెలుసుకోలేని భక్తులు క్యూలైన్ల నుండి పరుగులు తీశారు. ఓ కౌంటర్లో విద్యుత్ వైర్లు షార్ట్‌సర్క్యూట్ జరిగి కంప్యూటర్‌కు ఉన్న సిపియు వైర్లు తగలబడటంతో మంటలు పెద్దగా వ్యాప్తి చెందాయి. సోమవారం ఉదయం సామాన్య భక్తులు వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని లడ్డూప్రసాదాల కోసం వితరణశాలకు చేరుకున్నారు. ఆ సమయంలో మొదటి అంతస్తులోని 47వ నంబర్ కౌంటర్‌లో విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగాయి. అక్కడే ఉన్న సిపియుకు తగలబడుతూ మంటలు పెద్దగా లేచాయి. దీంతో ఏం జరుగుతుందో తెలియక భక్తులు భయంతో పరుగులు తీశారు. అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక నియంత్రణ పరికరాలతో మంటలను అదుపుచేసి పూర్తిగా ఆర్పివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సిబ్బంది అప్రమత్త తోనే ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. లడ్డూ వితరణశాలలో 60వరకు కౌంటర్లు ఉన్నాయి.

# ఉద్దిపిండి లింగానికి నేతితో అభిషేకం

**శ్రీకాళహస్తి,జనవరి 13 ప్రభాతవార్త** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని జన్మనక్షత్రం సందర్భంగా సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో విశేష పూజలతో స్వామిఅమ్మవార్లను భక్తులు దర్శించుకున్నారు. సాధారణంగా ప్రతి ఏడాది ముక్కోటికి తరువాత 'ఆరుద్రనక్షత్రం' వస్తుంది. ఆరుద్ర సోమవారం రావటంతో భక్తుల తాకిడి అధికంగా ఉన్నా సుదర్శనం,సత్వర దర్శనం కోసం ప్రత్యేంగా ఏర్పాట్లు చేసారు. ఆలయ ఇఒ టి.బాపిరెడ్డి ముందుగానే సమావేశం నిర్వహించి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకున్నారు. దాంతో స్థానికులు సుదర్శనం చేసుకున్నారు. వేకువ జాము నుంచి ఆలయంలో ఉద్దిపిండి లింగానికి జరిపే అభిషేకం తిలకించటానికి స్థానిక భక్తులు బారులు తీరారు. ధనుర్మాసం కావటంతో వేకువ జాము నుంచి స్థానిక మహిళా భక్తులు ఆలయానికి విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఆరుద్ర రావటంతో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆరుద్ర రోజున ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.అరుద్ర అభిషేకం పూజల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె ఆర్ బి హెచ్ ఎన్ చక్రవర్తి కుటుంబసమేతంగా పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుని జన్మదిన సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు ఏర్పాటు చేసారు.ఈ రోజు మహాశివరాత్రికన్నా ప్రాధాన్యత సంతరించుకుంది. వేకువ జామున స్వామి గర్భాలయంలో ఉద్దిపిండితో అర్చకులు లింగాకారాన్ని తీర్చి దిద్దారు. భక్తిశ్రద్ధలతో ఉద్దిపిండి లింగానికి నేతితో అభిషేకాలు జరిపారు.ఆరుద్ర సందర్భంగా స్వామి అమ్మవార్లకు భక్తుల అభిషేక సేవల్ని రద్దు చేశారు. దేవస్థానమే సేవల్ని నిర్వహించింది. ఉదయం నుంచి ఆలయంలో భక్తులు సంబరాలు జరుపుకున్నారు. వేకువ జాము 3గంటలకు జే గంట, 3.30గంటలకు మంగళవాయిద్యాలు నిర్వహించారు. 3.45గంటలకు తిరుమంజనం,4గంటలకు గోపూజను నిర్వహించి భక్తులకు సర్వదర్శనానికి అనుమతించారు. 4.30గంటలకు స్వామి గర్భగుడిలో లింగోద్భవ అభిషేకం నిర్వహించారు.ఈ అభిషేకం మహాశివరాత్రి నాడు నిర్వహించే 11వ కాలాభిషేకం దర్శనం కన్నా శ్రేష్టమని అర్చకులు తెలిపారు. తరువాత స్వామి గర్భగుడిలో వెలసిన మూలవిరాట్టుకు నైవేద్యదీపారాధనలు జరిపారు. ఇఒ టి.బాపిరెడ్డి సూచనలతో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఏర్పాట్లను డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఒ లోకేష్‌రెడ్డి, సిఎస్ఒ ,నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు హరియాదవ్ పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి. శివుడు అభిషేక ప్రియుడు, నాట్యప్రియుడంటారు.అందుకే కైలాసనాధునికి నటరాజు అనే పేరుకూడా ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శివకామి సమేత నటరాజస్వామికి ఆరుద్రనక్షత్రం సందర్భంగా అర్చకులు,సురేష్, సూరి గురుకుల్ సారధ్యంలో షోడషాభిషేకాలు నిర్వహించారు.ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తుండగా ప్రధానార్చకులు కరుణాకరుగురుకుల్,సంబంధం గురుకుల్స్ ,అచ్చితా గురుకుల్ సహకరించారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను పఠించారు. మొదట పాలాభిషేకం, తరువాత గంధం, పన్నీరు. పెరుగు, టెంకాయనీళ్ళు, పసుపు,విభూది ఇలా 16 రకాల అభిషేకాల్ని సూరి గురకుల్ పర్యవేక్షణలో నిర్వహించారు. వేదపండితులు వేదమంత్రాల్ని చదువుతూ సంకల్పం చేయగా శనీశ్వరస్వామి ఆలయం ఎదురుగా నటరాజస్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు స్థానిక భక్తులే కాకుండా పొరుగురాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు కూడా పాల్గొన్నారు.

# రాయలసీమ నుండి విశాఖకు రైళ్లు పెంచాలి

**గుంతకల్లు రైల్వే,జనవరి 13,ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో మరో కొత్త రైల్వే జోన్‌గా తాజాగా ప్రధాని మోడీ శంకుస్థాపన చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కేంద్రమైన విశాఖపట్నంకు,రాష్ట్రంలోని వివిధ డివిజన్‌ల నుండి ప్రయాణికుల సౌకర్యార్థం మరీ ముఖ్యంగా విశాఖపట్నం నుంచి 786కి.మీల దూరాన ఉన్న రాయలసీమలోని గుంతకల్లు డివిజనల్ ప్రధాన కేంద్రం నుంచి కొత్తగా రైలు సర్వీసులను ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని గుంతకల్లు,గుంటూరు,విజయవాడ డివిజన్‌లతో విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గుంటూరు,విజయవాడ డివిజన్‌ల నుంచి విశాఖకు ఎలాగో తగినన్ని రైళ్ల సౌకర్యం ఉంది. ఎటు తిరిగీ గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రం నుంచే విశాఖపట్నం వెళ్లేందుకు తగినన్ని రైళ్లు లేవు. దీంతో రాబోయే రోజుల్లో తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుంది. వీటిని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ గుంతకల్లు నుంచి విశాఖపట్నంకు డైరెక్ట్ రైలు సర్వీసులను నడపాలని వినియోగదారులు కోరుతున్నారు. కోవిడ్-19మహమ్మారిలో రద్దు చేసిన రాయచూరు-కాకినాడ-రాయచూర్ మధ్య తిరిగిన ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను,బెంగళూరు కంటోన్మెంట్-విజయవాడ-బెంగళూరు కంటోన్మెంట్ మధ్య తిరిగిన పాసింజర్ రైలు సర్వీసులను కూడా విశాఖపట ్నం వరకు పొడిగించి పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. దక్షిణ కోస్తా రైల్వే జోనల్ ప్రధాన కేంద్రమైన విశాఖపట్నం నుంచి అత్యంత వెనుకబడిన రాయలసీమకే తలమానికమైన గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రం నుంచి డివిజనల్,జోనల్ సిబ్బంది,అధికారులు విధినిర్వహణలో భాగంగా నిత్యం డివిజినల్,జోనల్ కేంద్రాలకు రాకపోకలు సాగించాల్సి ఉంటుంది. ఈ విషయాలన్నింటిని దృష్టిలో ఉంచుకుని అధికార యంత్రాంగం జోనల్ కేంద్రమైన విశాఖకు వెళ్లేందుకు తగినన్ని రైళ్లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని రాబోయే రోజుల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండ ఇప్పటి నుంచే విశాఖ-గుంతకల్లు-విశాఖల మధ్య రైలు సర్వీసులను నడిపేందుకు ముందస్తు ప్రణాళికలను రూపొందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఘనంగా గోదాదేవి రంగనాథుల కళ్యాణం

**గండేపల్లి జనవరి 13 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం తాళ్లూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలోని గోదాదేవి రంగనాథుల కళ్యాణం అత్యంత ఘనంగా జరిగింది. ధనుర్మాసం నెలరోజుల పాటు తిరుప్పావై నిర్వహించిన అనంతరం స్వామి వారి కళ్యాణం ఆలయ వేద పండితులు పొడుగు ప్రసాదాచార్యులు, భాస్కరాచార్యులు, రమేష్ ఆచార్యులు మంత్రోచ్చారణ లతో ఆలయ కమిటీ ఛైర్మన్ దాపర్తి సీతారామయ్య, మాజీ సర్పంచ్ పయిణ్ణి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి తాళ్లూరు,మల్లేపల్లి, బొర్రంపాలెం జగ్గంపేట తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పరకామణి పెంచలయ్య దేవుని కానుకలు దండిగా నొక్కేశాడు

**- రూ.46లక్షలు విలువైన కానుకలు పోలీసులు రికవరీ**



**తిరుమల,జనవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో ఆగ్రిబోస్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తూ 100 గ్రాముల బంగారుబిస్కెట్‌తో విజిలెన్స్‌కు దొరికిన పెంచలయ్య దేవుని కానుకలు దండిగా నొక్కేశాడని పోలీసులు తేల్చారు. భక్తులు హుండీకి సమర్పించిన కానుకల్లో బంగారు. వెండి ఆభరణాలను కూడా గతంలో పలు మార్లు ఇదే తరహాలో చోరీచేసి ఇంటికి చేర్చాడని పోలీసులు నిర్ధారించారు. సోమవారం "వార్త"ప్రధానపత్రికలో వెలువడిన "గోవిందుని కానుకలకే కన్నం వేస్తున్న కంత్రీగాళ్ళు!-ఆధునిక పరకామణి భవనంలోనూ సిబ్బంది చేతివాటం"కథనం పోలీసులను కదిలించింది. టిటిడి విజిలెన్స్ విఐ జి.దామోదర్ ఇచ్చిన ఫిర్యాదుపై తిరుమల 1టౌన్ ఎస్ఐ చలపతి కేసు నమోదు చేశారు. అదుపులోకి తీసుకున్న తిరుపతి కొర్లగుంట మారుతీనగర్‌కు చెందిన వీరిశెట్టి పెంచలయ్య(40)ను పూర్తిస్థాయిలో సమగ్రంగా విచారణ చేశారు. పోలీసుల విచారణలో అతను గతంలో వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి మొక్కుబడుల రూపంలో భక్తులు సమర్పించిన కానుకలను చోరీచేసినట్లు రాబట్టారు. అతని వద్దనుండి 555గ్రామెల బంగారు బిస్కెట్స్, ఆభరణాలు మొత్తం 655గ్రాములు, 157గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వీటివిలువ సుమారు 46లక్షలు రూపాయలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఒక్కరోజులో అతని నుండి భారీ మొత్తంలో దేవుని సొమ్మును రికవరీ చేసిన తిరుమల పోలీసులను ఇన్‌ఛార్జి ఎస్పీ మణికంఠచందోలు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్ అభినందించారు.

## గ్రామాల్లో పోటాపోటీగా భోగిమంటలు

**అంబాజీపేట, జనవరి 13, ప్రభాతవార్త..** యువకుల ఉత్సాహం, పెద్దల సహకారంతో నెల రోజులపాటు సేకరించిన దుంగలను,పాత కలపను ఒకదానిపై ఒకటి ఎత్తుగా పేర్చుకుంటూ రథం ఆకృతిని కలిగిస్తూ ఉన్న భోగి దుంగలను సోమవారం తెలవారుజామున వెలిగించారు. సంప్రదాయ దుస్తులు ధరించిన చిన్నారులు స్వయంగా తయారు చేసుకున్న భోగి పిడకల దండలను మంటలలో వేసి కేరింతలు కొట్టారు. గ్రామాల్లో ఉన్న ప్రతీ వీధిలోనూ భోగి మంటలను వెలిగించారు. మండలంలోని గంగలకుర్రు, జి.అగ్రహారం, కె.పెదపూడి, పుల్లేటికుర్రు, ముక్కామల, వక్కలంక, పసుపల్లి, కముజు వారిలంక, చిరతపూడి, ఇసుకపూడి, మాచవరం, నందంపూడి, తొండవరం, వాకలగరువు, మొసలపల్లి, అంబా జీ ఎటలలో భోగిమంటలను వేసారు. ధనుర్మాసం ముగింపు సందర్భంగా వైష్ణాలయాలతో పాటు, పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక కొర్లపాటివారి పాలెంలో వేంచేసి యున్న శ్రీ భూసమేత శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు పాణంగిపల్లి నరసింహాచార్యులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.

# స్మార్ట్ మీటర్లు పూర్తిగా రద్దు చేయాలి : సిపిఎం శ్రీనివాసరావు

**విజయవాడ,.జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** స్మార్ట్ మీటర్లు పూర్తిగా రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.విద్యుత్ బిల్లుల భారాలను వ్యతిరేకిస్తూ భోగి మంటల్లో విద్యుత్ బిల్లుల కాపీలను సీపీఎం నేతలు దగ్ధం చేశారు. కృష్ణలంకలో చేపట్టిన ఆందోళనలో సీపీఎం శ్రీనివాసరావు, బాబూరావు, కాశీనాథ్ పాల్గొన్నారు.ట్రూ ఆప్ చార్జీలను, పెంచిన కరెంట్ చార్జీలను రద్దు చేయాలని"స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని" అదానితో కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతుంది.అడ్డగోలుగా వివిధ రకాల విద్యుత్ చార్జీలను పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ట్రూ ఆఫ్ చార్జీలను 2022, 23, 24 సంవత్సరాలకు సంబంధించి అదనపు భారాన్ని బిల్లులకు జమ చేయడం సరైనది కాదని మండిపడ్డారు. దీంతో సామాన్యుడు బిల్లులు కట్టలేని పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమన్న చెప్పిన చంద్రబాబు నేడు చేస్తున్న పని ఏంటని ప్రశ్నించారు.

అదేవిధంగా ఆదానితో ఒప్పందం పెట్టుకుని ఒక వైపున రైతులకు వివిధ వ్యాపార సంస్థలకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేస్తుండటం తప్పు పట్టారు. విద్యుత్ భారాలతో రైతులపై మరింత భారం పడుతుందని అన్నారు. ఇటువంటి విధానాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ.. విద్యుత్ బిల్లుల భారాలకు వ్యతిరేకంగా భోగి మంటల్లో బిల్లులను దహనం చేశామని చెప్పారు.ప్రజలే స్వచ్ఛందంగా ఈ నిరసనలో పాల్గొన్నారని అన్నారు. విద్యుత్ భారాలు ప్రజలపై లేకుండా చూడాలని కోరారు. డిస్కంలు అప్పులపాలు అయితే ప్రజల నుంచి వసూళ్లు చేస్తారా అని ప్రశ్నించారు. ఈ సంక్రాంతి పండుగకు ప్రజలకు కనీసం నిత్యావసర వస్తువులు ఇవ్వలేదని చెప్పారు. పి4 అంటే ప్రజల ఆస్తులను ప్రైవేటు పరం చేయడమేనని ఆరోపించారు. రాష్ట్రాన్ని సంపన్నం చేయడంకాదన్నారు. సంపన్నులకు దోచి పెట్టడమే చంద్రబాబు విధానమా అని నిలదీశారు. అనిల్ అంబానీ దివాళా తీసిన పారిశ్రామిక వేత్త అని చెప్పారు. అటువంటి వారితో పెట్టుబడులు ఎలా పెట్టిస్తారని అన్నారు.ప్రభుత్వం ప్రోత్సహకాలు ఇస్తే మళ్లీ దోపిడీనే అని చెప్పారు.

చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

## ఆనంద తీర్థాచార్యులు ప్రసంగ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సత్యానందరావు

**కోనసీమ బ్యూరో, (ఆలమూరు )ప్రభాతవార్త** ఆలమూరు గ్రామంలో వేంచేసి ఉన్న అయ్యప్ప స్వామి వారి ఆలయం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానముల దాస సాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి శ్రీ మాన్ పగడాల ఆనంద తీర్థాచార్యుల వారి ప్రసంగ కార్యక్రమానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామివారి సేవలో పునీతుల వుతున్న తీర్థానందాచార్యులు అదృష్టవంతులని అన్నారు.వారి ప్రసంగాలను, సేవలను ప్రజలందరికీ చేరువవుతాయని తెలిపారు.ఈ సందర్భంగా సత్యానందరావు తీర్థాచార్యుల వారిని దుశ్శాలువాలు, సత్కరించారు. ఈ కార్యక్రమంలో వంటిపల్లి సతీష్, ఇదాల నల్లబాబు, వంటిపల్లి పాపారావు, సాలి సత్య నారాయణ,కేతా రాంబాబు,వెర్రియ్యా మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ఉద్యోగులకు ఉద్వాసన

**విశాఖపట్నం,జనవరి 13, ప్రభాతవార్త:** దేశం లోనే అత్యుత్తమ కర్మాగా రాలలో విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రథమంగా చెప్పుకోవచ్చు. విశాఖ స్టీల్ కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక స్థానం ఉంది. ఈ స్టీల్ ప్లాంట్ ని ఒకప్పుడు వ్యూహాత్మక ఉక్కు కర్మాగారం అని పిలిచేవారు. అదే ఇప్పుడు ఏదో ఒక వ్యూహంతో ఈ కర్మాగారాన్ని వదిలించుకోవాలని చూస్తోంది కేంద్ర ప్రభుత్వం. వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా లక్షలాదిమంది జీవితాల్లో వెలుగు నింపింది విశాఖ స్టీల్. అలాంటి ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ పెద్దలు చీకట్లోకి నెట్టుతున్నారు. ఈ కర్మాగారాన్ని సమస్యల్లోకి నెడుతూ ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. బిజెపి ప్రభుత్వాల పాలన సాగినప్పుడల్లా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసిన దాఖలాల అనేకం ఉన్నాయి. వాజ్పేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరానికి బీజం పడిందన్న ఆరోపణలు లేకపోలేదు. అప్పటినుంచి అంచలంచలుగా ఈ కర్మాగారాన్ని వదిలించుకునేందుకు పావులు కదుపుతూనే ఉన్నారు. స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతుల్లో ఇంకా ఎనిమిది వేల మందికి ఉద్యోగాలు రానేలేదు.

# బలీయమైన ఆర్థిక వ్యవస్థగా కోడి పందెలు, రూ.వేల కోట్ల లావాదేవీలు

**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సంక్రాంతి కోడి పందాలు జోరందుకున్నాయి.సంక్రాంతి పండుగకు ఏపీలో కోడి పందాల నేపథ్యంలో రూ. వేల కోట్లు చేతులు మారుతున్నాయి.ఇది అతిశయోక్తి అన్పించినా.జరుగుతున్న చరిత్ర ఇదే! పండుగా సరదా సాగే ఈ పోటీలు ఇప్పుడు జూదం తరహాలో మారాయి.కోస్తాంధ్ర, పల్నాడు,ఉమ్మడి కృష్ణా జిల్లాలో కోడి పందెల సాగిపోతున్నాయి.దీనికి తోడు బరులకు దగ్గరల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక టెంట్లులో పేకాట, కాసినోలు సాగిపోతున్నాయి.పోలీసులు నామ మాత్రపు దాడులు జరిపి, చేతులు దులపుకునే పరిస్దితి.కోర్టు ఉత్తర్వుల అమలుకు రాజకీయ నాయకులే అడ్డంకి,ఆయా ఊళ్ళలో రాజకీయపక్షాల నాయకులు బరులను మీకిన్ని,మాకిన్ని అని పంచుకుని మరి పందెలు నిర్వహిస్తున్నారు.సంక్రాంతి పండుగ సందడి చూడాలంటే ఆంధ్రప్రదేశ్ లోని గ్రామాలకు వెళ్లాల్సిందే. మూడు రోజుల పండుగకు మోడుబారిన పల్లెలు కళకళలాడుతాయి. ప్రతి ఊరు సంబురంతో నిండుతుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లోని కోస్తాంధ్ర ప్రాంతం కోలాహలంగా ఉంటుంది. పండుగకు రెండు వారాల ముందు నుంచే సందడి నెలకొనగా ఇక పండుగ మూడు రోజులు అంబరాన్నంటేలా ఒక జాతర మాదిరి ప్రతి ఊరు ఉంటుంది. వలస వెళ్లిన ప్రతి మనిషి ఈ పండుగకు సొంతూరు వస్తుంటారు. ఈ పండుగ సమయంలో ప్రత్యేక ఆకర్షణ కోళ్ల పందాలు. సంక్రాంతి అంటేనే కోళ్ల పందాలు అనే మాదిరిగా మారిపోయింది. చిన్నాపెద్దా ఎవరైనా ఈ కోడిపందాలు తెగ ఎంజాయ్ చేస్తారు. ఇక ఈ పందాలతో పాటు కాయ్ రాజా కాయ్, పేకాట తదితర ఆటలు ప్రత్యక్షమవుతాయి. ఇక మద్యం అయితే ఏరులై పారుతుంది. మాంసం అయితే టన్నులు టన్నులు అమ్ముడవుతుంది.

మహిళలు రంగవల్లులు, పిండివంటలు, ఆటాపాటలతో సందడి చేస్తుంటారు. ఇలా ఎటు చూసినా సంక్రాంతి పండుగతో ఆంధ్రప్రదేశ్ కు ప్రాణం తీసుకువస్తుంది. ఈ పండుగతో ఏపీ ఆర్థిక వ్యవస్థకు ఊపిరి అందుతుంది. కోడి పందెలు భయంకరమైన వ్యసనం కోళ్ళు బరిలోకి దిగగానే పందెం రాయుళ్లంతా ఇహం మరచి,.పందెం కాస్తారు. ఆస్తులు పోతున్నా లెక్కలు చేయరు. ఈ పందాలు కూడా వేల నుంచి మొదలై.. లక్షల దాకా వెళ్లిపోతుంది. పందెంలో ఓడితే పోయేది కోడి మాత్రమే కాదు.. పరువు కూడా! అందుకోసమే.. పుంజుని బరిలో దించాక పందెంరాయుళ్లు వెనకా ముందు ఏమీ చూసుకోరు. డబ్బులు తీస్తూనే ఉంటారు. అవసరమైతే ఆస్తి పత్రాలు కూడా పందెంలో పెట్టేస్తారు. అందుకోసమే.. ఇన్ని వేల కోట్లు చేతులు మారతాయి. ఇదంతా.. భారీ మొత్తాల్లో ఉండే వ్యవహారం కావడంతో.. ఆన్ లైన్ పేమెంట్లు కూడా అదే స్థాయిలో జరుగుతాయి. పండగ అయిపోయిన తర్వాత కానీ తెలియదు.. ఎంత వచ్చింది? ఎంత పోయింది? అనేది! సంక్రాంతి అయిపోయిన 3 రోజుల తర్వాత దిగుతుంది కోళ్ల పందాల మత్తు. ఈ పండుగకు అన్నీ కలిపి రూ.3 వేల కోట్ల నుంచి రూ.5 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని చెప్పవచ్చు. ఈ ఆదాయంలో ప్రధాన భాగం కోడిపందాలతో పాటు మద్యం విక్రయాలు సింహభాగం ఉంటాయి. కోళ్లపందాల్లో కోట్లు కోట్లు ఏపీలోని రాయలసీమ మినహా మిగతా కోస్తాంధ్ర ప్రాంతంలో సంక్రాంతి పండుగ ఆనందోత్సాహాల మధ్య జరుగుతుంది.

సంక్రాంతి పండుగకు కోడిపందాల సందడి ఏ రేంజిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా, ఉభయగోదావరి, కోనసీమ, కాకినాడ, కృష్ణా జిల్లా ప్రాంతాల్లో కోడిపందాల బరుల్లో కోట్లాది రూపాయలు చేతులు మారతాయన్నది అందరికీ తెలిసిందే. దాదాపు అన్ని చోట్ల

**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంథేరీ ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంథేరీ (ఈస్ట్), ముంబై-400093
NIWAS HOUSING FINANCE

**స్వాధీనతా ప్రకటన [నిబంధన 8(1) మరియు (2)]**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు (యాక్ట్) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క (నిబంధన 3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను నెరవేర్చే నిమిత్తం ఇందులో పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి రుణగ్రహీత(లు) నోటీస్‌లో పేర్కొన్న మొత్తాన్ని సదరు నోటీస్ స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసారు.
రుణగ్రహీత(లు) ఇట్టి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి, దిగువ సంతకందారు NHFPL అధీకృత అధికారి అయినందున సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులను క్రింద పేర్కొనబడిన ప్రతీ ఆస్తి ఎదురుగా ఉన్న తేదీ స్వాధీనం చేసుకొన్నారని ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది.
చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క సబ్ సెక్షన్ (8) నియమాల ఏర్పాట్లు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడం ఏమనగా అందలి నిర్దేశితాలను అనుసరించి రుణగ్రహీత లక్ష్యంగా గల సమయంలోగా తనఖా పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందవచ్చును.
ప్రధానంగా రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో NHFPL వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు వడ్డీ మరియు ఆపై ఇతర ఛార్జీలు మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| రుణ ఖాతా నంబరు | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNBHILAP-09230035957 | 1. వెంకట్ కౌరు (రుణగ్రహీత) 2. కౌరు జ్యోతి (సహ-రుణగ్రహీత) | రూ.5,16,730/- (రూపాయలు ఐదు లక్షల పదహారు వేల ఏడు వందల ముప్పై మాత్రమే) తేదీ: 18-అక్టోబర్-2024 | 11-01-2025 | భౌతికంగా స్వాధీనం |

ఆస్తి కలిగి ఉన్నది : పశ్చిమ గోదావరి జిల్లా-534237, కాళ్ల మండలం, సీసాలీ గ్రామ పంచాయతీ, సీసాలీ గ్రామం, సర్వే నం.146/9, ఇ.నం.5-11/2లో ఉన్న ఆస్తి మొత్తం అదంతా.

ప్రదేశం : పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్
తేదీ : 14.01.2025
సం/ అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

వార్త

నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.

-తిరుక్కురళ్

# కార్చిచ్చు సెగ!

సిటీ ఆఫ్ ఏంజెల్స్' గా పిలువబడే లాస్ ఏంజెల్స్ ను ఉన్నట్టుండి కార్చిచ్చు మేఘాలు కమ్మేసాయి. జనానికి ఊపిరి పీల్చుకోలేని పరిస్థితి 16 మందిని పొట్టనపెట్టుకుంది. ఈటన్, పాలిషేడ్స్ వైల్డ్ ఫైర్ సృష్టించిన విధ్వంసం ఇంతా అంతా కాదు. ఇప్పట్లో కోలుకునేదీ లేదు. పాలిషేడ్స్ దావాగ్నికి 23,707 ఎకరాలు, ఈటన్ కార్చిచ్చుకు 14,117 ఎకరాలో అటవీ ప్రాంతం భస్మీ పటలమైపోయింది. 'శాంటా ఆనా' గాలులే ఈ దావానలానికి కారణం. విచిత్రమేమిటంటే అమెరికా చరిత్రలోనే అత్యంత ఘోర ప్రకృతి ఉత్పాతంగా, ప్రకృతి భీభత్సాల వల్ల ఆ ఆ ప్రాంతం ఏ మేరకు విధ్వంసమౌతుందో ఓ నిదర్శనంగా భావించబడుతోంది. అయితే ఈ విధ్వంసం ఇంకా మరికొన్ని రోజులు రావణ కాష్టంలా కాలుతూనే ఉంటుందని, మరోసారి ఇవే విషపు గాలులు వీస్తాయన్న భయాందోళనలు ప్రజల్లో లేకపోలేదు. అమెరికా సంయుక్త రాష్ట్రాలకు కార్చిచ్చులు కొత్తేమీ కాదు. అయినా నిన్న మొన్నటి లాస్ ఏంజిల్స్ కార్చిచ్చు అమెరికాలోని అత్యంత ఖరీదైన ప్రకృతి వైపరీత్యాలలో ఒకటిగా మారింది. ఇదే శాంటి మోనికా, మాలిబు ప్రాంతాలను చుట్టుముట్టి అత్యంత సంపన్న ప్రాంతాలను తనలో ఇముడ్చుకున్న దావాగ్ని వలన 2 మిలియన్ డాలర్లకు పై విలువుండే గృహాలను దగ్ధం చేసింది. ఆక్యూ వెదర్ సంస్థ అంచనాల మేరకు సుమారు 52 బిలియన్ డాలర్ల నుండి 57 బిలియన్ డాలర్ల మధ్య ఆస్తి నష్టం సంభవించినట్లు అంచనా వేసింది. తుఫాను, మంటలు వెరసి ఈ నష్టాన్ని మరింతగా పెంచేసాయి. నేషనల్ ఓషీ యానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ ఆధారంగా 2005లో కత్రినా తుఫాను అత్యంత ఖరీదైన ప్రకృతి బీభత్సంగా భావిస్తే (200 మిలియన్ డాలర్ల నష్టం) 2018లో కాలిఫోర్నియాలో క్యాంప్‌ఫైర్ 30 బిలియన్ డాలర్ల మేరకు నష్టం కలిగించిందని అంచనా.లాస్ ఏంజిల్స్ కార్చిచ్చులో విషపూరిత పొగ మంటలు ఎగయగా అక్కడ నివాసితులను దీర్ఘవ్యాధులకు, ఆరోగ్య సమస్యలకు గురి చేసే అవకాశం కొద్ది ప్రాంతీయ పర్యాటక పరిశ్రమకు చెప్పుకోదగిన లెక్కలు నష్టం చేకూర్చగలదు. రానున్న కాలంలో అసలు సిసలు లెక్కలు పెరిగితే ఆర్థికనష్టం మరింత చేకూరే అవకాశం లేకపోలేదు. 10 వేలకి పైగా గృహ, గృహేతర నిర్మాణాలు ధ్వంసమయ్యాయని ప్రాథమిక అంచనా. కొందరు నివాసాలు వదలి వెళ్లిపోగా, ఎగసిన మంటలకు వ్యాపార సంస్థలు, నివాసాలు బుగ్గిపాలయ్యాయి.గంటకు 70 మైళ్ల వేగంతో గాలులు వీచాయి. వేలాది ఎకరాల్లో అడవులు బూడిదయ్యాయి. 27 వేల ఎకరాల్లో విస్తరించిన అగ్నికీలలు కారణంగా విశేష నష్టం వాటిల్లింది. 4లక్షల మంది తరలింపు, 4 లక్షల కోట్ల ఆస్తి నష్టం. ఈ సారి కార్చిచ్చు వలన ఎంతో విలువైన ఆస్తినష్టమైంది. మొత్తం ఏడుచోట్ల కార్చిచ్చులు వ్యాపించాయి. తొలుత రునియన్ కానియన్ వద్ద మంటలు దావానలా వ్యాపించాయి. దాంతో హాలీవుడ్ ప్రాంతమంతా జనంతో కిక్కిరిసి పోయింది. జనం పరుగులు తీసారు. ఎన్నడూ లేని విషాదభరితంగా ఈ కార్చిచ్చును చూపరులు అభివర్ణిస్తు న్నారు. ఒక్కపక్క మంటలనార్పేందుకు ప్రయత్నిస్తున్న హెలికాప్టర్లు, మరోపక్క బాధితుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హోరెత్తి పోయింది. పాలిసేడ్స్, ఈటాన్ వద్ద భారీ మంటలు ఎగసి పడ్డాయి. హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ సమీపంలో కూడా అదే పరిస్థితి. ఐతే అగ్ని కీలల్ని అదుపు చేయలేపోయామని ఫైర్‌చీఫ్ క్రిస్టన్ క్రౌలీ నిజాయితీగా ఒప్పేసుకున్నారు. ఈ కార్చిచ్చు ఎంతో మంది హాలీవుడ్ ప్రముఖులను నిలువ నీడలేకుండాచేయడం విశేషం. రియాల్టీసార్ పారిస్ హిల్టన్ ఇల్లు నామ రూపాల్లేకుండా దగ్ధమైంది. మరి కొంతమంది నటులు తమ ఆస్థులు కోల్పోయామని వాపోయారు. పాలిసాడ్స్ లో దివంగత విల్ రోజరెస్ ఇల్లు, హాలీవుడ్ హిల్స్‌లో రన్‌యాన్ కెనాన్‌లో కార్చిచ్చు వలన వందలాది ఎకరాల్లో గృహాలు కాలిపోయాయి. హావిచ్‌లో అమెరికా అధ్యక్షుడు బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్ విలాసవంతమైన ఇల్లుకూడా దగ్ధమైంది. ఎన్నో చారిత్రక నిర్మాణాలు శిథిలమైపోయాయి. ఈసారి హాలీవుడ్ ప్రాంతాలు, ప్రముఖుల గృహాలు కూడా కార్చిచ్చులో తగలబడిపోయాయి. 1976 ప్రాంతాలలో విడుదలైన క్యారీ తదితర సినిమాల్లో కనిపించిన పాలిసాడ్స్ చార్టర్ హైస్కూలు వంటి ఎన్నో కళాత్మక, చారిత్రక భవనాలు భస్మీపటలమయ్యాయి. ఇంకా కార్చిచ్చు ఇప్పట్లో ఉపశమించేటట్లు లేదు. ఈ లోగా ఇంకెన్ని హాలీవుడ్ ఐకానిక్ కట్టడాలకు ముప్పుఏర్పడుతుందని చెప్పలేం. ఈ నేపథ్యంలోనే ఏటా జరిగే ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం జరిగే డాల్బిదియేటర్‌కు కూడా ముప్పు తప్పదనే ఉద్దేశ్యంతో ఆ అవార్డులను వాయిదా వేశారు. సంపన్నులు సెలబ్రిటీలు అధికంగా నివసించే లారెల్ కాన్యన్ బైలే వార్డ్, ముల్హోలాండ్ పై కలోని నివాసాలను కూడా ఖాళీ చేయించారు. వాతావరణాన్ని కలుషితం చేసిన కార్చిచ్చు పర్యవసానంగా ప్రజలకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని దాని వలన ఈ ప్రాంత వాసులను వైద్యులు హెచ్చరించారు. ఈ కార్చిచ్చులు దావానలంలా వ్యాపించి లాస్ ఏంజిల్స్ లోని పలు ప్రాంతాల రూపు రేఖల్ని మార్చేస్తాయన్న అనుమానంతో ఎన్నో భీమా సంస్థలు ఆ ప్రాంత ఆస్తులపై భీమా ఇవ్వడం కొన్ని మాసాలుగా ఆపేసాయి. అంటే కార్చిచ్చుల రాకపోకల విషయమై అంచనా వేసి, తెలిపే వాతావరణ హెచ్చరికలు తెలిపే వ్యవస్థలున్న అమెరికా మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటే దావాగ్ని జ్వాలల్ని నిరోధించలేకపోయినా ప్రమాద తీవ్రత నుండి జననష్టం లేకుండా కాపాడగలిగేదేమో!

> చదువు డబ్బు లాంటిది. ఎంత సంపాదించినా అంతకంటే ఎక్కువ సంపాదించడానికి మనస్సు ఉబలాటపడాలి.
>
> జోసఫ్ బిల్లింగ్స్



> ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరకపడితే, మళ్లీ తెలుపు కావడం కష్టం.
>
> బెంజిమెన్ ఫ్రాంక్లిన్



# రైతు శ్రేయస్సుతో జాతి ప్రగతి

**ప్రభుత్వపరంగా సమర్ధవంతమైన నీటిపారుదల పద్ధతులు, వర్షపునీటి సంరక్షణను అమలు చేయాలి. తీవ్రమైన వాతావరణ సంఘటనల కోసం ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను అందుబాటులోకి తేవాలి. ఆహారోత్పత్తిని పెంచేందుకు ఎప్పటికప్పుడు నిర్ణయించే ఆహార ధాన్యాల ధరలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా వారు సహేతుకమైన ఆదాయాన్ని పొందేలా చూడాలి. పారదర్శక సరసమైన ధరల విధానాలను ఏర్పాటు చేయాలి. మెరుగైన ధరల ఆవిష్కరణ కోసం సమర్థవంతమైన మార్కె ట్ మోలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. రైతులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా విక్రయించే ఏర్పాట్లు చేయాలి. ఆర్థిక సహాయం మరింత చేయాలి. రైతులు అధునాతన వ్యవసాయ సాంకేతికతలు అంది పుచ్చుకోడానికి డిజిటల్ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి.**

డి జె మోహన రావు

ఈ మధ్యలో టమాటా రేటును చూస్తూ ఉన్నాం. కిలో నాలుగు రూపాయలు పలుకుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఈ పంటను సాగుచేసిన రైతన్నకు ఏంటి లాభం? కనీసం పెట్టుబడి కూడా రాని స్థితి. ఇది ఒక ఉదాహరణ మాత్రమే ! దీనికి కారణం ఏమిటి ? కర్ణుడు చావుకు కోటి కారాణాలు ఉన్నట్లు వ్యవసాయం లాభసాటి కాకపోడానికి అనేక కారణాలు ఉన్నాయి. రైతే దేశానికి వెన్నెముక అనేది కేవలం కాగితాలకే పరిమితమైంది. వాస్తవానికి ఎక్కువ పెట్టుబడి తక్కువ లాభాలుఆర్జిస్తున్న రంగం ఏదయినా ఉందంటే అది వ్యవసాయ రంగం మాత్రమే ! రైతు శ్రేయస్సే జాతి శ్రేయస్సు. కారణం మనకు ఎంత సంపదున్నా మన కడుపు నింపేది రైతు మాత్రమే! వ్యవసాయం ఒక ప్రొఫెషన్ అవ్వాలి. ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయయోగ్యమైన భూమిని కలిగి ఉన్న మన దేశం ఆర్థిక వ్యవస్థలో ముఖ్యపాత్ర పోషిస్తూ ప్రజల ఆహార వసరాలు తీర్చే వ్యవసాయం గ్రామీణ ప్రజానీకానికి వెన్నెముక. దేశ మొత్తం భూభాగంలో వ్యవసాయ అవసరాల కోసం దాదాపు 60శాతం భూభాగం వినియోగించ బడుతున్నది. ఉపాధి,ఉత్పత్తి పరంగా ఆర్థిక వ్యవస్థకు ప్రధానమైనది. యాభై యెనిమిది శాతానికి పైగా గ్రామీణ కుటుంబాలకు వ్యవసాయమే ఆధారం. గ్రామాలలోనే నివసిస్తున్న 72.8శాతం మంది జనాభాలో ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ యాభై శాతానికి పైగా ప్రజలకు జీవనోపాధిని అందిస్తుంది. మొత్తం శ్రామిక శక్తిలో యాభైయెనిమిది శాతం ఈ రంగంలోనే ఉన్నారు. దేశ జిడిపిలో వ్యవసాయ వాటా సుమారు పద్దెనిమిది శాతం. ఆహార పరిశ్రమల ముడిపదార్థాలు వ్యవసాయం నుండే లభిస్తున్నాయి. అధిక జనాభాతో అభివృద్ధి చెందుతున్న దేశంలో ప్రజల ఆహార భద్రతను నిర్ధారించడంలోను, పరిశ్రమలు సేవారంగాల వృద్ధికి వ్యవసాయం ఎంతగానో దోహదపడుతుంది. గ్రీన్హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి, జీవవైవిధ్యాన్ని రక్షించడానికి వ్యవసాయం సహాయపడుతుంది. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన వ్యవసాయరంగానికి రైతన్నే కీలకం. వ్యవసాయం పర్యావరణ, ఆర్థిక,సంస్థాగత, సాంకేతికతపరంగాఎన్నో ఆటుపోట్లకు గురవుతున్నది. రైతులు వ్యవసాయంలో ఉత్పాదకత, లాభదాయక జీవననాణ్యతకు ఆటంకం కలిగించే అనేక సవాళ్లను ఎదుర్కుంటున్నారు. విత్తు నుండి కోత వరకూ రోజూ రైతుకు ఒత్తిడే. తరతరాలుగా కుటుంబ సభ్యుల మధ్య జరిగిన భూవిభజన వలన, జనాభా ఒత్తిడి కారణంగా, చిన్న రైతులు అప్పులు తీర్చుకోవడానికి తమ భూమిలో కొంత భాగాన్ని అమ్ముకోవడం వలన సాగుభూమి చిన్నాభిన్నంగా చిన్న కమతాలుగా మారిపోతున్న మూలాన నీటిపారుదలకు, యాంత్రీకరణకు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలింబించడానికి ఆటంకం కలుగుతుంది. ఇది పంటల ఉత్పాదకతను తగ్గిస్తుంది. భూమి పరిమాణంచాలా తక్కువగా ఉన్నప్పుడు సాగు ఆర్థికంగా ఉండదు. నాణ్యమైన విత్తనాల కొరత పెద్ద సమస్యగా మారింది. కొంత వ్యాపారులు నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారు. తక్కువ ధరకి వస్తున్నాయనో లేదా అరువుగా ఇస్తున్నారనో, అవగాహనా లోపంతోనో చాలామంది రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. ఎరువులు, పురుగుమందులు విషయంలో కూడా ఇంతే ! నాణ్యమైన ఎరువులు లేక నేల నిస్సారమై పంట ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపి దిగుబడి తగ్గి వ్యవసాయ ఉత్పాదకత తగ్గుతుంది. ఇలానే జరగడం వలన సరైన పంట ఉత్పత్తి కాక రైతులు ఉసూరుమంటున్నారు. నాణ్యమైన పంటలకు సరైన సమయంలో



సరైన అవకాశాలు మొత్తంలో నీరు ఉండాలి. దేశంలో ఎక్కువ శాతం వ్యవసాయం వర్షాధారంపైనే ఆధారపడి వుంది. దేశంలోని 14.1కోట్ల హెక్టార్లస్థూల విత్తన విస్తీర్ణంలో 52శాతం అంటే దాదాపు 7.3కోట్ల హెక్టార్లు నీటిపారుదల సౌకర్యాన్ని కలిగి ఉందని నీతిఆయోగ్ డేటా తెలుపుతుంది. అరవై ఐదు శాతం వ్యవసాయం ఋతుపవన వర్షపాతంపై ఆధారపడిఉంది. మొత్తం నీటిపారుదల ప్రాంతంలో 40 శాతం కాలువల మీద, మిగిలినది భూగర్భ జలాల మీద ఆధారపడి ఉంది. ఋతుపవనాలలో ఏమాత్రం తేడా వచ్చినా సరైన సమయంలో వర్షం పడకపోతే కాలువల మీద ఆధారపడిన ప్రాంతంలో కూడా పంటలు పండవు. ఇక కాలువేతర ప్రాంతాలలో కేవలం భూగర్భజలాలే ఆధారం. సాగునీరుగా భూగర్భజలాలను అధికంగా వాడడం వల్ల తాజా భూగర్భజల స్థాయిలు క్షీణించాయి. అతివృష్టి, అనావృష్టి, పంట ఉత్పత్తిపై ప్రభావం చూపుతాయి.ఫలితంగా ఆహార ధాన్యాల ఉత్పత్తి ఏటా అస్థిరత్వానికి గురవుతోంది. భూ వనరులపై అధిక జనాభా ఒత్తిడి కారణంగా వర్షాధార ప్రాంతాలు, ముఖ్యంగా పొడి భూములు తక్కువ దిగుబడిని ఎదుర్కొంటున్నాయి. వరి, గోధుమలు, పత్తి, నూనె గింజలతోసహా భారతీయ పంటల దిగుబడులు అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి. హరిత విప్లవం,అస్తవ్యస్త నీటిపారుదల వ్యవసాయ పద్ధతులు భూమి క్షీణతకు దారితీశాయి. మానవ కార్యకలాపాల వల్ల వర్షాధార ప్రాంతాలు కూడా నేల కోతను క్షీణతను ఎదుర్కొంటుంది. ఒకే పంటను పదే పదే సాగుచేయడం వల్ల నేల పోషకాలును కోల్పోయి నిస్సారంగా మారింది. ఎరువులు, పురుగుమందులు, విత్తనాల ధరతో పాటుగా లేబర్ ఛార్జీలు కూడా పెరుగుతున్నాయి. పంట పెట్టుబడికి రైతులు అధికవడ్డీకి రుణాలు వాడుతున్నారు. పంట నష్టపోవడం, పంటలకు గిట్టుబాటుధర లేకపోవడం, అధికఖర్చులు వలన సగానికి పైగా వ్యవసాయ కుటుంబాలు అప్పులపాలవుతున్నారు.చాలామంది అనధికారిక వనరుల నుండి రుణాలు పొందుతున్నారు. వాణిజ్యపంటలు సాగుచేసే రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు. కరువు, పంట నష్టాలు వలన అప్పుల ఊబిలో కూరుకుపోయి ఒక్కోసారి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అసమర్థమైన వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలు ధరల అస్థిరతకు దారితీస్తాయి. సరైన నిల్వ, రవాణా సౌకర్యాలు లేకపోవడం వలన రైతులు వెంటనే తక్కువధరకే ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. ఇదిపంట అనంతర నష్టాలను మరింత పెంచుతుంది. వీరు పండించే పంటలను విక్రయించడానికి ఇప్పటికీ దళారులపైనే ఆధారపడుతున్నారు. దళారులు రైతులను మోసం చేస్తున్నారు. నేరుగా మార్కెటింగ్ విధానం లేకపోవడంవలన వచ్చే ఆదాయంలో కొంతభాగం మధ్యవర్తుల పాలవుతున్నది.ప్రస్తుతం ఉన్న పంటల విధానం కొన్ని ప్రధాన పంటల వైపు మాత్రమే మొగ్గుచూపే విధంగా ఉన్నాయి. పంటలలో వైవిధ్యం లేకపోవడం వల్ల వ్యవసాయ రంగం తెగుళ్ళ, వ్యాధులు, మార్కెట్ ఒడిదుడుకుల బారినపడుతుంది. సాగులో ఆధునిక సాంకేతికలు అమలు పరచడం లేదు. అందరూ సొంత వ్యవసాయ కమతాలు కలిగి ఉండరు. వ్యవసాయంలో సాంకేతికతను జోడించి ఖర్చులను కనిష్ఠం చేసే మార్గాలను ప్రవేశపెట్టాలి. వ్యవసాయ పని తీరును మెరుగుపరచడం, ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వం, గ్రామీణాభివృద్ధికి భరోసా ఇవ్వడానికి ఈ సవాళ్లను పరిష్క రించడం అత్యవసరం. ఇటు రైతు అటుప్రభుత్వాలు వ్యవ సాయానికి రెండు చక్రాల్లాంటివారు. నేల క్షీణతను అరికట్ట దానికి తగు చర్యలు తీసుకోవాలి. పర్యావరణ అనుకూల పద్ధతులు పాటించాలి. డ్రిప్, స్ప్రింక్లర్ సిస్టంలతో సహా, సమర్థవంతమైన నీటి నిర్వహణ పద్ధతులు అవలంబించాలి. విభిన్న పంటరకాలు,పద్ధతులను అనుసరించాలి. సేంద్రీయ ఎరువులు వాడాలి. ఇక ప్రభుత్వపరంగా సమర్థవంతమైన నీటిపారుదల పద్ధతులు, వర్షపునీటి సంరక్షణను అమలు చేయాలి. తీవ్రమైన వాతావరణ సంఘటనల కోసం ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను అందుబాటులోకి తేవాలి. ఆహారోత్పత్తిని పెంచేందుకు ఎప్పటికప్పుడు నిర్ణయించే ఆహార ధాన్యాల ధరలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా వారు సహేతుకమైన ఆదాయాన్ని పొందేలా చూడాలి. పారదర్శక సరసమైన ధరల విధానాలను ఏర్పాటు చేయాలి. మెరుగైన ధరల ఆవిష్కరణ కోసం సమర్థవంతమైన మార్కెట్ మోలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. రైతులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా విక్రయించే ఏర్పాట్లు చేయాలి. ఆర్థిక సహాయం మరింత చేయాలి. రైతులు అధునాతన వ్యవసాయ సాంకేతికతలు అంది పుచ్చుకోడానికి డిజిటల్ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి. ●

# సువిశాల భారతావనికి సంక్రాంతి!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

వైవిధ్యభరిత భారతంలో శీతాకాలం ముగింపుకు సూచిస్తూ, కొత్త పంటలు ఇంటికి రావడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల్లో భోగితోపాటు మకరసంక్రాంతి, పంజాబీలు నిర్వహించుకునే లోహ్రీ పండుగ, అస్సామ్‌లో భోహగ్/భోగాలి/రంగోళి బిహూ వేడుకలు, గుజరాత్‌లో ఉత్తరాయన్,తమిళనాడు పొంగల్, కేరళలో మకర విలక్కు, త్రిపురలో హంగ్రై,మిథిలలో తిలా సక్రెయిత్, యూపీ/బీహార్ లో ఛత్ పూజలు, ఒడిసాలో మకర చౌలా,వమహారాష్ట్రలో మాఘి సంక్రాంతి, కశ్మీర్‌లో శిశుర్ సంక్రాంతి, పశ్చిమ బెంగాల్‌లో పౌశ్ సంక్రాంతి, ఉత్తరాఖండ్‌లో గుగుటి, ఇతర ప్రాంతాల్లో తెహ్రీ, సర్కత్ లాంటి పేర్లతో పర్వదినాలు ఒకే లక్ష్యంతో జరుపుకునే పవిత్ర పండుగలే. రైతుల పంటలు ఇంటికి చేరిన శీతాకాల ముగింపు శుభవేళల్లో ఘనంగా నిర్వహించుకునే వేడుకలే ఈ పర్వదినాలు. పేరు ఏదైనా, భారతదేశవ్యాప్తంగా వైవిధ్యభరితంగా మకర సంక్రాంతి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకోవడం మన సాంప్రదాయం. సంక్రాంతి సమయంలో సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించడం 14 జనవరి 2025న జరగడంతో మకర సంక్రాంతి పండుగ జరుపుకుంటారు. ధాన్యలక్ష్మి గృహ ప్రవేశం చేయడంతో పాటు శీతాకాలానికి వీడ్కోలుగా ఈ పర్వదినం జరుపుకోవడం జరుగుతున్నది. ఈ సమయంలో సూర్యుడు ఉత్తరం వైపు వెళ్లడంతో దీనిని ఉత్తరాయణంగా పవిత్ర భావనలతో జరుపుకుంటారు. ఈ పండుగ వేళల్లో పతంగులా ఎగిరేయడం, భోగి మంటలతో చలికి వీడ్కోలు పలకడం, ప్రత్యేక పిండివంటలు చేసుకోవడం, కోడి పందాల జోరు, ఇల్లు వాకిళ్లను ముగ్గులతో నింపేయ డం, గొబ్బెమ్మలతో అలంకరించడం, పిండి వంటలు చేసుకోవడం లాంటివని పెద్ద ఎత్తున నిర్వహిస్తారు.దక్షిణ భారత తమిళనాడు,కేరళ రాష్ట్రాల్లో పొంగల్ పండుగను జరుపుకుంటారు. తమిళంలో 'పొంగల్' అనగా 'ఉడకబెట్టడం' అని అర్థం.ఈ పండుగ నూతన సంతవత్సరంగా నాలుగు రోజుల పాటు (14 జనవరి నుంచి 17 వరకు) నిర్వహించుకుంటారు. ఈ రోజున సూర్యదేవుడికి ఉడకబెట్టిన అన్నం, బెల్లంతో చేసిన తీపి పదార్థాలను నైవేద్యంగా పెడతారు. ఈ రోజున వ్యవసాయ పని ముట్లు,పశువులను పూజించడం కూడా జరుగుతుంది. పొంగల్ రోజు తమిళ నూతన సంవత్సరం మొదలు అవుతుంది. మొదటి రోజును భోగి పొంగల్‌గా, రెండవ రోజు సూర్య పొంగల్గా, మూడవ రోజు మట్టు పొంగల్‌గా, నాలుగవ రోజు కనుమ్ పొంగల్‌గా పూజ చేయడం జరుగుతుంది. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం 13 జనవరిన ఉత్తర భారత పంజాబీలు అతి పవిత్రంగా జరుపుకునే లోహ్రీ పండుగను పంజాబ్, హర్యానా ప్రాంతాల్లో జరుపుకుంటారు. లోహ్రీ పండుగను సిక్కులు, హిందువులు సమైక్యంగా, ఉత్సాహభరితంగా నిర్వహించుకుంటారు. ఒక పెద్ద లోహపు (లోహ్) పాత్రలో రుచికరమైన వేపుడు వంటలను అందరూ కలిసి కట్టెల పొయ్యిపై తయారు చేయడం అనేఆచారం ఈ పండుగ ప్రత్యేకం.ఈ సామూహిక వంటలతో పౌర సమాజంసమైక్యతను చాటుకుంటూ, జరుపుకోవడం లోహ్రీపండుగ పరమార్థం. మహారాజా రంజిత్ సింగ్ కాలం నుంచే బహుళ ప్రచారంలోకి వచ్చిన లోహ్రీపండుగ రోజున భోగిమంటలు, నూతన వస్త్రధారణ, సాంప్రదాయ నృత్యాలు, రుచికరమైన వంటలు, ప్రత్యేకకార్యక్రమాలు, ఊరువాడ ఏకమైన సామూహిక ఉత్సవాలు నిర్వహిస్తారు.ఈశాన్య రాష్ట్రమైన అస్సాంలో జరుపుకునే అతి ముఖ్యమైన పండుగల్లో భోగాలి, భోహగ్/రంగోళి బిహూ అనే పర్వదినం ఒకటి. అస్సామీల నూతన సంవత్సరం భోగాలి బిహూ రోజున ప్రారంభమవుతుంది. 'బిహూ' అనగా 'సమృద్ధి ఆనందం' అని అర్థం. పంటలు చేతికి రావడం, వసంతం రాకతో ప్రకృతి పచ్చదనంతో రంగురంగుల పూలతో శోభిల్లడంతో ఉత్సాహంగా ఈ పర్వదిన వేడుకలు జరుపుకుంటారు. గుజరాత్‌లో అతి పెద్ద పండుగ 'ఉత్తరాయణ్'.పతంగులు ఎగరేయడం,కుటుంబ సభ్యులు తీపి పదార్థాలను పంచుకోవడం జరుగుతుంది. పండుగ పరమార్థం ఒకటే అయినా వివిధపేర్లతో, వివిధ రీతుల్లో సంక్రాంతి వేడుకలను అత్యంత ఉత్సాహభరిత వాతావరణాల్లో జరుపుకుంటూ తమ సంస్కృతి వారసత్వాలను కొనసాగించడం హర్షదాయకం. ●

## ప్రజావాక్కు



### యువతలో మార్పు రావాలి

భారతదేశాన్ని బాగు చేయడానికి ప్రపంచంలో అన్ని దేశాలు కన్నా ముందుగా నిలబెట్టడానికి నాకు బలిష్టమైన యువతరం కావాలి. పిరికివాళ్లు, కాటికి కాళ్లు చాపుకున్న ముసలి వాళ్లు, అక్షర జ్ఞానమే తెలియని చదువు లేని మూర్ఖులైన చిన్నపిల్లలు కాదుఅని స్వామి వివేకానందుడు అన్నారు. సంస్కృత భాష తెలియక అర్థం చేసుకోలేని భగవద్గీతను చదివేకంటే ,కొత్తగా నేర్చుకుని అవునో,కాదో అనే సందేహంతో మంచో చెడోఏదో ఒకటిచేస్తారు.అదీ చేతకాకపోతే ఫుట్బాల్ ఆడండి గెలుపో ఓటమో ఏదో ఒకటి వస్తుంది గుణపాఠం నేర్చుకుంటారు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### పెరుగుతున్న జువెనైల్ నేరాలు

దేశంలో జువెనైల్ నేరాలు పెరిగిపోతున్నాయనన పలు నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ధనిక, పేదా అనే వ్యత్యాసం లేకుండా అనేక మంది యువత పలు నేరాల్లో నిందితులుగా మారటం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డు ప్రమాదాల్లో,అమ్మాయిలపైఅఘాయిత్యాలు చేయడంలో, సైబర్ నేరాలు చేయడంలో వీరు ముందుంటున్నారు. చిన్నారులు పదమూడు సంవత్సరాల వయస్సు నుంచే వివిధ చెడు వ్యసనాలకు బానిసలవుతూ, పలు నేరాలు చేస్తూ పట్టుబడుతూ జైళ్లలో మగ్గుతున్నారు. జువెనైల్ నేరాలు పెరిగిపోతున్నాయి. తల్లిదండ్రులను బెదిరించి మరీ ఖరీదైన సెల్ ఫోన్లు, మోటార్ సైకిళ్ళు కొనడం. మరికొందరు పిల్లలు తమ తెలివితేటలను సైబర్ నేరాలు చేయడానికి వినియోగిస్తున్నారు.

- సి.హెచ్. ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళంజిల్లా

### పెన్షన్‌దారుల సమస్యలు తీర్చండి

కేంద్రప్రభుత్వంలోనే అన్ని శాఖల పెన్షన్‌దారుల ఎన్నో అంశాలు చాలాకాలం నుండి వార్తగానే ఉంటుంది. వాటిలో ఎన్నో కోర్టుతీర్పు ఉన్నవే. అయినా ప్రభుత్వం కొంత వరకు మేలు చేసే ముఖ్యమైన వాటి గురించి ఇతర శాఖలకురిఫరెన్స్ తో కాలయాపనజరుగుతుంది. పింఛను దార్లు అందరూ ఆస్తిపరులు కారు. ఒకటో తారీఖుకు ముందేఎదురుచూపులు తప్పడం లేదు. ఒకపక్క ధరలు, ఛార్జీలు,వగైరా పెంపు తెలిసినదే. యూనియన్ ప్రతినిధులతో చర్చలు నామమాత్రమే.

-బొల్లోజు మేఘనాథమ్, విజయవాడ

### కోడి పందాలను నిషేధిస్తారా?

కోడి పందాలను నిషేధిస్తూ 2016లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పునిచ్చినప్పటికి ఇవి నిర్విఘ్నంగా ప్రతియేటా ముఖ్యంగా గోదావరి, కృష్ణాజిల్లాలలో ధనవంతులు, రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తూంటారు. లక్షలకోట్ల రూపాయలు చేతులు మారుతూంటాయి. ఈ జాడ్యం మరికొన్ని జిల్లాలకు కూడా పాకింది. ఈ పందేలు కేవలం సంక్రాంతి పండుగ రోజుల్లోనే జరుగుతుంటాయి.ఈ చట్టవ్యతిరేక రక్తక్రీడను ఆపడానికి ప్రభుత్వం, పోలీసులు అనేకచర్యలు తీసుకుంటున్నారని వార్తలొచ్చాయి.డ్రోన్ల సహాయంతో ఎక్కడెక్కడ ఈక్రూరఆటలు ఆడిస్తున్నారో తెలుసుకునేఏర్పాట్లు చేసారట.గత సంవత్సరాలలో ఎవరిని అరెస్టు చేయలేదెందుకో? ఇప్పుడు సంక్రాంతి తరువాతనే కదా అసలు విచారణలు, అరెస్టులు ఉంటాయో లేదో తెలిసేది.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### గాడి తప్పుతున్న ఎమ్మెల్యేలు!

రాష్ట్రంలో కూటమి పక్షాల తరుపున గెలిచిన పలువురు ఎమ్మెల్యేల వ్యవహారశైలి ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచుతుంది. చాలామంది ఎమ్మెల్యేలు కార్యకర్తలను వేధింపులకు గురి చేస్తున్నారు. అలాగే మద్యం, ఇసుక, గుత్తేదారుల నుంచి కమిషన్ల గుంజటం పరిపాటి అయిపోయింది! ఏలూరు జిల్లాలో ఓ ఎమ్మెల్యేగారిజన్మదిన వేడుకలకు ప్రభుత్వోద్యోగులను హాజరు కావాలని హుకుం జారీ చేయడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది! కూటమి నేతలు వెంటనే అన్ని నియోజకవర్గాల్లో మూడు పక్షాల కార్యకర్తల సమావేశాలు నిర్వహించి ఆయా ఎమ్మెల్యేల పని తీరుపై వాస్తవాలు రాబట్టి గాడి తప్పుతున్న ఎమ్మెల్యేలను దారికి తీసుకు రావాలి. లేకుంటే చరిత్ర పునరావృతం అవుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### కార్చిచ్చు ఆగేదెప్పుడు?

అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో కార్చిచ్చు ఆగడం లేదు. సముద్ర తీరా ప్రాంతం కలిగిన లాస్ ఏంజిల్స్ భూభాగంలో పీడనం ఉష్ణోగ్రత రెండు అపసవ్యదశలో ఉంటాయి. అయితే గాలిలో తేమ లేకపోవడం వర్షాభావ పరిస్థితులు కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. అంతమాత్రమే కాదు స్టాక్ హోమ్ అగ్రిమెంట్‌కి గాని 2015 నాటి పారిస్ అగ్రిమెంట్ లో కుదుర్చుకున్న 1.5 ఉష్ణోగ్రతను దాటి 1.8 డిగ్రీలకు ప్రపంచ ఉష్ణోగ్రత చేరడం ప్రమాద గంటికలు మోగిస్తుంది.

-భారత అవినాష్, జనగామ

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విశాఖ రైల్వే జోన్‌లో గుంతకల్లు డివిజన్ విలీనం సబబేనా?

షేక్ అక్బర్ హుస్సేన్

దేశాభివృద్ధిలో అతనయంత కీలకమైన రవాణా వ్యవస్థలో రైల్వే వ్యవస్థలు మెరుగైన సదుపాయాలు కల్పించడంతో విస్తృత ప్రయోజనాల రీత్యా తీసుకునే నిర్ణయాలలో కేంద్ర, రాష్ట్రాల పాలకులు సమన్వయం సక్రమంగా లేకుంటే ఏం జరుగుతుందో విశాఖరైల్వేజోన్ ఏర్పాటులో తీసుకున్న నిర్ణయాలే నిదర్శనంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం-2014లోని చాప్టర్-8, షెడ్యూల్ 13మేరకు కొత్తగా ఏర్పడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని స్పష్టంగా ఉన్నా పాలకులు మాత్రం అభివృద్ధిలో వెనుకబడిన రాయలసీమ ప్రాంతాన్ని గాలికి వదిలేసి ఇప్పటికే అభివృద్ధి చెందిన విశాఖపట్నంలో కొత్త రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయతలపెట్టారు. తాజాగా దక్షిణ కోస్తా రైల్వే జోనల్ ప్రధాన కార్యాలయ నిర్మాణాన్ని శంకుస్థాపన చేసింది. అంతవరకు బాగానే ఉంది. రాయలసీమలోని గుంతకల్లు రైల్వే డివిజన్‌ను ఎక్కడో 786కి.మీల దూరంలో ఉన్న విశాఖపట్నం రైల్వే జోన్‌లో విలీనం చేయడమొక్కటే ఈ ప్రాంత ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. విశాఖ రైల్వే జోన్ పరిధిలో వాల్తేరు డివిజన్‌లోని కొంతభాగంతో పాటు విజయవాడ, గుంటూరు డివిజన్లను కలపడంపై ప్రజల నుంచి పెద్దగా అభ్యంతరాలు లేకపోయినా గుంతకల్లు రైల్వే డివిజన్‌ను విశాఖ రైల్వే జోన్‌లో విలీనం చేయడంపై ప్రజల్లో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకు కారణం లేకపోలేదు. మహారాష్ట్రలోని జిల్లా కేంద్రమైన నాందేడ్ డివిజన్ సెంట్రల్ రైల్వే జోన్ ప్రధాన కేంద్రమైన ముంబైకు 608కి.మీల దూరంలో ఉంది. అదే దక్షిణ మధ్య రైల్వే జోనల్ ప్రధాన కేంద్రమైన సికింద్రాబాద్ కేవలం 271కి.మీల దూరంలో మాత్రమే కలిగి ఉంది. దీంతో నాందేడ్‌ను మహారాష్ట్రలోని ముంబై కంటే సికింద్రాబాద్‌లోనే కొనసాగడానికి నాందేడ్ డివిజన్ వాసుల అభిలాష. రైల్వే శాఖ కూడా ప్రజాభీష్టం మేరకే నాందేడ్‌రైల్వే డివిజన్‌ను దక్షిణ మధ్య రైల్వే జోన్‌లోనే కొనసాగిస్తోంది. స్వాతంత్ర్యం అనంతరం జరిగిన రైల్వే జాతీయీకరణలో భాగంగా 1951ఏప్రిల్ 14న భారతీయ రైల్వేలో ఆరుజోన్లు ఏర్పడ్డాయి. నాడు గుంతకల్లు రైల్వే డివిజన్ మద్రాసు కేంద్రంగా ఉన్న సదరన్ రైల్వే జోన్‌లో ఉండేది. పరిపాలన సౌలభ్యం కోసం 1966 అక్టోబరు 2న దక్షిణ మధ్య రైల్వే జోన్‌ను ఏర్పాటు చేశారు. దీంతో రాయలసీమ వాసులు,గుంతకల్లు రైల్వే డివిజన్ అధికార యంత్రాంగం మద్రాసు వెళ్లి రావడానికి దూరాభారం




కావడంతో దశాబ్దం పాటు పోరాడి ఎట్టకేలకు 1977 అక్టోబరు 2నుంచి ప్రస్తుతం సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో విలీనం చేయించుకున్నారు. నాటి నుంచి 48సం॥లుగా గుంతకల్లు రైల్వే డివిజన్ దక్షిణ మధ్య రైల్వేజోన్ పరిధిలో కొనసాగుతోంది. ఈ తరుణంలో 2019ఫిబ్రవరి 27న విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్‌లను కలిపి విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌గా ఏర్పాటు చేయనున్నట్లు అప్పటి రైల్వే మంత్రి పియూష్ గోయల్ ప్రకటించారు. గుంతకల్లు రైల్వే డివిజన్‌ను దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో విలీనం చేయాలనుకోవడం అర్థరహితం,ఏకపక్ష నిర్ణయంగా ఈ ప్రాంతీయులు భావిస్తున్నారు. విశాఖ రైల్వే జోన్‌లో గుంతకల్లు రైల్వే డివిజన్‌ను కలపమని ఎలాంటి విజ్ఞప్తులు లేవుకానీ పాలనాసౌలభ్యాన్ని అంచనా వేసుకోలేక గుంతకల్లు రైల్వే డివిజన్ నుంచి చుట్టుపక్కల గల రైల్వే జోనల్ ప్రధాన కేంద్రాలతో పోల్చితే విశాఖపట్నం రైల్వే జోన్ చాలా దూరమవుతుంది. గుంతకల్లు నుంచి నైరుతి రైల్వే (ఎస్‌డబ్ల్యుఆర్) ప్రధాన కేంద్రమైన హుబ్లీ కేవలం 256కి.మీలు మాత్రమే ఉండగా దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సిఆర్)జోనల్ ప్రధాన కేంద్రమైన సికింద్రాబాద్-366కి. మీలు, సదరన్ రైల్వే (ఎస్ఆర్) జోనల్ ప్రధాన కేంద్రమైన చెన్నై-445కి.మీలు ఉండగా ప్రస్తుతం కొత్తగా విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ అత్యధికంగా 786కి.మీలు ప్రజలు,పాలకులు అధికార యంత్రాంగం తమ తమ అవసరాల నిమిత్తం జోనల్ కార్యాలయానికి వెళ్లి రావాలంటే 786కి.మీల దూరంలో ఉన్న విశాఖపట్టణానికి వెళ్లాల్సిన పరిస్థితి. దీంతో జోనల్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి రావాలంటే వ్యయప్రయాసలు తప్పవు. ముఖ్యంగా రైల్వే డివిజన్ కేంద్రం నుంచి జోనల్ కేంద్రానికి వివిధ విభాగాలకు చెందిన దాదాపుగా రెండు వందల మంది రైల్వే సిబ్బంది నిత్యం వృత్తిరీత్య వెళ్లి రావలసి ఉంటుంది. తద్వారా రైల్వే యాజమాన్యం ట్రావెలింగ్ అలవెన్సులు(టిఎ)ను చెల్లించవలసి ఉంటుంది. ఇది సిబ్బందికి దూరభారం కాగా రైల్వేకు ఆర్థిక భారం కూడా. సికింద్రాబాద్,హుబ్లీ జోనల్ ప్రధాన కార్యాలయాలకు ఒకే ఒక్క రోజు పట్టే సమయం, విశాఖపట్నం వెళ్లి వచ్చేందుకు మరో రోజో రెండు రోజులో పడుతుంది.ఈ ప్రతిపాదన సిఫార్సు చేసిన వారు ఇంత చిన్నలాజిక్‌ను ఎలా మిస్ అయ్యారోనని సీమ వాసులు ముక్కునవేలేసుకుంటున్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పభుత్వాలు ఈ విషయంపై దృష్టి సారించి ప్రజల అభీష్టం మేరకు గుంతకల్లు రైల్వే డివిజన్‌ను దక్షిణ మధ్య రైల్వే జోన్‌లోనే కొనసాగించాలని అశేష ప్రజానీకం కోరుతూ ఆ మేరకే గెజిట్ నోటిఫికేషన్ వెలువరించడం ఉభయ తారకంగా ఉంటుంది. ●

## క్రౌడ్‌ఫండింగ్‌లో సిఎం అతిశీకి

# ఒక్కరోజే రూ.19.26లక్షలు



**న్యూఢిల్లీ,జనవరి 13:** దేశరాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తున్నకొద్దీ రాజకీయ పార్టీల్లో ప్రచారం జోరందుకుంది. పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలోప్రధాన పార్టీల ప్రచారం వేడెక్కింది. ఈ క్రమంలో ఢిల్లీ సీఎం అతిశీ మర్లెనా ఎన్నికలప్రచారంకోసం క్రౌండ్‌ఫండింగ్‌ప్రారంబించారు. ఈ పిలుపునకు భారీ స్పందన వచ్చింది. ఒక్కరోజులోనే 19.26 లక్షల ఆన్‌లైన్ విరాళాలు అందాయి. కాల్‌కాజీ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి పోటీచేస్తున్న అతిశి మీడియాతోమాట్లాడుతూ ఈ క్రౌడ్‌ఫండింగ్ ప్రారంబించారు. ఎన్నికల్లో పోటీచేసేందుకు తనకు రూ.40 లక్షలు కావాలని అంతడబ్బు తనవద్ద లేనందున విరాళాలు ఇవ్వాలని ఆమెప్రజలను కోరారు. ఇందుకోసం ఒక ఆన్‌లైన్ లింక్‌ను విడుదలచేసారు. అందులో ఇప్పటివరకూ 443 మంది దాతలు రూ.19.26 లక్షలు విరాళంగా అందించారు. కల్కాజీ స్థానంనుంచి సీఎం అతిశి నామినేషన్‌కు ఏర్పాట్లుచేసుకున్నారు. ముందు స్థానికంగా ఉన్న కాల్‌కాజీ ఆలయాన్ని దర్శించుకుంటున్నట్లు ఆమెత ఎలిపారు. ఇదే స్థానంనుంచి బిజెపి తరపున మాజీ ఎంపి రమేశ్ బిదూరి కాంగ్రెస్‌నుంచి అల్కాలాంబాలుపోటీలో ఉన్నారు. అతిశిపై బిదూరిచేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. 70 స్థానాలనున్న ఢిల్లీలో ఫిబ్రవరి 5న ఎన్నికలు రగనున్నాయి. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపుచేపట్టి ఫలితాలనుప్రకటించనున్నారు. గత రెండుపర్యాయాలు విజయం సాధించిన ఆమ్ ఆద్మీపార్టీ ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్‌కొట్టాలని ఉత్సాహంగా ఉంది. అటు ఆప్‌ను అడ్డుకుని అధికారంలోకి రావాలని బిజెపి వ్యూహాలు రచిస్తోంది. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి పక్షాలైన కాంగ్రెస్, ఆప్ విడివిడిగానే పోటీచేస్తుండటం గమనార్హం.



## సరిహద్దుల వద్ద భారత సైన్యం మోహరింపులు బలంగా ఉన్నాయి

### ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

**న్యూఢిల్లీ, జనవరి 13:** చైనాతో సరిహద్దులు పంచుకొంటున్న వాస్తవాధీన రేఖ వద్ద పరిస్థితి సున్నితంగా కొనసాగుతున్నా స్థిరంగానే ఉందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. తూర్పు లద్దాఖ్‌లో డెప్సాంగ్, డెమ్‌చోక్ ప్రాంతాల్లో పెట్రోలింగ్ మొదలైందని తెలిపారు. న్యూఢిల్లీలో న్యూఢిల్లీలో నిర్వహించిన వార్షిక ప్రెస్‌మీట్‌లో ఆయన ఈ విషయాలను వెల్లడించారు. భారత సైన్యం మోహరింపులు బలంగా, సమతౌల్యంతో ఉన్నాయని ద్వివేది చెప్పారు. ఎటువంటి పరిస్థితినైనా సైన్యం ఎదుర్కోగలదన్నారు. సరిహద్దుల్లో మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేయడంతోపాటు సామర్థ్యాలను బలపరుస్తున్నట్లు చెప్పారు. ఇక పాకిస్థాన్ వైపు ఉన్న నియంత్రణ రేఖ వద్ద చొరబాటు యత్నాలను అడ్డుకొంటున్నట్లు ద్వివేది వెల్లడించారు. పాక్ వైపు ఉగ్ర స్థావరాలు కొనసాగుతున్నాయన్నారు. ప్రస్తుతం జమ్మూకశ్మీర్‌లో పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని పేర్కొన్నారు. గతేడాది ఇక్కడ మట్టుబెట్టిన వారిలో 60 శాతం మంది ఉగ్రవాదులు పాక్ నుంచి వచ్చినవారేనని తెలిపారు. ఈశాన్య భారత్‌లోని మణిపుర్‌లో ప్రభుత్వం తీసుకొన్న చురుకైన చర్యలు ఫలితాన్ని చూపిస్తున్నాయని జనరల్ ద్వివేది చెప్పారు. ఈ రాష్ట్రంలో పరిస్థితి అదుపులో ఉందన్నారు. భద్రతా దళాలు, ప్రభుత్వం చురుగ్గా చేపట్టిన చర్యలు అక్కడి పరిస్థితిని అదుపులోకి తెచ్చాయి అని చెప్పారు.

## భారత్ సరిహద్దు సమీపంలో చైనా సైనిక విన్యాసాలు!

బీజింగ్, జనవరి 13: టిబెట్‌లోని అత్యంత ఎత్తయిన ప్రదేశంలో చైనా భారీగా సైనిక విన్యాసాలను మొదలుపెట్టింది. అత్యంత కఠిన ప్రదేశాల్లో యుద్ధ సన్నద్ధత, లాజిస్టిక్స్ సరఫరా వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని పిఎల్‌ఎ వీటిని నిర్వహిస్తోంది. ఇండియన్ ఆర్మీ ఫౌండేషన్ డే ఇంకొన్నాళ్లలో ఉండనగా చైనా వీటిని మొదలుపెట్టడం గమనార్హం. షింజియాంగ్ మిలటరీ కమాండ్‌కు చెందిన రెజిమెంట్ వీటిని చేపట్టింది. అత్యాధునిక సైనిక టెక్నాలజీ, ఆల్ టెర్రెన్ వెహికల్స్, అన్‌మ్యాన్డ్ సిస్టమ్స్, డ్రోన్లు, ఎక్సో స్కెలిటెన్స్ వంటి వాటిని ఈ విన్యాసాల్లో వినియోగిస్తున్నారు. మరోవైపు వీటిని దృష్టిలో ఉంచుకొని భారత దళాలు అప్రమత్తమయ్యాయి.

తాజాగా బీజింగ్ చేపట్టిన లాజిస్టిక్స్ సపోర్ట్ ఎక్సర్‌సైజ్‌లు చాలా వ్యూహాత్మకమైనవి. అత్యంత ఎత్తయిన ప్రదేశాల్లో యుద్ధం వేళ వేగంగా దళాలకు అవసరమైన పరికరాలు, ఆహారం వంటివి సరఫరా చేయడంపైనా సాధన చేస్తున్నారు. ఈ విన్యాసాలు చేపట్టిన ప్రదేశం కూడా లద్దాఖ్‌ను ఆనుకొని ఉంది. ఇక్కడి వాతావరణ కారణంగా శారీరకంగా ఎదురయ్యే సవాళ్లను తట్టుకొనేలా చైనా దళాలు ఎక్సోస్కెలిటెన్లు వినియోగించడం విశేషం. 2020లో గల్వాన్ లోయలో చోటుచేసుకొన్న భారత్-చైనా సైనిక ఘర్షణ తర్వాత ఈ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది. పలుమార్లు సైనిక-దౌత్య స్థాయిల్లో చర్చలు జరిపి పరిస్థితిని కొంత శాంతపర్చారు. బలగాలను వెనక్కి తీసుకొనే అంశంపై గతేడాది అక్టోబరులో కీలక ఒప్పందం జరిగింది.

భారత సైన్యం కూడా హిమాలయాల్లో పోరాట పటిమను పెంచుకొనేందుకు యేటా హిమ్ విజయ్ డ్రిల్స్ నిర్వహిస్తోంది. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో వివిధ దళాల సమన్వయంతో ఆపరేషన్లు నిర్వహించడంఐ సాధన చేశారు. చైనా దళాల కదలికలను గుర్తించేందుకు వీలుగా అత్యాధునిక నిఘా వ్యవస్థలు, ఉపగ్రహ చిత్రాలు, డ్రోన్లను భారత్ వినియోగిస్తోంది. సరిహద్దుల్లో కీలకమైన రోడ్లు, వంతెనలు, సొరంగాలు నిర్మాణాలను భారత్ వేగవంతం చేసింది.

## అప్పుడే ట్రంప్‌ను విభేదిస్తున్న ఉపాధ్యక్షుడు వాన్స్



**వాషింగ్టన్, జనవరి 13:** డొనాల్డ్‌ట్రంప్ జెడివాన్స్ ఇంకా ప్రమాణ స్వీకారంచేయకుండానే ఇద్దరికీ కొన్ని అంశాల్లో అభిప్రాయభేదాలు వచ్చాయి. క్యాపిటల్ హిల్ ఘటనలో నిందితులకు క్షమాబిక్ష అంశంపై వారు ఏకాభిప్రాయానికి రాలేదు. ఇప్పటికే వారికి తన అదికారాలను ఉపయోగించి కేసులనుంచి విముక్తి కల్పిస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు. మరోవైపు ఉపాధ్యక్షుడుగా వచ్చిన వాన్స్‌మాత్రం సహ జంగానే వారికి ఎటువంటి క్షమాబిక్ష ఇవ్వకూడదంటున్నారు. తాజాగా వాన్స్ మాట్లాడుతూ ఇది చాలా సింపుల్. ఆరోజు శాంతియుత ఆందోళనచేసినట్లయితే మిమ్మల్ని జస్టిస్ డిపార్టుమెంట్ ఓ గ్యాంగ్ సభ్యుల్లా ట్రీట్‌చేసేది. మీకు క్షమాబిక్ష కూడా ఉండేది. కానీ ఒకవేళ మీరు ఆరోజు హింసకు పాల్పడితే మీకు క్షమావిక్షరాదు. దీనిపై కొంత అస్పష్టత ఉంది. జనవరి 6వ తేదీనాటి అల్లర్లకు సంబంధించి చాలా మంది అమాయకులు విచారణను ఎదుర్కోనడం సరికాదు. దాన్ని సరిచేయాలి అని అన్నారు. ఈ వ్యాఖ్యలపై వాన్స్‌కు తీవ్ర విమర్శలు ఎదురయ్యాయి. జనవరి ఆరు ఖైదీల నిధికి నేనుకూడా విరాళం ఇచ్చానని, నేను సెనేట్‌బరిలో నిలిచినవేళ ఈ విషయాన్ని చాలామంది విమర్శించారు. నేను చాలా ఏళ్లుగా వీరిని రక్షిస్తున్నానన్నారు. నాడు జనసమూహంలో ఫెడరల్ ఇన్ఫార్మర్లు ఉన్నారు. వారికి క్షమాబిక్ష లభిస్తుందా అలాగని నేను అనుకోనన్నారు. అధ్యక్షుడు ప్రతి కేసును పరిశీలిస్తానని చెప్పారు. అలా అంటే కొంత వెనక్కి తగ్గినట్లు కాదు. అన్యాయంగా జైళ్లకువెళ్లినవారిని రక్షిస్తాం. ఎవరి ప్రభావానికోలోనయి రెచ్చిపోయినవారు, చెత్త విచారణలు ఎదుర్కొంటున్నా వారుకూడా వీరిలో ఉన్నారని ఆయన పోస్టుపెట్టారు. అధికారంచేపట్టిన తొలిరోజే క్యాపిటల్ హిల్స్ ఘటనలో నిందితులకు క్షమాబిక్షను ప్రకటిస్తాననం ట్రంప్ చెప్పారని ఇటీవల ఎన్‌బీసి మీట్‌ది ప్రెస్‌లో మాట్లాడుతూ వీలైనంత త్వరగా దీనిని పూర్తిచేస్తానన్నారు. 2020 జనవరి 6వ తేదీ జోబైడెన్ విజయం తర్వాత ట్రంప్ మద్దతుదారులు క్యాపిటల్‌హిల్‌భవనం వద్దకు చేరి ఆందోళన చేపట్టారు. తర్వాత వారు అడ్డంకులు తొలగించుకుని ఆభవనంలోకి చొరబడి అరాచకం సృష్టించారు. 100 మంది పోలీసులు గాయపడ్డారు. సుమారు 1500మందిపై దీనికి సంబంధించి కేసులు కూడా నమోదుచేసారు.

## బంగ్లా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, హైకమిషనర్‌కు సమన్లు

**న్యూఢిల్లీ, జనవరి 13:** బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి చొరబాటు యత్నాలు, స్మగ్లింగ్ కార్యకలాపాలు ఆందోళన కలిగిస్తున్నాయి. దీంతో సరిహద్దుల్లో బిఎస్ఎఫ్ భద్రతను పటిష్టం చేసింది. ఈ క్రమంలోనే కంచె నిర్మాణానికి చర్యలు తీసుకోగా బంగ్లాదేశ్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ పరిణామాల నడుమ సరిహద్దు ఉద్రిక్తతల పేరుతో భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మను బంగ్లాదేశ్ విదేశాంగశాఖ పిలిపించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై భారత్ సైతం తగు చర్యలు తీసుకుంది. ఇక్కడి బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషనర్ నురల్ ఇస్లామ్‌కు విదేశాంగశాఖ సమన్లు జారీ చేసింది. దీంతో ఆయన కార్యాలయానికి చేరుకుని వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇండో, బంగ్లా సరి హద్దుల్లో అయిదుచోట్ల కంచెల ఏర్పాటుకు భారత్ ప్రయత్నిస్తోందని, ఇది ద్వైపాక్షిక ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని ఢాకా ఆరోపణలు చేసింది. ఇది జరిగిన కొన్ని గంటల్లోనే భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మకు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలోనే విదేశాంగశాఖ కార్యాలయానికి వెళ్లిన వర్మ అక్కడున్న కార్యదర్శి జషీముద్దిన్‌తో సమావేశమయ్యారు.

అనంతరం వర్మ మీడియాతో మాట్లాడుతూ కంచెల విషయంలో రెండు దేశాల రక్షణ దళ్యాలు బిఎస్ఎఫ్, బిజిబిలు ఓ అవగాహనతో ఉన్నాయి. సరిహద్దు వెంబడి నేరాల నియంత్రణకు ఈ అవగాహన, సహకారం కొనసాగుతాయని ఆశిస్తున్నానని తెలిపారు.

## రూ.5వేలకోట్లతో మహాకుంభమేళ ప్రధాన మౌలిక సదుపాయాల కల్పన

### - 13వేలకుపైగా రైళ్లు - 1,176సిసి కెమెరాలతో ప్రత్యేక పర్యవేక్షణ - రైల్వే బోర్డులో ప్రత్యేక వార్ రూమ్ ఏర్పాటు




**గుంతకల్లు రైల్వే,జనవరి 13,ప్రభాతవార్త** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ రాజ్(అలహాబాద్)లో జరుగుతున్న మహాకుంభ మేళ-2025కు 40కోట్లమంది యాత్రికులు సందర్శించే అవకాశం ఉందని దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలనుంచి తరలి వచ్చేయాత్రికుల సౌకర్యార్థం ఐదువేల కోట్ల రూపాయల వ్యయంతో ప్రధాన మౌలిక సదుపాయాలన ప్రాజెక్టులను చేపట్టినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన రైల్వే బోర్డు చైర్మన్/సిఇవో సతీష్‌కుమార్ తదితరులతో కలిసి మాట్లాడుతూ లక్షలాది మంది యాత్రికులను సురక్షితంగా సజావుగా సాంకేతికంగా అధునాతన సేవలను అందించడమే భారతీయ రైల్వే ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైల్వే బోర్డులో ఆపరేషన్స్, కమర్షియల్, సెక్యూరిటీ, మెకానికల్, సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ విభాగాల నుంచి ప్లాట్‌ఫాం మొదలుకొని స్టేషన్, డివిజన్, జిల్లా, జోనల్‌లో నుంచి రైల్వే బోర్డులలో ఏర్పాటు చేసిన ప్రత్యేక యంత్రాంగం ప్రయాగరాజ్, నైని, చియోకీ, సబేదార్ గంజ్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన 12 భాషలలో ప్రకటన వ్యవస్థ యాత్రికులకు 22 భాషలతో కూడిన ప్రత్యేక సమాచార దర్శిని పుస్తకాన్ని వైష్ణవ్ ఆవిష్కరించారు.

కుంభమేళాలో 13వేల రైళ్లను నడుపుతుండగా వీటిలో 10వేల సాధారణ రైళ్లు, 3,134ప్రత్యేక రైళ్లు గతంలో పోల్చితే 4.5రెట్లు అధికం, 1,869స్వల్ప దూరం ప్రయాణించే రైళ్లు, 706 సుదూరంగా (వీటిలో దక్షిణ మద్య రైల్వే 138రైలు సర్వీసులను నడుపుతుండగా, మరో 37రైలు సర్వీసులు దక్షిణ మద్య రైల్వే మీదుగా వెళ్లే రైలు సర్వీసులను కలుపుకుని మొత్తం 175రైలు సర్వీసులను దక్షిణ మద్య రైల్వే జోన్ మీదుగా ప్రయాణించే రైళ్లు), కాగా 559రింగ్ రైళ్లు ఏర్పాటు చేశారు. మహాకుంభమేళాను పురస్కరించుకుని ప్రయాణికుల రైళ్ల నిర్వహణ నిమిత్తం సరుకు రవాణా రైళ్లను డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ ద్వారా మళ్లించారు.

ప్రత్యేకంగా కేటాయించిన ఐదువేల కోట్ల రూపాయాల పెట్టుబడితో రూ.3,700కోట్ల వ్యయంతో గంగానది మీదుగా బెనారస్-ప్రయాగరాజ్(వారణాసి-అలహాబాద్) మద్య డబ్లింగ్ రైలు మార్గంతో పాటు 48ప్లాట్ ఫాంలు, 21ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, లక్షమందికి పైగా యాత్రికులకు సామర్థ్యంతో 23 శాశ్వత హోల్డింగ్స్, 21ఆర్ఓబి/ఆర్‌యూబిల నిర్మాణం, 151 మొబైల్ యూటిఎస్ కౌంటర్‌లతో పాటు, 554టిక్కెట్ కౌంటర్లు, తొమ్మిది స్టేషన్‌లలో 12 భాష ప్రకటన వ్యవస్థలు, ఈ నెల 29న మౌని అమావాస్యను పురస్కరించుకుని 5కోట్ల మంది యాత్రికులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రియల్‌టైం పర్యవేక్షణలో 1,176సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసి రైల్వే తరపున నిత్యం పర్యవేక్షణలో అప్రమత్తంగా ఉంటూ మహాకుంభమేళాను సాంకేతిక ఆధారిత అనుభవంతో సురక్షితంగా సమర్థవంతంగా భారతీయ రైల్వే నిబద్దతతో పనిచేస్తుందని వారు వివరించారు.

# మా దేశాన్ని ఎన్నటికీ అమ్మకానికి పెట్టం

## కెనడా ప్రతిపక్ష నేత జగ్మీత్‌సింగ్



**వాషింగ్టన్, జనవరి 13:** అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడా తమ దేశంలో 51వ రాష్ట్రంగా విలీనం కావాలని పలుమార్లు ప్రతిపాదించిన విషయం విదితమే. ట్రంప్ వ్యాఖ్యలను ఖలిస్థానీ మద్దతుదారు, నేషనల్ డెమోక్రటిక్ పార్టీ నేత జగ్మీత్‌సింగ్ తీవ్రంగా ఖండించారు. 'డొనాల్డ్ ట్రంప్‌నకు నేనొక సందేశం ఇవ్వాలనుకుంటున్నాను. మేము మా దేశాన్ని (కెనడా) ఎప్పటికీ మీకు అమ్మకానికి పెట్టం. మీరు కోరుకుంటున్నది ఇప్పుడే కాదు.. ఎప్పటికీ జరగదు. మా దేశంపై మాకెంతో ప్రేమ, గౌరవం ఉన్నాయి. ట్రంప్ నుంచి దానిని రక్షించుకోవడానికి ఎటువంటి పోరాటానికైనా ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారు' అని జగ్మీత్‌సింగ్ అన్నారు. అమెరికాలోని లాస్‌ఏంజెలెస్‌లో కార్చిచ్చు విధ్వంసం సృష్టిస్తున్న సమయంలో భవనాలకు అంటుకున్న మంటలను ఆర్పడానికి తమ అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నారని.. అదే తమ వ్యక్తిత్వమని ఆయన అన్నారు. తాము వారి పొరుగు దేశాలకు మద్దతిస్తామన్నారు. ట్రంప్ అంటున్నట్లు కెనడాపై సుంకాలు విధిస్తే అమెరికా దానికి ప్రతిఫలం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. తాము కూడా అమెరికాపై ప్రతీకార సుంకాలు విధిస్తామని అన్నారు. ఇటీవల కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకం విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. తర్వాత కెనడా ప్రధాని ట్రూడో.. ట్రంప్‌తో భేటీ అయినఆయరు. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాన సరిహద్దుల్లోనే కట్టడి చేయాలని, లేదా సుంకాలు పెంచుతామని ట్రంప్ హెచ్చరించారు. అంతేకాక, ఇందులో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరాలని ట్రూడోకు చురకలంటించారు. ఈ క్రమంలో 'గవర్నర్ ఆఫ్ కెనడా' అంటూ ట్రూడోను వ్యంగ్యంగా సంబోధించారు. కెనడా ప్రధానిగా జస్టిన్ ట్రూడో రాజీనామా చేసిన తర్వాత విలీనంపై ట్రంప్ మాట్లాడుతూ.. 'కెనడాలో మెజారిటీ ప్రజలకు 51వ రాష్ట్రంగా అమెరికాలో విలీనం కావడం ఇష్టమే అని అన్నారు. ఆ దేశంతో భారీ వాణిజ్యలోటును, ఇస్తున్న రాయితీలను అమెరికా ఇక ఎంతోకాలం భరించలేదని జస్టిస్ ట్రూడోకు తెలుసు కాబట్టే, రాజీనామా చేశారని పేర్కొన్నారు. కెనడా అమెరికాలో విలీనమైతే ఈ సుంకాలు, అధిక పన్నులు ఉండవని.. నిరంతరం చుట్టుముట్టి ఉండే రష్యా, చైనా నౌకల ముప్పు నుంచి సురక్షితంగా ఉండవచ్చని సూచించారు. అయితే ఈ ప్రతిపాదనకు కెనడా వైపు నుంచి పెద్దగా స్పందన కనిపించడం లేదు.

## నలుగురు పిల్లల్ని కంటే రూ.లక్ష నజరానా

### మధ్యప్రదేశ్ పరశురామ్ కల్యాణ్ బోర్డు కొత్తస్కీం



**భోపాల్, జనవరి 13:** మధ్యప్రదేశ్‌ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే పరశురామ్ కల్యాణ్ బోర్డు తమ కమ్యూనిటీని పెంచుకునేందుకు ఎక్కువ మంది సంతానాన్ని కనాలని పిలుపునిచ్చింది. నలుగురు పిల్లల్ని కనే బ్రాహ్మణ దంపతులకు రూ.లక్ష నజరానా ఇస్తామని ప్రకటించింది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోజరిగిన ఒక కార్యక్రమంలో పరశురామ్ కల్యాణ్‌బోర్డు అద్యక్షుడు పండిట్ విష్ణు రాజోరియా ఈ ప్రకటన జారీచేసారు. మనం మన కుటుంబాలపై దృష్టిపెట్టడం మానేశామని ఈ మద్య యువత ఒక బిడ్డను కని ఆగిపోతున్నారన్నారు. ఇది చాలా సమస్యాత్మకంగా మారుతోందని భవిష్యత్తు తరాన్ని కాపాడాల్సిన బాధ్యత మనదే. అందుకే కనీసం నలుగురు సంతానం ఉండాలని కోరుతున్నట్లు రాజోరియా చెప్పారు. నలుగురు పిల్లల్ని కనే మహిలలకు బోర్డు తరపున రూ.లక్ష నజరానా అందిస్తామని నేను బోర్డు అధ్యక్షుడుగా దిగిపోయిన తర్వాత కూడా ఈ అవార్డు కొనసాగుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్‌అవుతోంది.

## భార్య ప్రియాంక పుట్టినరోజు.. రాబర్ట్ వాద్రా అన్నదానం

**న్యూఢిల్లీ, జనవరి 13:** సోమవారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపి ప్రియాంకగాంధీ పుట్టినరోజు. ఆమె పుట్టినరోజును పురస్కరించుకుని ప్రియాంక గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్డ్ వాద్రా పేదలకు అన్నదానం చేశారు. న్యూఢిల్లీలో తన నివాసం వద్ద ఆయన భండారా (అన్నదానం) నిర్వహించారు. ఈ సందర్భంగా రాబర్డ్ వాద్రా స్వయంగా పేదలకు భోజనం వడ్డించారు. అయితే ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రియాంకగాంధీ కనిపించలేదు. ఇప్పటి వరకు ఎన్నికల ప్రచారాలకే పరిమితమైన ప్రియాంకాగాంధీ ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి దిగారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో బరిలో దిగి ఘనవిజయం సాధించారు. లోక్‌సభలో తన తొలి ప్రసంగంలోనే ఔరా అనిపించారు. అన్నదానం అనంతరం రాబర్ట్ వాద్రా మాట్లాడుతూ.. పేదలకు స్వయంగా భోజనం వడ్డించడం తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. అందరూ తమ భోజనాన్ని ఆస్వాదించారని చెప్పారు. ప్రతిఒక్కరికీ లోహ్రీ శుభాకాంక్షలు తెలిపానని అన్నారు. ప్రియాంకాగాంధీ ఎంపిగా గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టడంతో దేశంలోని చాలామంది సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. వయనాడ్ ప్రజలు ప్రియాంకను ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపారని అన్నారు.

## కాసినో, గ్యాంబ్లింగ్ బిల్లుకు థాయ్‌లాండ్ ఆమోదం



**బ్యాంకాక్, జనవరి 13:** క్యాసినో, గ్యాంబ్లింగ్‌కు సంబంధించిన ప్రతిపాదిత బిల్లుకు థాయ్‌లాండ్ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇది అమల్లోకి వస్తే థీమ్, వాటర్ పార్కులు, హోటళ్లు, షాపింగ్ మాల్స్ వంటి టూరిజం కాంప్లెక్సుల్లో క్యాసినోల ఏర్పాటుకు అనుమతికి వీలుంటుంది. ఇందుకు సంబంధించిన బిల్లు వివాదాస్పదమైనప్పటికీ పర్యాటకానికి మరింత ఊతమివ్వడంతో పాటు ఉద్యోగాల కల్పన కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు థాయ్ ప్రభుత్వం వెల్లడించింది. థాయ్‌లాండ్‌లో ప్రభుత్వం నిర్వహించే గుర్రపు పందేలకు మాత్రమే అనుమతి ఉంది. కానీ అక్రమ బెట్టింగ్ మాత్రం దేశవ్యాప్తంగా భారీస్థాయిలో కొనసాగుతోంది. ఇటువంటి అక్రమ జూదం సమస్యను పరిష్కరించడంతో పాటు ఆదాయాన్ని పెంచడం,

థాయ్‌లాండ్‌లో పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యాలతో తాజా నిర్ణయం తీసుకున్నామని ప్రధాన మంత్రి పేటోంగ్టార్న్ పేర్కొన్నారు. ప్రతిపాదిత బిల్లు ప్రకారం 20 ఏళ్ల కంటే తక్కువ వయసున్న వారికి క్యాసినోలకు అనుమతి ఉండదు. విదేశీలయులకు ఉచిత ప్రవేశం. కాగా థాయ్ పౌరులు మాత్రం రూ.148 డాలర్ల ప్రవేశ రుసుం చెల్లించాల్సి ఉంటుంది.

## మాట నిలబెట్టుకున్న మోడీ.. నేను సిఎంనయ్యా!

### జమ్ముకాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా



**శ్రీనగర్, జనవరి 13:** జమ్ము కాశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహిస్తామనిహామీ ఇచ్చినట్లు గానేప్రధాని విజయవంతంగా ఎన్నికలు నిర్వహించారని మోడీ మూడోసారి ప్రధానిగా అధికారం చేపట్టిన తర్వాత శ్రీనగర్‌లోజరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్నారని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రస్తావించారు. ఆనాడే జమ్ముకాశ్మీర్‌లోఎన్నికలు నిర్వహిస్తామని ప్రజలకు వాగ్దానంచేసారని అన్నట్లుగానే నాలుగు నెలలోపు జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికకలు జరిగి కొత్తప్రభుత్వం ఏర్పాటయిందని అన్నారు. దాని ఫలితంగానే తాను ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చానన్నారు. జమ్ముకాశ్మీర్ ఎన్నికల్లో అన్ని ప్రాంతాలప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారని ఎక్కడా రిగ్గింగ్ అధికారి దుర్వినియోగం జరిగినట్లు ఫిర్యాదులు లేవని పేర్కొన్నారు. అదే విధంగా జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదాను పునరుద్ధరిస్తానని ఇచ్చిన హామీని ప్రధాని త్వరలో నెరవేరుసానతరని నమ్ముతున్నానని అన్నారు. మళ్లీ భారత దేశంలోని ఒక రాష్ట్రంగాజమ్ముకాశ్మీర్ అవతరిస్తుందని అన్నారు. ప్రధానిమోడీ కృషివల్ల సరిహద్దుల్లో శాంతిభద్రతలు కొలిక్కి వచ్చాయని ఒమర్ అన్నారు. పర్యాటకపరంగా కూడా కాశ్మీర్ అభివృద్ధిచెందుతోందని తెలిపారు. శ్రీనగర్ లేహ్ రహదారిపై సోన్‌మార్గ్‌ప్రాంతంలో నిర్మితమైన జడ్‌మోడ్ సొరంగాన్ని నేడు ప్రధానిమోడీ ప్రారంభించడంపట్ల ఆనందం వ్యక్తంచేసారు. ఈ సొరంగం ప్రారంభంతో ఎగువ ప్రాంతాలప్రజలు ఇకపైమైదాన ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని ఏడాదిలో ఏసీజన్‌లోనైనా లడక్‌ను రహదారిమార్గంద్వారాచేరుకోడానికి వీలవుతుందని అన్నారు.


దీనివల్ల సోన్‌మార్గ్‌కు పర్యాటకుల రాకకూడా పెరుగుతుందన్నారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో జమ్ముకాశ్మీర్‌లో పర్యటించిన ప్రధానినరేంద్రమోడీ అక్కడిప్రజల అభివృద్ధికోసం పాటుపడతానని హామీ ఇచ్చారు. జమ్ముకాశ్మీర్‌ను మళ్లీ రాష్ట్రంగా మారుస్తామని అన్నారు. కాశ్మీర్ యువతచేతిలో రాళ్లను వదిలేసి విద్య అభివృద్ధివైపు వెళ్లాలని ఎదురు చూస్తున్నారని అన్నారు.

## ఉక్రెయిన్ బందీలుగా ఉత్తరకొరియా సైనికులు

**క్వీవ్, జనవరి 13:** ఉక్రెయిన్‌పై రష్యాచేస్తున్న యుద్ధంలో ఆదేశానికి మద్దతుగా ఉత్తరకొరియా సైనికులు కూడా వచ్చినసంగతి తెలిసిందే. రష్యా తరపున పోరాడుతున్న ఇద్దరు ఉత్తరకొరియా సైనికులను తాము అదుపులోకి తీసుకున్నామని అధనయక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు. రష్యాలో బందీగా ఉన్న తమ సైనికులను విడుదలచేస్తే ఉత్తరకొరియా సైనికులను వారి అదినేత కిమ్‌జాంగ్ ఉన్‌కు అప్పగిస్తామని అన్నారు. రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలో ఇద్దరు ఉత్తర కొరియా సైనికులను అదుపులోకి తీసుకు నానమని ఆదేశానికి చెందిన మరికొందరు సైనికులను పట్టుకోడానికి మాదళాలుప్రయత్ని స్తున్నాయని అన్నారు. రష్యా వద్ద బందీలుగా ఉన్న మా వాళ్లను విడుదలచేస్తేనే వీరిని ఉత్తం`కొరియాకు అప్పగిస్తామని జెలెన్‌స్కీ వెల్లడించారు. అందుకు సంబంధించిన విడియోను కూడా షేర్‌చేసారు. పట్టుబడిన సైనికులపై ఉక్రెయిన్‌భద్రతా సర్వీస్ ఎస్‌బియు అధికారులు మాట్లాడుతూ ఒక సైనికుడు దగ్గర ఎలాంటి ధృవపత్రంలేదని, మరో సైనికుడి దగ్గర రష్యా మిలిటరీ కార్డు ఉందన్నారు. రష్యాకు మద్దతుగా సుమారు 12 వేల మంది ఉత్తరకొరియా సైనికులు రంగంలోకి దిగారని ఉక్రెయిన్ ఆరోపించింది. మాస్కో ప్రకటన చేయలేదు. ఉత్తరకొరియా సైనికులు కూడా భారీగా చనిపోయినట్లు జెలెన్‌స్కీ ప్రకటించారు.

## రాజ్యసభలో నోట్ల కట్టలు నైతిక విలువలకు సవాల్

### ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్



**న్యూఢిల్లీ, జనవరి 13:** ఇటీవలి పార్లమెంటు సమావేశాల సందర్భంగా రాజ్యసభలో కరెన్సీ నోట్లకట్ట కనిపించడం కలకలం రేపిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ సభ్యుడు అభిషేక్ మను సంఘ్వీకి కేటాయించిన కుర్చీ వద్ద ఆ కరెన్సీ నోట్లను గుర్తించినట్లు రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఆ సమయంలో వెల్లడించారు. తాజాగా ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఇదే వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ.. ఆ డబ్బు తమదంటూ ఎవరూ ముందుకు రాకపోవడం తనను బాధించిందన్నారు. ఇది మన నైతిక విలువలకు సవాలు వంటిందని పేర్కొన్నారు. 'గత నెలలో రాజ్యసభలో ఓ సీటు వద్ద కరెన్సీ నోట్ల కట్ట లభ్యమైంది. అయితే, ఆ నగదు మాదేనంటూ ఎవరూ ముందుకు రాకపోవడం నన్ను ఎంతగానో బాధించింది. అవసరాల దృష్ట్యా తప్పనిసరి పరిస్థితుల్లో ఎవరైనా ఆ నోట్లు తీసుకెళ్తూ ఉండొచ్చు.

కానీ, ఈ విషయంలో ఎవరూ ముందుకురాలేదు. ఇది చాలా తీవ్రమైన అంశం. మన నైతిక విలువలకు సవాలువంటిది' అని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. రాజ్యసభలో అనేక యేళ్లపాటు నైతిక విలువల కమిటీ లేదని ధన్‌ఖడ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. 1990ల చివర్లో మాత్రమే రాజ్యసభలో తొలిసారి ఈ కమిటీ ఏర్పాటయ్యిందని తెలిపారు. 'రాజ్యసభ ఛైర్మన్‌గా ఒక విషయం మాత్రం చెప్పగలను. సభలో ఉన్నవారు గొప్ప అర్హతలు, అనుభవం కలిగి ఉన్నవారే. కానీ, సభ కార్యకలాపాల విషయానికి వస్తే.. వేరేవారి మార్గనిర్దేశంలో నడుచుకుంటారు' అని విచారం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సమావేశాల సమయంలో ధన్‌ఖన్ నోట్లకట్ట ప్రకటనతో సభలో దుమారం చెలరేగింది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ సమాధానం చెప్పాలంటూ బిజెపి ఎంపిలు డిమాండ్ చేశారు.

ధన్‌ఖడ్ ప్రకటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. దర్యాప్తు పూర్తికాకముందే సభ్యుడి పేరు బయటకు చెప్పడమేమిటని ప్రశ్నించారు. సభకు తాను నోట్ల కట్టను తీసుకురాలేదని సింఘ్వీ స్పష్టం చేశారు. తన సీటు వద్ద కరెన్సీ నోట్లు దొరకడం భద్రతా వైఫల్యమేనన్నారు. సభలో ప్రతి సీటు చుట్టూ గాజు గదినిగానీ, ముళ్లతో కూడిన ఇనుప కంచెను గానీ ఏర్పాటు చేయాలని సూచించారు.

# ఘనంగా మొదలైన శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి ఉత్సవాలు

## - 33 రోజులపాటు ఉత్సవాలు .. ఫిబ్రవరి 14న అన్న సమారాధన

**భీమవరం.... (ప్రభాతవార్త) :**
శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి 61వ జాతర మహోత్సవాలను ఈనెల 13వ తేదీ నుండి ఫిబ్రవరి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు నీరుల్లి కూరగాయ పండ్ల వర్తక సంఘం, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 13వ తేదీన మధ్యాహ్నం రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) చే అమ్మవారి గ్రామోత్సవము సాయంత్రం మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి ఉత్సవాలను ప్రారంభిస్తామని తెలిపారు. ఫిబ్రవరి 14న అన్న సమారాధన నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఏడాది సుమారు రూ 90 లక్షల వ్యయంతో ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం మొత్తం ప్రత్యేక లైటింగ్ సెట్టింగ్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ఏడాది మాదిరిగానే 24 పౌరాణిక నాటకాలు, 5 బుర్రకథలు, 9



హరికథలు, 14 సంగీత విభావరి, మ్యూజికల్ నైట్స్, 22 కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తున్నమని తెలిపారు. ఈ ఉత్సవాలలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేయనున్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# సంస్కృతి సంప్రదాయాల నెలవు సంక్రాంతి

## - సాంప్రదాయ దుస్తులతో రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు, కుటుంబ సమేతంగా ...

**పాలకొల్లు: ప్రభాత వార్త .:**
మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణతో పాటు భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లులో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంత్రి నిమ్మల రామానాయుడు మూడు రోజుల పాటు పెద్ద ఎత్తున నిర్వహించిన సంక్రాంతి సంబరాల ముగింపు వేడుకలు సోమవారం రాత్రి బి.ఆర్.యం.వి. పురపాలక సంఘం ఉన్నత పాఠశాల మైదానంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భోగిమంటలను మంత్రి రామానాయుడు తో పాటు ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, యిర్రింకి సూర్యారావు, ఉన్నమట్ల కబర్థి సంయుక్తంగా వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు.అన్ని స్టాల్స్ ను పరిశీలించి, సంక్రాంతి పిండి వంటలను రుచులు చూశారు. అనంతరం జరుగుతున్న ఎమ్మెల్యే కఫ్ వాలీబాల్ టోర్నమెంటు ఆటలను పరిశీలించి క్రీడాకారులతో మమేకమం ఆయ్యారు.రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు, ప్రశంసా పత్రాలు, ట్రోఫీలను మరియు నియోజక వర్గస్థాయిలో జరిగిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు మంత్రి రామానాయుడు, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణలు కలసి బహుమతులు ప్రధానం చేశారు. సినీగాయకుడు చేగొండి అనంత శ్రీరామ్, సినీ నిర్మాత వాకాడ అప్పారావు, సిఆడ్ సి ఎక్స్పోర్ట్ యిర్రింకి సూర్యారావు లను ధర్మారావు ఫౌండేషన్ తరపున ఘనంగా సన్మానించి శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ 2014 లో పాలకొల్లు శాసనసభ్యునిగా ఎన్నికైన నాటి నుండి 11 సంవత్సరాలుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకుంటున్నామంటే నియోజకవర్గ ప్రజలు అదర అభిమానాలు వలనే సాధ్యమైందన్నారు. వరసగా మూడు సార్లు గెలిపించి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రిగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. తెలుగింటి పెద్ద పండుగ సంక్రాంతి అని, సంవత్సరం మొట్ట మొదటిగా వచ్చే సంక్రాంతి అని, ఇది రైతన్నల పండుగ అన్నారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు,అచారాలు మనదేశ సంపదని గుర్తు చేసేదే ఈ సంక్రాంతి పండుగ అని మంత్రి పేర్కొన్నారు.దేశ, విదేశాల్లో ఉన్న మన తెలుగు వారందరూ తమ తమ గ్రామాలకు వచ్చి కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకునే గొప్ప పండుగని అన్నారు.రాష్ట్ర ప్రజలతో పాటు జిల్లా, పాలకొల్లు నియోజకవర్గ నియోజక వర్గ ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో చీకటి తొలగిపోయి విజయాలు సిద్ధించాలని కోరారు.రాష్ట్ర సమగ్రాభివృద్ధి అభివృద్ధికి,సంక్షేమ కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. రైతులంతా సుఖసంతోషాలతో సకాలంలో వర్షాలు కురవాలని ప్రకృతి సహకరించాలని దానికి భగవంతుడు





కరుణాకటాక్షం ఉండాలని కోరారు.విద్యార్థులు జరగబోయే పరీక్షలలో మంచి ఫలితాలను సాధించి,ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి,రాష్ట్రానికి మంచి సేవలు అందించాలన్నారు. భగవంతుని చల్లని దీవెనలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండి తద్వారా ప్రజలకు మంచి ప్రజా పరిపాలన అందాలన్నారు. భగవంతుని ఆశీస్సులతో మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజలకు అంతా మేలు జరుగుతుందని అన్నారు.మూడు సంవత్సరాల్లో దేశంలో ఎక్కడా లేని అమరావతి రాజధాని వరల్డ్ బ్యాంకు ఆర్థిక సహాయంతో దేశంలోనే నెంబరు 1 రాజధానిని కూటమి ప్రభుత్వం నిర్మాణం చేయబోతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పానికి మనమందరం సహకరించి బాసటగా నిలవాలని కోరారు.రానున్న రోజుల్లో అమరావతి రాజధానితో పాటు పోలవరం తదితర ప్రాజెక్టులను పూర్తి చేసి త్రాగు,సాగు నీటి కష్టాలు త్వరలో తీరుస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరను అందించి ధాన్యం కొన్న 48 గంటల్లో నగదు జమ చేసామన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి అమలు చేస్తూ,ప్రజలు తమకు అందించిన అఖండ విజయాన్ని బాధ్యతగా స్వీకరించి పేద ప్రజల సంక్షేమానికి,రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామని, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని, ఆయనకు తోడుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అయిదు ప్రధాన అంశాలపై చంద్రబాబు సంతకాలు చేశారని,వాటిని పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నామన్నారు. నిరుపేదలకు వివిధ రకాల సామాజిక పింఛన్లు పెంపు, సంవత్సరానికి మూడు గ్యాసు సిలిండర్లు ఉచితంగా అందించడం, ల్యాండు టైటిలింగు యాక్టు రద్దు, రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఒక హెక్టారుకు 16 వేలు 25 వేలు పెంచడం,అన్నా క్యాంటీన్లు పెట్టి నిరుపేదలకు 15 రూపాయలకే మూడు పూటలు భోజనం అందిస్తున్నామన్నారు. డియస్ సి ద్వారా 16,500 పోస్టులు వచ్చే విద్యా సంవత్సరం లోపుగా భర్తీ చేస్తామని అన్నారు.యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం త్వరలో కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేసినప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని తప్పనిసరిగా నెరవేరుస్తున్నామని, రానున్న కాలంలో యువతకు 20 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు.



# కలెక్టర్ బంగ్లాలో అంగరంగ వైభవంగా

## భోగి మంటలు, రంగవల్లులు, గంగిరెద్దుల ఆటలు.





భీమవరం జనవరి 23 ప్రభాతవార్త :సంక్రాంతిని పురస్కరించుకొని తొలి రోజు భోగి సందర్భంగా సోమవారం కలెక్టర్ బంగాళాలో భోగి మంటలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ వేడుకలలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి,ఆయన కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బంగళా మొత్తం రకరకాల విద్యుత్ బల్బులతో అలంకరించి, రంగవల్లులను శోభాయమానంగా తీర్చిదిద్దారు. భోగి మంటలు కనువిందు చేయగా, గంగారెద్దులు సందడి చేశాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అన్ని ప్రాంతాల వారు జరుపుకొనే పెద్ద పండుగ సంక్రాంతి అని, ప్రతి ఒక్కరు బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సవాల మధ్య సంక్రాంతిని జరుపుకుంటారన్నారు. పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ ప్రతి ఇంటి ముందు భోగి మంటలు, రంగవల్లుల శోభతో దివ్యత్వం, కళా నైపుణ్యం గోచరిస్తాయన్నారు. స్నానం, దానం, పితృతర్పణం, దేవతలను పూజించడం వంటివి సంక్రాంతి పండుగలో భాగం అన్నారు. సంక్రాంతి పండుగతో జిల్లాలోని ప్రతి ఇంటిలో సిరులు వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీమ్ అస్మి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## టీ నర్సాపురం ప్రధాన రహదారి అభివృద్ధి పనుల ప్రారంభించడం పట్ల హర్షం

**లింగంపాలెం జనవరి 13 ప్రభాతవార్త...:** చేసిన చేసిన టి నరసాపురం ప్రధాన రహదారి అభివృద్ధి పనులు ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన టీ నర్సాపురం గ్రామస్తులు చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా, జనసేన నాయకులు పాలేటి సత్తిబాబు వాహనదారుల పాలిట నరకప్రాయంగా మారిన చింతలపూడి టి నరసాపురం ప్రధాన రహదారి అభివృద్ధి పనులను ప్రారంభించిన సందర్భంగా ప్రత్యేకంగా కృషిచేసిన చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ గారిని భోగి పండుగ రోజున సోమవారం నాడు చింతలపూడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టి నరసాపురం గ్రామస్తులు ఆయన్ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శాలువాతో సత్కరించి పూల మొక్కను బహుకరించారు,భోగి శుభాకాంక్షలు తెలిపారు. సమస్యల పట్ల స్పందించే ప్రజా ప్రతినిధి అని ఎమ్మెల్యే గారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా టీ నర్సాపురానికి చెందిన సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ గుంతల మయంగా మారిన చింతలపూడి టీ నర్సాపురం ప్రధాన రహదారి అభివృద్ధి చేయాలని టీ నర్సాపురం మండల ప్రజల ప్రధాన సమస్య పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన పలు వేదికల ద్వారా చింతలపూడి గౌరవ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ గారిని కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకు వెళ్ళామని ఎమ్మెల్యే గారు కూడా ప్రత్యేక దృష్టి పెట్టి టీ నర్సాపురం రోడ్డు అభివృద్ధికి నిధుల మంజూరు చేయించడంతోపాటు అభివృద్ధి పనులను ప్రారంభించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి



టీ నర్సాపురం మండలం ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. అలాగే ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి గారికి కూడా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. రోడ్డు అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయని నాణ్యత విషయంలో కూడా రోడ్లు భవనముల శాఖ (R&B) అధికారుల పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని కోరారు. వీలైనంత త్వరగా రోడ్డును డబల్ రోడ్డుగా అభివృద్ధి చేయడంతో పాటు పలుచోట్ల ప్రమాదకర మలుపులను కూడా తగ్గించాలని కోరారు. అలాగే చింతలపూడి టి నరసాపురం రోడ్డులో గుర్రాజు కుంట వద్ద చింతలపూడి మున్సిపాలిటీ వారు వేస్తున్న చెత్త డంపింగ్ నిలిపివేసి కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని కూడా ఎమ్మెల్యే గారిని కోరినట్లు ఆయన తెలిపారు త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీ నర్సాపురం మండలం జనసేన నాయకులు పాలేటి సత్తిబాబు కార్యక్రమం సమన్వయకర్త సయ్యద్ గుమ్ షావలి తదితరులు పాల్గొన్నారు.

## వరిగెడులో గోకులం షెడ్డులను ప్రారంభించిన ఎమ్మెల్యే.

**అత్తిలి - జనవరి 12 ( ప్రభాత వార్త ):**
తణుకు నియోజకవర్గంలో తణుకు మండలం మండపాక ,అత్తిలి మండలం వరిగేడు గ్రామంలో గోకులం షెడ్లను తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ.జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు సంబంధించి పశువుల షెడ్లు 4 పశువులు షెడ్డు నిర్మాణానికి1,85,000, 6 పశువులు షెడ్డు నిర్మాణానికి 2,40,000 వేల రూపాయలు నిధులు కేటాయించినట్లు తెలిపారు. తణుకు నియోజకవర్గంలో 112 పశువుల షెడ్లు మంజూరు అయ్యి వాటి నిర్మాణాలు అన్నీ పూర్తి చేసుకుని ప్రారంభోత్సవం చేశారు. దీనివల్ల రైతులందరూ ఆనందంగా ఉన్నారని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన ఆదేశాల మేరకు షెడ్లన్నీ నిర్మాణాలు పూర్తి చేసుకొని సంక్రాంతి పండుగకు ప్రారంభోత్సవం చేయాలని ఆదేశించారన్నారు. వరిగేడు, మండపాక , రేలంగి గ్రామంలో నాలుగు పశువుల ఉన్న షెడ్లకు 10 శాతం కంట్రిబ్యూషన్ ఉంటుందని మిగిలినది ఖర్చు అంత ప్రభుత్వం బరాయిస్తుందని



అన్నారు.ఎన్ఆర్జిఎస్ పథకం ద్వారా గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పని దినాలు పెంచే విధంగా వివిధ దశలలో ఉపయోగించుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రభుత్వ సిబ్బంది మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణరావు , అడ్డాల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు రైతులు పాల్గొన్నారు.

# మహిళల విభాగంలో సిద్దిపేట జిల్లా, పురుషుల విభాగంలో విశాఖపట్నం జిల్లా జట్లు ప్రథమం

## - మంత్రి రామానాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మెల్యే కప్ సౌత్ స్టేట్ లెవెల్ వాలీబాల్ పోటీ ఫలితాలు

## - "ఘనంగా ముగిసిన సంక్రాంతి సంబరాలు.

**పాలకొల్లు: ప్రభాత వార్త .:**
పాలకొల్లులో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు నిర్వహించిన ఎమ్మెల్యే కప్ సౌత్ స్టేట్ లెవెల్ వాలీబాల్ పోటీల్లో ప్రథమంగా మహిళల విభాగంలో సిద్దిపేట జిల్లా జట్టు, పురుషుల విభాగంలో విశాఖపట్నం జిల్లా జట్టు లు నిలిచి షీల్డ్ ను, నగదు బహుమతి, ప్రశంసా పత్రాలను క్రీడాకారులు అందుకున్నారు.సంక్రాంతి సంబరాల్లో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు మూడు రోజులపాటు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో భాగంగా సౌత్ స్టేట్ లెవెల్ వాలీబాల్ పోటీలను ప్రముఖ ఆడిటర్ దివంగత కలిదిండి రామరాజు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు సోమవారం రాత్రి జరిగిన ముగింపు సభలో రామానాయుడు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, సినీ గాయకుడు చేగొండి అనంత శ్రీరామ్, సినీ నటుడు ప్రదీప్, సినీ నిర్మాత వాకాడ అప్పారావు తదితరులు అందజేశారు . మహిళల విభాగంలో ద్వితీయ స్థానంలో ఎన్.బి.పి ట్రస్ట్ విజయవాడ జట్టు, తృతీయ స్థానమును విశాఖ జిల్లా జట్టు, నాలుగోవ స్థానమును కడప స్పోర్ట్స్ జిల్లా జట్టు, ఐదో స్థానమును నిజామాబాద్ జిల్లా జట్టులో కైవసం చేసుకొని బహుమతులు అందుకున్నారు. పురుషుల విభాగంలో ద్వితీయ స్థానమున ప్రకాశం జిల్లా జట్టు, తృతీయ స్థానమును పశ్చిమగోదావరి జిల్లా జట్టు, నాలుగో స్థానమును



పాలకొల్లు జరిగిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ను ఘనంగా సత్కరించిన మంత్రి నిమ్మల రామానాయుడు.

విజయవాడ జిల్లా జట్లు కైవసం చేసుకుని క్రీడాకారులు బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు క్రీడలకు పెద్దపీట వేస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు లతో పాటు






అనేక ప్రాజెక్టులు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వ సంకల్పమన్నారు. రానున్న ఐదేళ్ల కాలంలో యువతకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలతో పాటు ఉపాధి అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రధాని మోదీ సహకారంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు. ప్రజా ప్రభుత్వమైన కాటమీ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు.

# శివాలయాలలో ప్రత్యేక అర్చనలు

**అత్తిలి - జనవరి 13 ( ప్రభాత వార్త ):**
పరమ శివుని జన్మ నక్షత్రం ఆరుద్ర నక్షత్రం , పౌర్ణమి , సోమవారం ఒకే రోజు రావటంతో శైవాలయాలు భక్తులతో పోటెత్తాయి . అత్తిలి లో ప్రసిద్ధి చెందిన ఉమాసిద్దేశ్వర స్వామి వారి ఆలయంలో తెల్లవారుఝామునే స్వామి వారికీ మహాన్యాస పూర్వక ఏక వార రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు ఐలూరి రాజశేఖర శర్మ , సిద్దేశ్వర శర్మ ఆధ్వర్యంలో అర్చనలు జరిపారు .







నరసాపురం ఆది కేశవ ఎంబర్ మన్నారు స్వామి వారి ఆలయంలో సోమవారం రాత్రి జరిగిన గోదాదేవి కళ్యాణం. ప్రభాత వార్త నరసాపురం



నర్సాపురం లో వాసవి క్లబ్ తరుపున సంక్రాతి సంబరాలు ఘనంగా జరిగాయి. అప్పన ప్లాజా వద్ద భోగి మంటలు, గాలిపతాలు, భోగిపళ్ళు, మరియు వాసవి క్లబ్ మెంబెర్ శ్రీ గాదె ప్రకాశరావు గారి పుట్టినరోజు సందర్భంగా 100మంది పేద వారికి వస్త్రాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో ప్రెసిడెంట్ నూలి శ్రీనివాస్, సెక్రటరీ %ని%. బాబ్జి, ట్రెజరర్ %ని%. బాలకృష్ణ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ప్రభాతవార్త.. నర్సాపురం

# ఏలూరుపాడులో అల్లూరి సీతారామరాజు ట్రస్ట్ (క్షత్రియ) సంక్రాంతి సంబరాలు

**కాళ్ల జనవరి 13(ప్రభాతవార్త) :** అల్లూరి సీతారామరాజు ట్రస్ట్ (క్షత్రియ) ఆధ్వర్యంలో 17 సంవత్సరాల నుండి సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయమని ఏపీ ఐసీసీ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు (రాంబాబు) అన్నారు. మండలంలోని ఏలూరుపాడు లో అల్లూరి సీతారామరాజు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు నిర్వహించడం ద్వారా దూర ప్రాంతాల నుండి బంధువులంతా ఒకే చోట కలుసుకోవడం ఆనందించడం జరుగుతుందన్నారు. 17 సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వహణ కమిటీ ని ప్రత్యేకంగా అభినందించారు. వ్యవసాయ రంగంతో పాటు ప్రతి ఒక్కరూ పారిశ్రామిక రంగంలో కూడా అభివృద్ధి సాధిస్తే ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎవరైనా పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలు సింధు, హరిప్రియ, జైత్ర లకు బహుమతులు అందజేశారు. ఏడు సంవత్సరాల చిన్నారి ఆదివర్మ ఆద్య వర్మ



విన్యాసం, విజయ, సింధు, సుజాతల ఆదిశక్తి అవతార్, చిన్నారులు, మహిళలు, పెద్దలు, యువకులు, యువతులు ప్రదర్శించిన ప్రదర్శనలు అందర్నీఆకట్టుకున్నాయి.

## "సంక్రాంతి సంబరాలు" షూటింగ్ కెమెరా స్విచ్ ఆన్ చేసిన ఎమ్మెల్యే పితాని

**పెనుమంట్ర, జనవరి-13, ప్రభాతవార్త:**
ఆచంట మండలం వల్లూరు గ్రామం మట్టపర్తి పాలెంలో సలనా ప్రొడక్షన్స్ వారి "సంక్రాంతి సంబరాలు" షూటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు పితాని సత్యనారాయణ హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని కెమెరా స్విచ్ ఆన్ చేశారు. సంక్రాంతి సంబరాలు షూటింగ్ కార్యక్రమానికి దర్శకత్వం వహిస్తున్న పవన్ బోళ్ళ రోలింగ్ చెప్పగా సలనా ప్రొడక్షన్స్ నిర్మాతగా వ్యవహరిస్తున్న సిద్ధార్థ ప్రగతి సంస్థల చైర్మన్ డాక్టర్ నాగయ్య యాక్షన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు,,టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు గొడవర్తి శ్రీరాములు, టిడిపి ఆచంట మండల అధ్యక్షులు కేతా మీరయ్య, టిడిపి గ్రామ



అధ్యక్షులు దేవళ్ళ రమేష్, చిలుకూరి సీతారాం మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పిపిపి విధానంలో రాష్ట్రంలో 9 వైద్య కళాశాలల్లో రక్షణ చర్యలకు ప్రతిపాదనలు

## సేఫ్ క్లోజ్ వ్యయం రూ.100 కోట్లు, పిపిపి ముసాయిదా బాధ్యతలు ఆర్థిక శాఖకు అప్పగింత

**విజయవాడ,జనవరి 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తొమ్మిది కొత్త వైద్య కళాశాలల నిర్మాణాలు దెబ్బతినకుండా సేఫ్ క్లోజర్ క్రింద ముందస్తు జాగ్రత్తలు తీసుకునేందుకు రూ.100 కోట్ల వరకు వ్యయం కానుంది. ఆయా కళాశాలల భవనాల్లో వినియోగించిన ఇనుము,చెక్క,ఇతర వస్తువుల పరిరక్షణకు ఇతర అవసరాలకు కలిపి అంత ఖర్చవుతుందని ఇంజనీర్లు ప్రతిపాదనలు చేశారు. సేఫ్ క్లోజర్ జాబితాలో మార్కాపురం,మదనపల్లె,పులివెందుల,ఆదోని,అవ ఎలాపురం,బాపట్ల,పెనుకొండ,నర్సీపట్నం,పాలకొల్లు కళాశాలలు ఉన్నాయి. అందులో పార్వతీపురం కళాశాల ఉన్నా,ఇక్కడ నిర్మాణాలు చేపట్టలేదు. తొమ్మిది కళాశాలల నిర్మాణ పనులకు ఇప్పటి వరకు సుమారు రూ.వెయ్యి కోట్ల వరకు ఖర్చు పెట్టారు. గత ప్రభుత్వం ఎటువంటి ముందు చూపు ప్రణాళిక లేకుండా ఈ కళాశాలల నిర్మాణం చేపట్టిందని సాక్షాత్తు సీఎం చంద్రబాబు ఇటీవల విమర్శించారు. రెండు దశల్లో ప్రారంభం కావాల్సిన ఈ కళాశాలలకు సంబంధించి పూర్తి స్థాయిలో నియామకాలు చేపట్టలేదనేది కూటమి ప్రభుత్వ ఆరోపణ. బిల్లుల చెల్లింపులు చేయకపోవడంతో పనులు అర్థాంతరంగా నిలిచాయి. దీంతో ప్రస్తుత కూటమి ప్రభుత్వం పీపీపీ విధానంలో వాటిని నడపాలని నిర్ణయించింది. ఈ విధానంలో ఎంపిక చేసిన సంస్థలకు కళాశాలలను అప్పగించేంత వరకు,నిర్మాణాలు పాడవకుండా ఏమేం పనులు చేపట్టాలో నిర్ణయించేందుకు ఇరిగేషన్,ఆర్ అండ్ బి,పరిశ్రమల శాఖల ఇంజనీర్లతో ఓ కమిటీని నియమించనున్నారు. ఈ ఉత్తర్వులు త్వరలో వెలువడనున్నాయి. కమిటీ ప్రతినిధులు ఆయా నిర్మాణాలను పరిశీలించిన తర్వాత సేఫ్ క్లోజర్ టెండర్ల ప్రక్రియ ప్రారంభమవుతుందిగత ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం 2024-25 విద్యా సంవత్సరం నుండి ప్రారంభించాలనుకున్న వైద్య కళాశాలల్లో ప్రథమ సంవత్సరం తరగతుల నిర్వహణకు తగ్గట్లు ల్యాబ్‌లు,తరగతి గదులు,హాస్టళ్ళ నిర్మాణాలు పూర్తయ్యాయి. 2025-26 నుండి ప్రారంభించాలనుకున్న వాటిల్లో మాత్రం ప్రాథమిక దశలోనే ఉన్నాయి.వీటి నిర్వహణ భాధ్యతలను పీపీపీ విధానంలో ఎంపిక చేసిన సంస్థలకు అప ్పగిస్తారు. దీనికి సంబంధించిన ముసాయిదా తయారీ భాధ్యతలను ప్రభుత్వం ఆర్థిక శాఖకు అప్పగించింది. ఈ పనులు యుద్ధప్రాతిపదికన జరిగితే...ఆయా కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభమయ్యే వీలుంటుంది. ఈ ఏడాది సెప్టెంబరు,అక్టోబరులో వాటిల్లో తరగతుల నిర్వహణకు అనుమతి కోరుతూ జాతీయ వైద్య కమీషన్‌కు ధరఖాస్తు చేయాలి. ఆలోగా వైద్యుల నియామకాలు,ప్రథమ సంవత్సరం తరగతుల నిర్వహణకు తగ్గట్లు నిర్మాణాలను సిద్ధం చేయాలి. పీపీపీ విధానంలో సంస్థల నుండి వచ్చే స్పందనను అనుసరించి కళాశాలల్లో ఒకేసారి తరగతులు ప్రారంభమవుతాయా?లేదా?అన్న తేలనుంది. పిడురాళ్ళ వైద్య కళాశాలల నిర్మాణం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో కొనసాగుతోంది. ఇక్కడి తరగతులు 2026-27లోనే ప్రారంభం కానున్నాయి.

# తెలుగువారి అతి పెద్ద పండుగ సంక్రాంతి

## సంక్రాంతి సంబరాల్లో సమాచార మంత్రి కొలుసు పార్థసారధి



గంగిరెద్దుల విన్యాసం తిలకిస్తున్న మంత్రి కొలుసు

**విజయవాడ.జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు వారి పెద్ద పండుగైన సంక్రాంతిని రాష్ట్ర గృహనిర్మాణ ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి గారు కమలా లక్ష్మి దంపతులు రంగ రంగ వైభవంగా విజయవాడలోని వారి స్వగృహము నందు నిర్వహించారు తొలుత పార్థసారధి దంపతులు భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. గంగిరెద్దుల భస్వన్న విన్యాసాలు తిలకించి అవి ఇచ్చే గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం కమలా లక్ష్మి గాలి పాతంగులను గాలిలోకి వదిలి రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగింటి పెద్ద పండుగ సంక్రాంతి అన్నారు.ప్రతి ఏటా మొట్ట మొదటిగా వచ్చే పండుగ సంక్రాంతి అని, ఇది రైతుల పండుగ అన్నారు. సాంప్రదాయాలు, అచారాలు మనదేశ సంపదని వాటిని గుర్తు చేసేదే ఈ పండుగ అని మంత్రి పేర్కొన్నారు. సూర్య భగవానుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో చీకటి తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. సూర్య భగవానుడు ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు అమలుకు ప్రజలు సహకరించాలన్నారు. రైతులంతా సుఖ సంతోషాలతో ఉండాలంటే సకాలంకో వర్షాలు కురవాలి ప్రకృతి సహకరించాలని దానికి ఆ సూర్య భగవానుడి కరుణా కటాక్షం ఉండాలని అన్నారు సూర్య భగవానుడి ఆశీస్సులతో ప్రకృతి వైపరీత్యాలు తొలగి ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలన్నారు. భగవంతుని చల్లని దీవెనలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండి తద్వారా ప్రజలకు మంచి పరిపాలన అందాలన్నారు. సంక్రాంతి సందర్భంగా దేవుళ్ళ అందరి ఆశీస్సులతో మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు అంతా మేలు జరుగుతుందన్నారు. నూజివీడు నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నమన్నారు.. రానున్న 3 సంవత్సరాల్లో అమరావతిలో దేశంలో ఎక్కడా లేని రాజధాని నిర్మించబోతున్న కూటమి ప్రభుత్వం వరల్డ్ బ్యాంక్ ఆర్థిక సహాయంతో దేశంలోనే నెంబరు 1 రాజధానిని నిర్మించబోతున్న కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి మన నారా చంద్రబాబు నాయుడు సంకల్పానికి మనమందరం సహకరించాలని కోరారు రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమం కోసం రోజుకి 14 గంటలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. భావి తరాల అభివృద్దే అజెండాగా పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ప్రపంచ దేశాలన్నీ పర్యటించి సాంకేతికను నూతన విధానాలన్ని జోడించి రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి మన చంద్రబాబు అన్నారు త్వరలో చింతలపూడి ప్రాజెక్టును పూర్తి చేసి నియోజకవర్గ ప్రజల త్రాగు సాగు నీటి కష్టాలు త్వరలో తీరుస్తున్న ప్రభుత్వం మాది అన్నారు అలాగే గొప్ప విజన్ ఉన్న యువనాయకుడు మన నారా లోకేష్ బాబు అన్నారు ఎంతో అనుభవం చిత్త శుద్ది ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి అన్నారు. రైతుల నుండి ధాన్యం కొన్న 48 గంటల్లో నగదు జమ చేస్తున్న ప్రభుత్వం మాది మంత్రి 20 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నూజివీడు నియోజకవర్గంలో రూ,20 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో పూర్తి చేస్తామన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్న ప్రభుత్వము కూటమి ప్రభుత్వం ప్రజలు తమకు అందించిన అఖండ విజయాన్ని బాధ్యతగా స్వీకరించి పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు.

# ప్రభుత్వరంగ బ్యాంకులకు 15న సెలవు!

**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వరంగ బ్యాంకులకు సంక్రాంతి సెలవుల విషయంలో ఏపీ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకు ఉద్యోగులకు మరో రోజు అదనంగా సెలవు పొడిగించింది. ఈ నెల 15న బ్యాంకు పనిచేయవలసి ఉంది.అయితే ఆరోజు అంటే కనుమ పండుగను దృష్టిలో ఉంచుకుని శెలవును ఇచ్చింది.బ్యాంకు పొడిగించిన శెలవు రీత్యా ఈ నెల 16న తిరిగి తెరుచుకుంటాయి.ఈ మేరకు సోమవారం ఏపీ చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. 2025 ప్రభుత్వ సెలవుల్లో ఏపీ ప్రభుత్వరంగ బ్యాంకులకు జనవరి 14న మాత్రమే సంక్రాంతి సెలవుగా ప్రకటించారు. కనుమ రోజు (బుధవారం) బ్యాంకులు యథావిధిగా పనిచేయాలి. దీంతో ఏపీ ప్రభుత్వం యునైటెడ్ ఫోరం ఫర్ బ్యాంక్ యూనియన్స్, ఏపీ స్టేట్ యూనియన్ ఎల్లుండి కనుమ నాడు కూడా సెలవు ప్రకటించాలని విన్నవించాయి. యూనియన్ల అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన ఏపీ ప్రభుత్వం... బ్యాంకులకు అదనంగా మరో రోజు కూడా సెలవును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.



## సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ ఈతల పోటీల్లో జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ విజయభేరి

**జగ్గయ్యపేట, జనవరి 13, ప్రభాతవార్త :** కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం కెనాల్ వద్ద సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ ఈతల పోటీల్లో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ విజయభేరీ మోగించారు. పలు విభాగాల్లో జరిగిన పోటీల్లో ఆరుగురు మహిళలు, నలుగురు పురుషులు పాల్గొని పతకాలు కొల్లగొట్టారు. కోచ్ పి పాండురంగారావు సోమవారం తెలిపిన వివరాల ప్రకారం 1 కిలోమీటర్, 400ల మీటర్లు, 100 మీటర్ల ఈతల పోటీలను రెండు కేటగిరులుగా నిర్వహించారు. ఏపి రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, కొత్తపేట ఎంఎల్ఏ బండారు సత్యానందరావు ప్రారంభించారు. పోటీల్లో కాస్తల ఏసుమణి, పొట్టాబత్తిన లక్ష్మి, తుమ్మడపు నాగమణి, ఏనుగుల సీతరావమ్మ, ఏ రమేష్, యండ్రాతి రామారావు విజేతలుగా నిలిచారు. స్విమ్మర్లు మోహనరావు, కూరపాటి సరిత కూడా పాల్గొన్నారు. విజేతలను పలువురు ప్రముఖులు అభినందించారు.

# తెలుగు ప్రజలకు మంత్రి సుభాష్ సంక్రాంతి శుభాకాంక్షలు

**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు, దేశ విదేశాల్లో ఉన్న తెలుగుజాతి ప్రజలందరికీ రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మహా సంక్రాంతి పర్వదినాన ప్రజలందరి మనోవాంఛలు నెరవేరాలని, వారి కుటుంబాల్లో భోగ భాగ్యాలు, సిరి సంపదలు, ఎల్లలు లేని ఆనందం నింపాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నానని అన్నారు. తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని, ఈ పండుగ శుభవేళ రాష్ట్ర ప్రజలందరు, రామచంద్రపురం నియోజవర్గం లోని ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలుతో నిండి పోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ మంత్రి సుభాష్ గారు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రంలోత్వరలోనే నూతన రేషన్ కార్డులు అందుబాటులోకి!

**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో త్వరలోనే నూతన రేషన్ కార్డులు అందుబాటులోకి రానున్నాయి. నూతనంగా పెళ్ళయిన దంపతులకు కొత్త కార్డులు జారీ చేయనున్నారు. దీనికితోడు , పేర్ల మార్పు చేర్పులకు అవకాశం కల్పిస్తూ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు రాజకీయ పార్టీల రంగులతో ఇచ్చిన రేషన్ కార్డులు ఇక ఉండవని ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. ఇప్పుడు నూతన కార్డులు విభిన్నంగా అందించేందుకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహార్ సన్నాహాలు ప్రారంభించారు. ఆరునెలల పాలనా కాలంలో క్రమంగా అధికార యంత్రాంగాన్ని గాడిన పెడుతూ వస్తున్న కూటమి ప్రభుత్వం.. క్రమంగా ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వస్తోంది. అందులో భాగంగా పౌర సరఫరాల శాఖలోని అవినీతిపై పెద్ద ఎత్తున దాడులు చేస్తూ.. అక్రమార్కుల ఆట కట్టించింది. ఇక ఇప్పుడు.. నూతన లబ్ధిదారుల ఎంపిక, వారికి జారీ చేయనున్న కార్డుల విషయమై కీలక నిర్ణయం తీసుకుంది. గత కొన్ని నెలలుగా రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ ఆగిపోగా.. అనేక మంది లబ్దిదారులకు కార్డులు జారీ కాలేదు. అలాంటి వారందరికీ ఇప్పుడు.. సరికొత్త కార్డులు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. కొత్తగా పెళ్లైన దంపతులకు, రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్ల మార్పులు, చేర్పులకూ అవకాశం కల్పించనున్నారు. ఇందు కోసం.. ప్రత్యేకంగా.. ఆన్ లైన్ పోర్టల్ ప్రారంభించనున్నారు. అందుబాటులోని సాంకేతికతను వినియోగించుకుని.. ఇకపై రేషన్ కార్డుల్ని క్రెడిట్ కార్డుల తరహాలో క్యూఆర్ కోడ్ లతో జారీ చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే.. సన్నాహాలు కూడా పూర్తయ్యాయి. ఈ నెల చివర్లో కానీ, వచ్చే నెల ప్రారంభంలో కానీ.. రాష్ట్ర వ్యాప్తంగా కార్డుల్ని జారీ ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ ప్రకటించారు. కొత్త కార్డులపై క్యూఆర్ కోడ్ ఉండనుండగా.. అందులో కుటుంబ సభ్యులకు సంబంధించిన వివరాలు ఉండనున్నాయి. రేషన్ పంపిణీ సమయంలో ఆ కోడ్ ను స్కాన్ చేస్తే పూర్తి వివరాలు తెలిసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. ఈ ప్రతిపాదనకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపితే.. వెంటనే కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించనున్నారు. ప్రస్తుతం.. అధికార యంత్రాగం, ప్రభుత్వం వివిధ పనుల్లో బిజీబిజీగా గడుపుతోంది. తీరికలేని హడావిడిలో ఉండడంతోనే.. కార్డుల ఆమోదం, జారీ ప్రక్రియ ఆలస్యం అవుతుందని అధికారులు చెబుతున్నారు. గత ప్రభుత్వం హయంలో కొత్తగా పెళ్లైన వాళ్లకు వెనువెంటనే రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించారు. ఆ విధానం అమలు కాలేదు,.ఆరునెలలకు ఓ సారి మాత్రమే కొత్త కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. దాంతో.. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా మంజూరు చేయాల్సిన కొత్త కార్డులు చాలానే మిగిలిపోయాయి. ఈసారి వాటిని జారీ చేయడంతో పాటు వెనువెంటనే నూతన దంపతులకు కార్డులు మంజూరు చేసే అవకాశాన్ని కల్పించనున్నట్లు సమాచారం. రాష్ట్రంలోని రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు తప్పుల తడకగా మారాయి. దాంతో.. అనేక పథకాల లబ్ధిదారులు నష్టపోతున్నారు. పేర్లు తేడాగా ఉంటున్న కారణంగా చాలా పథకాలకు అనుసంధానించేందుకు వీలు కావడం లేదు. పైగా..ఆన్ లైన్ విధానాన్ని సైతం ఆపేయడంతో.. ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి. ఈ సమస్యలన్నింటినీ ఈ సారి నూతన కార్డుల జారీ సమయంలో పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1.48 కోట్ల రేషన్ కార్డులు ఉండగా.. 3.36 లక్షల రేషన్ కార్డు సమస్యలు పెండింగ్ లో ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. వీటిలో.. 70 వేలకు పైగా నూతన దంపతుల నుంచి అందిన దరఖాస్తులుగా చెబుతున్నారు. కార్డుల్లో విభజన కోసం 46 వేలకు పైగా, కొత్త సభ్యుల చేరికలకు 2 లక్షల 13 వేలు, సభ్యులను తొలగించేందుకు 36 వేలు, అడ్రస్ మార్పుల కోసం 9 వేలకు పైగా దరఖాస్తులు అందగా.. రేషన్ కార్డుల్ని సరెండర్ చేసేందుకు 685 మంది సిద్ధంగా ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇలా.. అన్ని రకాలుగా చూస్తే మరో 2 లక్షల రేషన్ కార్డులు ఇవ్వాల్సి వస్తుందని అధికారుల అంచనా. దాంతో.. రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.50 కోట్లకు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# అమరావతిలోని స్పోర్ట్స్ సిటీలో త్వరలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం

**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలోని స్పోర్ట్స్ సిటీలో త్వరలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం రానుందని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఛైర్మన్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రకటించారు. మంత్రి లోకేశ్ సహకారంతో ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ సీజన్3 పోటీలను మంగళగిరిలోని ఆంధ్రా క్రికెట్ స్టేడియంలో ఆదివారం శివనాథ్ ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ ఏసీఏ తరఫున త్వరలో ఏపీఎల్ టోర్నమెంట్ నిర్వహిస్తామన్నారు. నెలాఖరులో విజయనగరంలో క్రికెట్ అకాడమీని ప్రారంభించనున్నట్లు తెలిపారు. రూ.50 కోట్లతో విశాఖపట్నం స్టేడియంలో ఆధునికీకరణ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. మంత్రి లోకేశ్ పుట్టినరోజును సందర్భంగా. ఎన్టీఆర్ జిల్లాలోని 147 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎనిమిది రకాల క్రీడా పరికరాలు పంపిణీ చేస్తామన్నారు.

# కిషన్‌రెడ్డి నివాసంలో సంక్రాంతి వేడుకలు



**హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సం క్రాంతి సంబరాలుఅంబరాన్ని అంటుతున్నాయి.కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి నివాసంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిం చారు. దేశ రాజధాని ఢిల్లీలోని కేంద్ర మం త్రి నివాసంలో సోమ వారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోపాటు పలువురు కేంద్ర మంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యా రు.కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, మెగాస్టార్ చిరంజీవి, ఎంపిలుడా.లక్ష్మణ్, అనురాగ్ ఠాకూర్, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్‌రావు, గోడెం నగేష్, బాలశౌరి, కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, డి.కె.అరుణ సహా పలువురు తెలంగాణ బిజెపి నేతలు సైతం వేడుకలో పాల్గొన్నారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యా నా గవర్నర్ బండారుదత్తాత్రేయలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడి, >> లోకసభ స్పీకర్ ఓం బిర్లా, మెగాస్టార్ చిరంజీవి, పివి సింధు, డా.నాగేశ్వర్‌రావులు జ్యోతిని ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ంంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, జ్యోతిరాధిత్య సింధియా, మనోహర్ లాల్ కట్టర్, పెమ్మసాని చంద్రశేఖర్, సతీశ్ చంద్రదూబే, శ్రీనివాస్‌వర్మ హాజరయ్యారు. మరోవైపు పలువురు ఎంపిలు, పారిశ్రామికవేత్తలు, బిజెపి సీనియర్ నేతలు కిషన్‌రెడ్డి నివాసానికి భారీగా చేరుకున్నారు. కేంద్రమంత్రి నివాసానికి చేరుకున్న ప్రధానిమోడీ కిషన్‌రెడ్డి, చిరంజీవి, పెమ్మసాని చంద్రశేఖర్ సాదర స్వాగతం పలికారు. సంక్రాంతి వేడుకల నేపథ్యంలో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా కిషన్ రెడ్డి ఇంటిని ముస్తాబు చేశారు. అతిథులకు తెలుగు వంటలను సైతం రుచి చూపించేలా పలు వంటకాలను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడికి శ్రీవెంకటేశ్వరస్వామి ప్రతిమను కిషన్‌రెడ్డి అందించారు. అదేవిధంగా సంస్కృతిక కార్యక్రమాలను మోడి వీక్షించారు. గాయని సునీత పాటలతో అలరించారు.

**ఫోటోలను పంచుకున్న ప్రధాని మోడీ**

ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఇంటి వద్ద సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న ఫోటోలను ప్రధాని మోడి ట్విట్టర్‌లో పంచుకున్నారు. దేశ వ్యాప్తంగా సంక్రాంతి, పొంగల్‌ను ప్రజలు సంతోషంగా జరుపుకుంటున్నారని అన్నారు. ఈ పండగ భారతీయ వ్యవసాయ సంస్కృతిని ప్రతిభింబిస్తుందని పేర్కొన్నారు. ఈ శుభ సందర్భంగా ప్రజలు ఆనందంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు ఆకాంక్షించారు.

# కాశ్మీర్‌కు కొత్త నగ

## సోనామార్గ్ టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ

**శ్రీనగర్, జనవరి 13:** రాష్ట్రంలోని గాందర్ బల్ జిల్లాలో నిర్మించిన జడ్‌మోడ్ సొరం గాన్ని ప్రధాని నరేంద్రమోడీ సోమవారం ప్రారంభించారు. తర్వాత టన్నెల్‌లోపలికి వెళ్లి పరిశీలించారు. జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ లేహ్ జాతీయ రహదారిపై సోన్‌మార్గ్ ప్రాంతం లో రూ.2700 కోట్లతో దీన్ని నిర్మించారు. కొండచరియలు, మంచుకారణంగా రాకపోకలకు సమస్యగా మారడంతో ఇక్కడ టన్నెల్‌ప్రాజెక్టుచేపట్టారు. ఇది సముద్ర మట్టానికి 8650 అడుగుల ఎత్తులో ఉంది. 6.5 కిలోమీటర్ల పొడవుంటే ఈ సొరంగంతో ఏడాదిలో ఏసీజన్‌లో అయినా లడక్ రహదారి మార్గం గుండా చేరుకోడానికివీలవుతుంది. 2015లో ప్రారంభించిన నిర్మాణపనులు గత ఏడాదే పూర్తయ్యాయి. దీనివల్ల సోన్‌మార్గ్‌కు పర్యాటకుల రాకకూడా పెరగనుంది.



# ఇందిరమ్మ 'ఆత్మీయ భరోసా'కు 10 లక్షల మంది అర్హులు



**ఆర్థిక సాయం కోసం యేటా రూ.1200 కోట్ల అవసరం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి13:** తెలంగాణ రాష్ట్రంలో భూమిలేని నిరుపేద కూలీల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సుమారుగా 10 లక్షల మంది అర్హులు ఉంటారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు ప్రాథమికంగా అంచనా వేశాయి. భూమిలేని వ్యవసాయ కూలీలకు ప్రతి ఏటా రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రామాణికంగా తీసుకోవాలని సూచించింది. దీనికి అనుగుణంగా కసరత్తు చేసిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ... రాష్ట్రంలో 29 లక్షల మంది కూలీలకు వ్యవసాయ భూమి లేదని తేల్చింది. ఏడాదిలో కనీసంగా 20 రోజులైన ఉపాధి హామీ పనులు చేసిన వారినే లబ్ధి దారులుగా ఎంపిక చేయాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించినట్లు సమాచారం. దాని ప్రకారం ఉపాధి హామీ పథకంలో 2023 -24 ఆర్థిక సంవత్సరం ఏడాదిలో దాదాపుగా 10 లక్షల మంది కూలీలు 20 రోజుల పాటు పనిచేసినట్లు వెల్లడైంది. ఆలెక్కన లబ్ధిదారులకు ఆర్థిక సాయం పంపిణీ చేయడానికి ఏటా రూ.1200 కోట్ల మేరకు అవసరమవుతాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ అంచనా వేస్తోంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్థిక సాయం పథకం అర్హుల నిబంధనలు.. ధరణి పోర్ట ల్‌లో తమ పేరుపై భూమి లేని వారు. ఉపాధి హామీ జాబ్‌కార్డు, బ్యాం క్ అకౌంట్ ఉండాలి. బ్యాంకు పాస్‌బుక్‌లకు ఆధార్ కార్డు లింక్ తప్పనిసరిగా ఉండాలి. 2023-24 ఆర్థిక సంవత్స రంలో ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పనిచేసి ఉండాలి. గ్రామ పంచాయతీ తీర్మానంలో అభ్యంతరాలు ఉండకూడదు.ఈ షరతుల న్నింటికి అర్హులైతే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రెండు దశలలో రూ.12 వేల ఆర్థిక సాయం పొందుతారు. తెలంగాణలోని ప్రతి గ్రామ పంచాయతీలో జనవరి 21 నుండి 24వ తేదీ వరకు గ్రామసభ నిర్వహిస్తారు. అందులో లబ్ధిదారుల ముసాయిదా జాబితాను చదివి వినిపిస్తారు. అనంతరం అర్హుల తుది జాబితాను ఆమోదించడం జరుగుతుంది. ఒకవేళ గ్రామ సభలో ఎవరైనా, ఏవైనా అభ్యంతరాలు ఎదుర్కొంటే, సంబంధిత ఎంపీడీఓ వాటిని పరిశీలన చేసి, నిర్ణీత గడువు లోపు సమస్యను పూర్తిగా తెలుసుకుని పరిష్కరిస్తారు. కాగా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్థిక సాయం పథకం కింద నగదు పంపిణీకి ప్రభుత్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆధార్, జాబ్ కార్డులు, బ్యాంకు పాస్‌పుస్తకాలు అనుసంధానం కాని, వాటిలో తప్పులు దొర్లిన ఉపాధి కూలీలు కొంత ఆందోళన చెందుతున్నారు. ఈ తప్పులను ఈ నెల 25వ తేదీలోపు సవరించాలని పంచాయతీరాజ్ శాఖ, ఆయా జిల్లాల్లోని అధికారులను ఆదేశించింది. మొత్తం 6,92,921 మంది ఆధార్‌కార్డులలో తప్పులు ఉండగా, ఆదివారం (జనవరి 12) వరకు 4,99,495 మంది సంబంధించిన కార్డులను సవరించారు.

# పెట్టుబడుల హబ్ తెలంగాణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి13:** పెట్టుబడులకు గమ్య స్థానంగా ఇప్పటికే తెలంగాణ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ అన్నారు. దేశ విదేశాల్లో పేరొందిన కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో అనుకూలమైన వాతావర ణముందని అభిప్రాయపడ్డారు. ఫ్యూచర్ సిటీగా వెలుగొందుతున్న హైదరాబాద్ సిటీలో ఉన్న సానుకూలతలను ప్రపంచ వేదికపై పరిచయం చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానం అందరినీ ఆకర్షి స్తుందని ధీమా వ్యక్తం చేశారు.

తొలి ఏడాదిలోనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివద్ధి పనులన్నీ తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవ స్థగా నిలబెట్టాయని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని నివాసంలో పరిశ్రమల శాఖపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. జనవరి 20 నుంచి దావోస్ పర్యటన నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడుల సమీకరణ, వాటి పురోగతిని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమీక్షించారు.గత ఏడాది ప్రభుత్వం తో ఒప్పందం చేసుకున్న ఏయే కంపెనీలు రాష్ట్రంలో కార్యకలాపాలను ప్రారంభించాయి.

# 'మజాకా' టీజర్ రిలీజ్



పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా, ఉమేష్ కెఆర్ బన్సాల్ నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. ఈరోజు మజాకా హైలీ ఎంటర్ టైనింగ్ టీజర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు.

సందీప్ కిషన్, రీతు వర్మ ఆర్కె బీచ్‌లో డ్రింక్ చేస్తూ పట్టుబడటంతో టీజర్ ప్రారంభమవుతుంది, ఇది వారి అరెస్టుకు దారితీస్తుంది. వారి మధ్య ఘర్షణ త్వరలో ప్రేమగా మారుతుంది. ఇద్దరూ ప్రేమలో పడతారు. వారి కథతో పాటు, సందీప్ తండ్రి పాత్రలో రావు రమేష్‌కు కూడా ఒక ప్రేమకథ వుంది. ఇది కథనానికి మరింత వినోదాన్ని జోడించింది. తండ్రీకొడుకుల డైనమిక్ ఇందులో మెయిన్ హైలైట్. వారి కెమిస్ట్రీ నవ్వులు పంచింది. మాస్ ఎంటర్‌టైనర్‌లను రూపొందించడంలో త్రినాధరావు నక్కిన మరోసారి తన మార్క్ చూపించారు,. 'తమ్ముళ్లు సీట్లు లేగుస్తాయి' అనే లైన్‌తో దర్శకుడి సిగ్నేచర్ స్టైల్ స్పష్టంగా కనిపిస్తుంది. సందీప్ కిషన్ తన డైనమిక్ క్యారెక్టర్‌లో అదరగొట్టారు, కంప్లీట్ ఎంటర్ టైనింగ్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. తండ్రి కొడుకులుగా రావు రమేష్ సందీప్ కెమిస్ట్రీ ఈ చిత్రానికి అతిపెద్ద ఆకర్షణ.

త్రినాధ రావు నక్కినతో విజయవంతమైన ప్రాజెక్టులలో కొలబారేట్ అయిన రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ, మజాకాకు కథ, స్క్రీన్‌ప్లే డైలాగ్స్ రాస్తున్నారు. ఈ కాంబోలో ఇది మరో మెమరబుల్ ఎంటర్‌టైనర్ అవుతుందని హామీ ఇస్తుంది. టీజర్ ఇప్పటికే సంచలనం సృష్టించింది, ప్రేక్షకులల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేసింది. మజాకా ఫిబ్రవరి 21న గ్రాండ్‌గా విడుదల కానుంది.

టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ..అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. ఇది నా 30వ సినిమా.నా గత సినిమాలు భైరవకోన, రాయన్ మంచి రిజల్ట్స్ ఇచ్చాయి. ఆడియన్స్ నానుంచి మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌ని కోరుకుంటున్నారని వారితో మాట్లాడినప్పుడు తెలిసింది. ముప్ఫై సినిమాలు చేయడం అంటే ప్రేక్షకులు ఇచ్చిన వరం. వారు కోరుకున్న సినిమా చేయడం నా బాధ్యత. అలాంటి సమయంలో 'మజాకా' నా దగ్గరకి వచ్చింది. 'మేము వయసుకు వచ్చాం' సినిమా చూసినప్పటినుంచి త్రినాధ్‌గారితో పని చేయాలని వుండేది. ఫైనల్ గా 'మజాకా'తో కుదిరింది. త్రినాధ్ గారు, ప్రసన్న చాలా నిజాయితీగా పని చేస్తారు. లియోన్ జేమ్స్ సూపర్బ్ మ్యూజిక్ ఇచ్చారు. అన్షు వెరీ స్వీట్ పర్సన్. రీతూ గారు సూపర్బ్ యాక్టర్. రావు రమేష్ గారు చేసిన ఫాదర్ క్యారెక్టర్ ఇందులో మేజర్ రోల్ ప్లే చేస్తుంది. మా కెమిస్ట్రీ అద్భుతంగా వచ్చింది.ఫ్యామిలీ అంతా కలసి ఎంజాయ్ చేసే సినిమా ఇది. ఖచ్చితంగా పోస్టర్ పై చాలా పెద్ద నెంబర్ కనిపిస్తుంది. అందరికీ థాంక్ యూ అన్నారు.

డైరెక్టర్ త్రినాథ్ నక్కిన మాట్లాడుతూ.. మజాకా నాకు చాలా ఇష్టమైన కథ. సినిమా ఫుల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. మన్మధుడు తర్వాత అన్షు ఈ సినిమాలో నటించడం ఆనందంగా వుంది. రీతు వర్మ ఎక్సలెంట్ యాక్టర్. సందీప్ గారితో ఎప్పటినుంచో సినిమా చేయాలని వుండేది. ఈ సినిమా తనతో చేయడం చాలా ఆనందంగా వుంది. సందీప్ గారు ఎక్సలెంట్ గా చేశారు. నిజార్ చాలా చక్కని ఫోటోగ్రఫీ ఇచ్చారు. నిర్మాత రాజేష్ గారు చాలా ఓపిగ్గా ఈ సినిమా చేశారు. ఈ సినిమా ఆయనకి పెద్ద విజయం ఇస్తుంది. ఫిబ్రవరి 21న సినిమా మీ ముందుకు వస్తోంది. ఫ్యామిలీతో వెళ్లి ఎంజాయ్ చేయండి అన్నారు.

రైటర్ ప్రసన్న మాట్లాడుతూ.. ఇది తండ్రి కొడుకుల కథ. సందీప్ కిషన్ గారు, రావు రమేష్ గారు కెమిస్ట్రీ అదిరిపోతుంది. రాజా గారు సినిమాని ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. తప్పకుండా ఈ సినిమా ఆయనకి మంచి విజయాన్ని ఇస్తుంది. మా త్రినాథ్ గారితో ఇది నాకు ఐదో సినిమా. మా జర్నీ ఇలాగే కంటిన్యూ అవుతుంది. అన్షు ఈ సినిమాతో నాకు దొరికిన మంచి ఫ్యామిలీ ఫ్రెండ్. రీతు గారు చాలా ప్రొఫెషనల్ యాక్టర్. సందీప్ కిషన్ అన్న సినిమా చూపిస్తా మామ సినిమాకి వచ్చిన ఒకే ఒక హీరో అప్పటినుంచి ఆయనతో జర్నీ ఉంది. ధమాకా లాంటి 100 కోట్లు సినిమా మేము చేసిన తర్వాత పర్ఫెక్ట్ టైంలో ఈ సినిమా సందీప్ గారికి ల్యాండ్ అయింది. నాన్ స్టాప్‌గా నవ్వుతూనే ఉంటారు. ఫ్యామిలీ అందరికీ నచ్చే సినిమా ఇది అన్నారు.

యాక్టర్ రావు రమేష్ మాట్లాడుతూ.. ప్రసన్న గారు అద్భుతమైన కథ చేశారు. తండ్రి కొడుకుల కథ. తండ్రి పాత్ర త్రూ అవుట్ వుంటుంది. ఇంత లెంత్ పాత్ర చేయాలంటే ముందు కొడుకు ఒప్పుకోవాలి. సందీప్‌కి అంత బిగ్ హార్ట్ వుంది. డైరెక్టర్ త్రినాథ్ గారికి నిర్మాతలు రాజేష్ గారు, అనిల్ సుంకర గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.మా మధ్య చాలా మంచి సీన్స్ వుంటాయి. సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు.

నిర్మాత రాజేష్ దండా మాట్లాడుతూ...మజాకా కథ వినప్పుడు నాన్ స్టాప్‌గా రెండు గంటలు నవ్వుకుంటూనే వున్నా. ఈ సినిమాకి ఎవరు కావాలో కథే తీసుకొచ్చింది. మన్మధుడు తర్వాత అన్షు రీలాంచ్ అవుతున్నారు. చాలా మంచి పేరు వస్తుంది. సందీప్ గారు కథ వినగానే చేసేద్దామని అన్నారు. మంచి యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ తీశాం. నా బ్యానర్‌లో ఇప్పటివరకూ తీసిన సినిమాలన్నిటి కంటే బెస్ట్ మూవీ తీశానని గర్వంగా చెప్పుకోవచ్చు. నా బ్యానర్‌కి వందకోట్ల సినిమా ఇస్తున్నారని బలంగా నమ్ముతున్నాను అన్నారు.

తెర

హైలీ యాంటిసిపేటెడ్ పాన్‌ఇండియా మూవీ 'నాగబంధం' నుంచి రుద్రగా యువ హీరో విరాట్ కర్ణ ప్రీలుక్ ఇటీవల విడుదలై మంచి బజ్ క్రియేట్ చేసింది. పాషనేట్ ఫిల్మ్ మేకర్ అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న ఈ గ్రాండ్‌స్కేల్ ప్రాజెక్ట్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను రానా దగ్గుబాటి లాంచ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో విరాట్ కర్ణ ఫెరోషియస్ రగ్గడ్ అవతార్‌లో సాలిడ్ ఫిజక్‌తో కనిపించారు. యాక్షన్‌ప్యాక్డ్ పోస్టర్‌లో అతని సిక్స్‌ప్యాక్ అబ్స్ ప్రజెంట్ చేస్తోంది. కర్ణను స్టన్నింగ్ అవతార్‌లో, సముద్రంలో భయంకరమైన మొసలితో పోరాడుతున్నట్లు చూపిస్తున్న ఫస్ట్ లుక్ అదిరిపోయింది. తన ఒట్టి చేతులు, తాడుతో మొసలి నోరు తెరిచి పట్టుకున్న రుద్ర డేరింగ్ నేచర్ ఆకట్టుకుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. 'ది సీక్రెట్ ట్రెజర్' అనే ట్యాగ్‌లైన్‌తో 'నాగబంధం' ఒక ఎపిక్ అడ్వంచర్‌గా రూపుదిద్దుకుంటోంది. అభిషేక్ నామా కథ స్క్రీన్‌ప్లే రెండింటికీ తనదైన విజన్ తీసుకువస్తున్నారు.

అభిషేక్ పిక్చర్స్‌తో కలిసి ఎన్ఐకే స్టూడియోస్ ఆధ్వర్యంలో కిషోర్ అన్నపురెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా సమర్పిస్తున్నారు.నాగబంధం పాన్‌ఇండియన్ ఎపిక్,ఆధ్యాత్మికతను ఉత్కంఠభరితమైన సాహసయాత్రతో మిళితం చేస్తుంది. ఇందులో నభా నటేష్, ఐశ్వర్య మీనన్ హీరోయిన్స్, జగపతి బాబు, జయప్రకాష్, మురళీ శర్మ,

# 'నాగబంధం' నుంచి విరాట్ కర్ణ ఫస్ట్ లుక్



బి.ఎస్. అవినాష్ కీలక పాత్రల్లో నటించారు. నాగబంధం..పద్మనాభస్వామి, పూరీ జగన్నాథ దేవాలయాల వద్ద ఇటీవల కనుగొనబడిన గుప్త నిధుల నుండి ప్రేరణపొంది, ఆధ్యాత్మిక సాహసోపేత మైన ఇతివృత్తాలతో వుంటుంది. ఈ పవిత్ర స్థలాలను రక్షించే నాగబంధం పురాతన ఆచారాలపై దృష్టి సారించి, భారతదేశంలోని విష్ణు దేవా లయాల చుట్టూ ఉన్న రహస్యాన్ని నాగబంధంలో అద్భుతంగా ప్రజెంట్ చేస్తున్నారు.

# 'పెద్ద' ఫస్ట్ లుక్ లాంచ్



వైభవ్, సునీల్ లీడ్ రోల్స్ లో ఇళంగో రామ్ దర్శకత్వంలో ఓ ఫ్యామిలీ కామెడీ ఎంటర్ టైనర్ రూపొందుతోంది. స్టోన్ బెంచ్ ఫిలిమ్స్, బవేజ స్టూడియోస్ సమర్పణలో ఎస్ కార్తికేయన్, హర్మాన్ బవేజ, పి. హిరణ్య నిర్మిస్తున్నారు. శశి నాగ్ సహ నిర్మాత. ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ ని స్టార్ డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ లాంచ్ చేశారు. ఈ చిత్రానికి 'పెద్ద' అనే ఇంట్రస్టింగ్ టైటిల్ పెట్టారు.

"ఫన్ ఫ్యామిలీ ఫ్యూనరల్" అనే ట్యాగ్ తో ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో మరణించిన కుటుంబ పెద్ద చూట్టూ గుమిగూడిన కుటుంబం, వారి డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్ సినిమాపై ఆసక్తిని పెంచాయి.

ఈ చిత్రంలో రెడిన్ కింగ్స్లి, దీపా శంకర్, బాల శరవన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అరుణ్ రాజ్ మ్యూజిక్ అందిస్తున్నారు. సత్య తిలకం డీవోపీ, సూర్య కుమారగురు ఎడిటర్.

నటీనటులు: వైభవ్, సునీల్, రెడిన్ కింగ్స్లి, దీపా శంకర్, బాల శరవన్



# 'అఖండ 2: తాండవం' మహా కుంభమేళాలో షూటింగ్ ప్రారంభం

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ ఖిఅఖండ 2: తాండవంఖి కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. ఇది వారి మునుపటి స్మాష్ హిట్ ఖిఅఖండఖి కు ఇది సీక్వెల్, మరింత హై ఆక్టేన్ యాక్షన్, గ్రిప్పింగ్ డ్రామాను ప్రామిస్ చేస్తోంది. ఎం తేజస్విని నందమూరి సమర్పణలో ప్రతిష్టాత్మక 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

'అఖండ 2' న్యూ షూటింగ్ షెడ్యూల్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో ఈరోజు ప్రారంభమైయింది. మూవీ యూనిట్ చాలా కీలకమైన సన్నివేశాలని మహా కుంభమేళాలో చిత్రీకరిస్తోంది. ఈ సీక్వెల్‌పై భారీ అంచనాలు వున్నాయి. అంచనాలకు తగ్గట్టుగానే డైరెక్టర్ బోయపాటి శ్రీను అఖండ-2ను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు.

ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు, సినిమాటోగ్రాఫర్ సి రాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్‌తో సహా అత్యున్నత సాంకేతిక నిపుణుల పని చేస్తున్నారు. సెప్టెంబర్ 25, 2025న దసరా కానుకగా సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది.



ప్రగ్య జైశ్వాల్

# రాష్ట్రాలు దాటిన 'బేబి' వైష్ణవి చైతన్య క్రేజ్



తెలుగు చిత్ర పరిశ్రమలో తెలుగు అమ్మాయిలకు అవకాశాలు రావడమన్నది మిరాకిల్ అన్నట్లుగా పరిస్థితులు తయారయ్యాయి. అందం, అభినయం ఉన్నప్పటికీ తెలుగు భామలను దర్శక నిర్మాతలు ఎందుకో పట్టించుకోవడం లేదు. కానీ కొందరు తెలుగు అమ్మాయిలు మాత్రం ఇలాంటి వాటికి అతీతమని నిరూపిస్తున్నారు. టాలెంట్ ఉంటే ఎప్పటికైనా అవకాశాలు అవే వెతుక్కుంటూ వస్తాయని ప్రూవ్ చేస్తున్నారు. ఇలాంటి వారిలో వైష్ణవి చైతన్య ఒకరు.

షార్ట్ ఫిల్మ్స్ ద్వారా కెరీర్ మొదలుపెట్టిన వైష్ణవి చైతన్యకు యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది. లవ్ ఇన్ 143 అవర్స్, ది సాఫ్ట్‌వేర్ డెవలపర్, అరెరె మానస, మిస్సమ్మ వంటి షార్ట్ ఫిల్మ్స్ వైష్ణవి చైతన్యకు పాపులారిటీ తెచ్చిపెట్టాయి. వచ్చిన ప్రతి అవకాశాన్ని ఒడిసిపట్టుకుని చిన్న పాత్రయినా సరే ఒప్పుకుని తన ముద్ర వేసింది.

ఈ దశలో సాయిరాజేష్ దర్శకత్వంలో వచ్చిన 'బేబీ' చిత్రం వైష్ణవి కెరీర్‌ను మలుపు తిప్పింది. ఏమాత్రం అంచనాలు లేకుండా వచ్చిన ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద ఏకంగా రూ. 100 కోట్ల వరకు వసూళ్లను సాధించి చిత్ర పరిశ్రమను ఉలిక్కిపడేలా చేసింది. బేబీ విజయంలో వైష్ణవిదే కీలకపాత్ర.. అందుకే ఆమెకు ఉత్తమ నటిగా ఫిల్మ్ ఫేర్ అవార్డు దక్కింది. నాటి నుంచి వైష్ణవికి అవకాశాలు క్యూకట్టాయి. అలా అని ఆమె వచ్చిన ప్రతి ఆఫర్‌ని ఒకే చేయడం లేదు. సెలక్టివ్‌గా సినిమాలు చేస్తుంది.కథాబలం, కథను ముందుకు నడిపించే పాత్రలనే ఆమె ఎంపిక చేరుకుంటుంది. ప్రస్తుతం ఆమె 'జాక్' సినిమాలో సిద్ధు జొన్నలగడ్డ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. ఇందులో ఆమె ముస్లిం అమ్మాయిగా కనిపించబోతుంది అని మేకర్స్ ఒక పోస్టర్ ద్వారా కన్ఫర్మ్ చేశారు. ఈ సినిమాలో ఆమె పాత్ర చాలా కీలకంగా ఉండబోతుంది.'బేబి' తో వైష్ణవి, 'టిల్లు స్క్వేర్' తో సిద్ధు రూ.100 కోట్ల క్లబ్‌లో చేరి సూపర్ ఫామ్లో ఉన్నారు. అందువల్ల 'జాక్' పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.మరోపక్క తెలుగుతో పాటు తమిళం, కన్నడ ఇండస్ట్రీలు కూడా ఆమెకు రెడ్ కార్పెట్ పరుస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రెండు తమిళ, కన్నడ సినిమాలకు వైష్ణవి సైన్ చేశారట. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే ఈముద్దుగుమ్మ.. తనకు సంబం ధించిన ప్రతి చిన్న అంశాన్ని అభిమానులతో పంచుకుంటారు. తాజాగా లంగా ఓణీలో పదహారణాల తెలుగు అమ్మాయిలా వైష్ణవి చేసిన ఫోటో షూట్ ఇన్‌స్టాలో వైరల్ అవుతోంది.

# విడుదలకు సిద్ధమైన 'ఎమర్జెన్సీ'

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ 'కంగనా రనౌత్' స్వీయ దర్శకత్వంలో 'ఎమర్జెన్సీ' అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, వివాదాల్లో చిక్కుకున్న ఈ చిత్రం ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైంది. ఈ క్రమంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ఈ మూవీ ప్రీమియర్‌ను సినిమా టీమ్ నాగ్‌పూర్‌లో ప్రదర్శించింది. కంగనా, అనుపమ్ ఖేర్‌కు ఈ సందర్భంగా గడ్కరీ కృతజ్ఞతలు తెలుపుతూ.. దేశ చరిత్రలోని ఓ చీకటి అధ్యాయాన్ని చక్కగా తెరకెక్కించారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఈ సినిమాను చూడాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరడం విశేషం.



కాగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో విధించిన ఎమర్జెన్సీ ఇతివృత్తం ఆధారంగా ఈ మూవీని తీసుకువస్తున్నారు. ఇందిర పాత్రలో కంగనా కనిపించబోతుంది. అలాగే, మరో కీలక పాత్రలో అనుపమ్ ఖేర్ నటిస్తున్నారు. అన్నట్టు బిజెపి నుంచి కంగనా బిజెపి ఎంపీగా గెలిచింది. ఈ క్రమంలో ఆమె ఇందిరా గాంధీ హయాంలో విధించిన ఎమర్జెన్సీ ఇతివృత్తం ఆధారంగా సినిమా చేస్తుండటం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఒకవేళ సినిమాలో ఇందిరా గాంధీని అవమానించే విధంగా సన్నివేశాలు ఉంటే తగిన బుద్ధి చెబుతాం అంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోస్ట్లు పెడుతున్నారు.

# 'గేమ్ చేంజర్' సినిమాపై కుట్ర



కోట్లకు కోట్ల రూపాయల ఖర్చుచేసి గ్లోబల్ రేంజ్‌లో ఇమేజ్ ఉన్న ఒక స్టార్ హీరో మూడేళ్లకు పైగా కష్టపడి చేసిన సినిమా విడుదల రోజు నెట్టింట లీక్ అయితే ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సంక్రాంతికి గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో దిల్ రాజు, శిరీష్ నిర్మించిన ఖిగేమ్ చేంజర్ విడుదల రోజే ఆన్‌లైన్‌లో పైరసీప్రింట్ లీక్ అయ్యింది. దీని వెనుక సుమారు 45 మందితో కూడిన ఒక ముఠా ఉంది. 'గేమ్ చేంజర్' విడుదల ముందు నిర్మాతలతో పాటు చిత్ర బృందంలోని కీలక వ్యక్తులు కొందరికి సోషల్ మీడియా, అలాగే వాట్సాప్‌లలో కొంత మంది నుంచి బెదింపులు వచ్చాయి. తాము అడిగిన అమోంట్ ఇవ్వకపోతే సినిమా పైరసీ ప్రింట్ లీక్ చేస్తామని గొడవకు దిగారు. 'గేమ్ చేంజర్' విడుదలకు రెండు రోజుల ముందు సినిమాలో కీలక ట్విస్టులను సోషల్ మీడియా అకౌంట్‌లలో షేర్ చేశారు. ఇక విడుదలైన తర్వాత హెచ్‌డి ప్రింట్ లీక్ చేయడమే కాదు... టెలిగ్రామ్, సోషల్ మీడియాలో ఆడియన్స్ అందరికీ షేర్ చేశారు. 'గేమ్ చేంజర్' చిత్ర బృందాన్ని బెదిరించిన, పైరసీ ప్రింట్ లీక్ చేసిన 45 మంది మీద ఆధారాలతో సహా సైబర్ క్రైమ్‌లో కంప్లైంట్ చేసింది టీం. ఆ 45 మంది కలిసి ఓ ముఠాగా ఏర్పడి 'గేమ్ చేంజర్' మీద నెగెటివిటీ స్ప్రెడ్ చేశారా? పైరసీ ప్రింట్ లీక్ చేశారా? లేదంటే వాళ్ల వెనుక ఎవరైనా ఉన్నారా? అనేది తెలియాల్సి ఉంది. ఈ కేసును టేకప్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. దర్యాప్తు తర్వాత నిజానిజాలు వెలుగులోకి రావాల్సి ఉంది. సోషల్ మీడియా (ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్ బుక్, యూట్యూబ్) పేజీలలో ఒక పథకం ప్రకారం 'గేమ్ చేంజర్' మీద పలువురు నెగెటివిటీ స్ప్రెడ్ చేశారు. సినిమా క్లిప్స్ షేర్ చేయడంతో పాటు కీలకమైన ట్విస్టులు రివీల్ అయ్యేలా చేసి ఆడియన్స్ సినిమాను ఎంజాయ్ చేయకుండా చేశారు. సదరు పేజీల మీద కూడా కంప్లైంట్స్ నమోదుచేశారు. త్వరలో ఆ సోషల్ మీడియా పేజీలమీదకూడా చర్యలు తీసుకోనున్నట్లు తెలియచేశారు. ర

## సంక్రాంతి శోభ



భోగి వచ్చింది
భోగభాగ్యాలు తెచ్చింది
సంక్రాంతి వచ్చింది
సంబరాలు తెచ్చింది
కనుమ వచ్చింది
పాడి పంటలు తెచ్చింది
బసవన్న విన్యాసాలతో..
హరిదాసుల కీర్తనలతో..
కోడిపందాల ఉత్సాహంతో..
పతంగుల కేరింతలతో..
జంగమదేవరుల శంఖారావాలతో..
బుడబుక్కలవారి వింత
నాదాలతో..
మకర సంక్రాంతి వచ్చింది
తరతరాల సంస్కృతితో!
కొత్త అల్లుళ్ల కోరికలు
ఆడబిడ్డల అలకలు
కన్నెపడుచుల గొబ్బిపాటలు
ముంగిట గొబ్బెమ్మలు,
రంగవల్లులు, భోగి మంటలు
మూడు రోజుల పండుగ
ముచ్చటైన పండుగ!

- కాయల నాగేంద్ర, హైదరాబాద్

# సంబరాల సంక్రాంతి



**మన భారతదేశం సంస్కృతి. సంప్రదాయాల సమ్మేళనం. సంప్రదాయాలు, ఆచారాలు. పండుగల సమ్మేళనాలతో భారతదేశ కీర్తి చాలా గొప్ప స్థానాన్ని సంపాదించింది. పండుగలు అంటేనే భారతదేశానికి పెట్టింది పేరు. ప్రతినెలా ఏదో ఒక సరికొత్త పండుగ వాతావరణంతో మన తెలుగు లోగిళ్ళన్నీ నిత్యం 'నిత్య కళ్యాణం పచ్చ తోరణం'ఈ అన్న చందాన కళకళలాడుతుంటాయి.**

ఈ పండుగలు అంటే మన ఆడపడుచుల ఆనందానికి పట్టపగలు ఉండవు. ప్రతి తెలుగు ఇంటి ఆడపడుచు మోములో అమ్మవారి కళ ఉట్టి పడుతుంది. ఈ ఆనందాతిరేకల్లోనే ఈ పండుగ ఉవ్వెత్తున ఎగసిపడుతుంది. ఇంతటి ఆనందాన్ని ఇచ్చే గొప్ప పెద్ద పండుగ సంక్రాంతి. సరదాల సంక్రాంతి వచ్చేసింది, సిరులు ఎన్నో తెచ్చింది అంటూ భోగభాగ్యాలను ఆహ్వానిస్తూ ఈ పండుగనాడు తెలుగు లోగిళ్ళలో ఉట్టిపడే కళే వేరు. అందమైన రంగవల్లులు, గొబ్బెమ్మలు ధన ధాన్యాలు, పడుచుల ఆటపాటలు పండుగకి ఎంతో హుషారుని తెస్తాయి. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించడంతో ఉత్తరాయణ పుణ్యకాలం మొదలయ్యే సమయమిదే. సంక్రాంతి పండుగ విశిష్టతే వేరు. భోగితో ప్రారంభమై కనుమతో ముగిసే ఈ పండుగలో ప్రతిరోజు ప్రత్యేకమే. సంక్రాంతి వచ్చిందంటే చాలు గ్రామాలన్నీ శోభతో కళకళలాడుతుంటాయి. పిల్లల కేరింతలు, ఆటపాటలు, రంగవల్లులు, గొబ్బెమ్మలు, బసవన్నలు, హరిదాసుల కీర్తనలతో ఇల్లు వాకిళ్ల ఒక్కటేమిటి ఎటు చూసినా అంతా సందడే. కోడిపందాలు, ఎడ్ల పందాలతో ఊరు వాడ అంతా హోరెత్తిపోతుంది. ఇలా ఎన్నో విశిష్టతలు కలిగిన అందమైన పండగ మన సంక్రాంతి. రోజులో బ్రహ్మ ముహూర్తం తెల్లవారే సమయంలో ఎలా ఉంటుందో ధనుర్మాస కాలం కూడా సత్వ గుణాన్ని పెంచేదిలా ఉంటుంది. ఈ కాలంలో చేసే చక్కని ఆచరణ ఏడాది కాలం పాటు మనల్ని మంచి మార్గంలో నడిచేటట్లు చేస్తుంది. మంచి మార్గంలో పయనించడమే ఈ పండుగల యొక్క అసలు పరమార్థం. అలాగే 'సం' అంటే మంచిగా 'క్రాంతి' అంటే అడుగు పెట్టడం అని అర్థం. ఇలా అందరూ మంచిగా జీవించేందుకు తీసుకున్న గొప్ప నిర్ణయం కాబట్టి సంక్రాంతి అయ్యింది. అందుకే ఓ సినీ మహాకవి గారు అన్నారు "సంక్రాంతి వచ్చిందే తుమ్మెద సరదాలు తెచ్చిందే తుమ్మెద/ కొత్త ధాన్యాలతో కోడి పందాలతో/ ఊరే ఉప్పొంగుతుంటే/ ఇంటింటా పేరంటం, ఊరంతా ఉల్లాసమంటూ"/ పండుగ వాతావరణం నింపారు. సంక్రాంతి పండుగని మనం మూడు రోజులు అంగరంగ వైభవంగా జరుపుకుంటాం. మొదటి రోజు భోగి పండుగ, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవరోజు కనుమ పండుగ. మొదటిరోజు వచ్చే భోగి భోగభాగ్యాలతో తులతూగుతుంది. ఈరోజున బాగా గుర్తుండేవి భోగి పళ్ళు, భోగి మంటలు. తెల్లవారుజామునే లేచి కాల కృత్యాలు తీర్చుకుని ప్రతి ఇంటి ముంగిట భోగి మంటలు వేస్తారు. ఈ మంటల్లో ధనుర్మాసం నెల రోజులు పెట్టిన గబ్బెమ్మలను ఎండబెడితే వచ్చిన పిడకలను దండలుగా గుచ్చి భోగిమంటల్లో వేస్తారు. ఈ పిడకలతో పాటు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తని, పనికిరాని చెట్టు కొమ్మల్ని, దుంగల్ని, మన ఇంట్లో పనికిరాని చెత్తని ఈ మంటల్లో వేస్తారు. పాతకు స్వస్తి చెబుతూ కొత్తకు స్వాగతం పలుకుతారు. ఆపై తల స్నానం చేసి కొత్త బట్టలు ధరిస్తారు. ఈ రోజున కొత్త బియ్యం, పెసరపప్పు, బెల్లం కలిపి పాయసం లేదా కిచిడి చేసి భోగి పురుషునికి నివేదన చేస్తారు. అలాగే ముందుగా చేసిన అరిసెలు పిండివంటలు నివేదన చేస్తారు. సాయంత్రం బొమ్మల కొలువు పెట్టి చిన్నారులకు భోగి పళ్ళు పోస్తారు. అక్షింతలు, చిల్లర పైసలు, పూలరేకులు కలిపి చిన్నారుల చుట్టూ మూడుసార్లు తిప్పి తల మీద పోస్తారు. ఇలా పోయడం వల్ల పిల్లల్లో ఉండే దోషాలు, దిష్టి తొలగిపోతాయి. ముత్తైదువులకు శనగలు, తాంబూలం, పళ్ళు వాయినంగా ఇస్తారు.ఇంకా ఇంటి



ముంగిట భోగి కుండలు ముగ్గు వేస్తారు. ఈ ముగ్గులు వేయడంలో విజ్ఞానం, ఆరోగ్యాలు, ఖగోళ శాస్త్ర విజ్ఞానం దాగి ఉన్నాయి. ఇలా నెల రోజులపాటు పేడ నీళ్లతో కళ్ళాపి చల్లి బియ్యం పిండితో ముగ్గు వేస్తే క్రిమికీటకాలు మన ఇళ్ళల్లోకి రావు. ఇలా ముగ్గు వేయడంలో అనేక ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయి. రెండవ రోజు వచ్చే పెద్ద పండుగ మకర సంక్రాంతి. ఈరోజు అందమైన వైకుంఠ వాకిళ్ళ ముగ్గులకు, గొబ్బెమ్మలకు, హరిదాసుల పాటలకు, బసవన్నల ఆటలకు, మిఠాయిలకు, గాలిపటాలకు పెట్టింది పేరు. ఈ మకర సంక్రాంతిని పంటల కోతల లేదా పంటల మార్పిడిల పండుగగా పిలుస్తారు. ఎందుకంటే ఈ సమయానికల్లా పంట మార్పిడిలు అయిపోయి రైతన్నలు పెద్ద ఉత్సవాలలాగా జరుపుకుంటారు. ఈరోజు పంటల్లో సహాయపడిన వారికి కృతజ్ఞతలు తెలుపుతారు. ఈరోజు కుటుంబ సభ్యులు, బంధువులు అంతా కలిసిమెలిసి జరుపుకుంటారు. ఈ రోజు అన్నదాతల కష్టాలకు ఫలితం దక్కింది. ఈ మకర సంక్రాంతి రోజున కొత్త బియ్యంతో చేసిన పాయసం పిండి వంటలు దేవతలకు సమర్పించడం, పితృదేవతలను పూజించడం, వారికి పట్టు వస్త్రాలు పెట్టడం లాంటివి చేస్తూ సంప్రదాయాల్ని పాటిస్తారు. అందుకే దీనిని పెద్దల పండుగ అని కూడా అంటారు. మకర సంక్రాంతి రోజున హరిదాసులు "హరిలోరంగ హరి" అంటు కీర్తనలు పాడుకుంటూ వచ్చి మన ఇచ్చే కానుకలు స్వీకరించి దీవిస్తారు. ఆ దీవెనలే మనకు కొండంత బలం. ఇహ మూడవ రోజు వచ్చే పండుగ కనుమ. ఇది పశువుల పండుగ. పశువులను అదృష్టానికి, శ్రేయస్సుకు చిహ్నంగా భావించే రైతులకు ఇది ప్రత్యేకమైన పండుగ. ఈ రోజున రైతులందరూ పశువులు, పశువుల కొట్టాలు, ఆవులు, ఎద్దులను రంగులు మరియు బంతిపూలతో అలంకరిస్తారు. ఈ కనుమ అనేది ఆవులు, వ్యవసాయ జంతువులు, వ్యవసాయ పరికరాలను పూజించే పండుగ. ఇది ఉత్తరాయణ దశ. సూర్యుడు తన స్థానాన్ని దక్షిణం నుండి ఉత్తర గోళానికి మార్చినప్పుడు పురాణ కాలం ప్రకారం ఈ రోజున గ్రామాల్లో భారీగా వరదలు వచ్చినప్పుడు తనను రక్షించడానికి వచ్చిన గోకుల స్థానిక ప్రజలను కృష్ణుడు రక్షించాడు. వానల దేవత ఇంద్రుడు కోపంతో గ్రామాన్ని ముంచెత్తాడని పెద్దలు చెబుతారు. శ్రీకృష్ణుడు తన చిటికెన వేలుతో గోవర్ధనగిరిని ఎత్తుకొని ఆపదలో ఉన్న గ్రామస్తులు అందరికీ ఆశ్రయము ఇచ్చాడు. ఇది చూసిన ఇంద్రుడు తన తప్పును గ్రహించి గోకులం నుండి భారీ వర్షాలను ఉపసంహరించుకున్నాడు. ఈ రోజున పశువులను పూజించడానికి గోవర్ధన పూజ నిర్వహిస్తారు. ఈరోజు ఎద్దుల పోటీలు నిర్వహించి రైతన్నలకు మంచి కానుకలు ఇస్తారు. ఇంకా కోడి పందాలు కూడా జరుపుకుంటారు. పిండివంటలు చేసి అల్లుళ్లకు విందు ఏర్పాటు చేస్తారు. నాలుగవ రోజు ముక్కనుమను జరుపుకుం టారు. ఈ రోజున బంధువులు స్నేహితులను సందర్శించి సరదాగా గడుపుతారు. ఇలా సంక్రాంతి పండుగని ఊరువాడ అందరూ ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని కోరుకుంటూ ఫ్రెండ్స్ అందరికీ సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు జేజేలు, వందనాలు.

- పింగళి భాగ్యలక్ష్మి

చిన్నాపెద్ద కుచ్చులతో నిండిన రంగుల్లో జరీ అంచు మెరుపులతో కళ్లను కట్టిపడేసే పరికిణీ... బారసాల వేడుకైనా సంక్రాంతి పండుగొచ్చినా ఏంచుకునే అందమైన సంప్రద వస్త్రధారణ... దక్షిణాదిన పుట్టిన ఏ అమ్మాయికైనా ఓ మధుర జ్ఞాపకం!

## పట్టుందాలు పండుగ హేళ !



పూర్వం సంపన్నులకీ రాజకుటుంబీకులకీ మాత్రమే సొంతమైన పట్టు పరికిణీ క్రమేణా సామాన్యులకీ వచ్చింది. అప్పట్లో కంచిపట్టు వాడకమే ఎక్కువ. ఇప్పుడైతే ఆరణి, ధర్మవరం, పోచంపల్లి, ఉప్పాడ, నారాయణపేట, టిష్యూ, చందేరి, పైతానీ, గద్వాల... ఇలా అన్నింట్లోనూ పరికిణీకోసం నేస్తున్నారు. వీటికి ఇమిటేషన్లూ వస్తున్నాయి. దాంతో పేదాగొప్పా. తమ స్థాయికి తగ్గ పట్టు పరికిణీలతో పాపాయిల్ని ముద్దుగా రెడీ చేస్తున్నారు.ఏమయినా పరికిణీ కట్టిన అమ్మాయి అందమే వేరు. అందుకే ఫ్యాన్సీ డ్రెస్సులెన్ని వచ్చినా పట్టుపరికిణీ మరిన్ని కుచ్చులతో ఇంకాస్త అందంగా విచ్చుకుంటోంది. వివిధ ఎంబ్రాయిడరీలతో డిఫినిషన్ హోదాని సంతరించుకుంది, కుచ్చుల్లోనూ దానిమీద వేసుకునే బ్లౌజుల్లోనూ వైవిధ్యమైన డిజైన్లతో అమ్మాయి మనసు దోచుకుం టుంది. ఇందుకు కాదూ, పట్టు పరికిణీ అమ్మాయి జీవితంలో అందమైనది జ్ఞాపకంగా నిలిచిపోయేది! □

## సరదాగా.. సంతోషంగా !

సంక్రాంతి పండుగను ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా పిలుస్తారు. ఒక్కో సంప్రదాయాన్ని అనుసరిస్తారు. ముఖ్యంగా పంజాబ్, చండీగఢ్, హరియాణాల్లో మన భోగి రోజుని లోరీగా జరుపుకొంటారు. పంట దిగుబడిని చూసిన సంతోషంలో రైతన్నలు సూర్యభగవానుడికి కృతజ్ఞతలు చెబుతూ చేసుకునే పండుగ ఇది. ఈ రోజు కొత్తదుస్తులు ధరిస్తారు. పిండి వంటలు వండు కుని తింటారు. అంతేనా, చలిమంట వేసి దాని చుట్టూ, మహిళలు, పిల్లలూ జానపద పాటల్ని పాడుతూ, నృత్యం చేస్తూ సంతోషంగా గడుపుతారు. ఈ పాటలన్నీ పంజాబ్ విప్లవకారుడు దుల్లాభట్టిని కీర్తిస్తూ, స్త్రీ శక్తి స్వాతంత్ర్యం, లింగ సమానత్వాన్ని ప్రస్తావిస్తూ సాగేవే అయితే, మధ్యలో కొన్నాళ్లు పురుషాధిక్యత ప్రభావంతో లోరీని మగపిల్లల మొదటి పుట్టినరోజుగా జరుపుకోవడం ఆరంభించారు. లింగనిష్పత్తిలో వ్యత్యా



సాలు, బాలికల ప్రాముఖ్యతను గుర్తించేలా చేయడంతో.. పండుగ అసలు ఉద్దేశాన్ని గుర్తించేందుకు, దాని ప్రాధాన్యం తిరిగి సాధించుకునేందుకు కొన్ని స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయి. ప్రభుత్వాలూ అమ్మాయిల పుట్టుకను సంబరంగా చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తున్నాయి. దీంతో లోరీ పండుగలో భాగంగా తమ ఇంటి ఆడబిడ్డ తొలిపుట్టినరోజు నిర్వహించడానికి అక్కడి తల్లిదండ్రులు ఉత్సాహం చూపిస్తున్నారు. బందుమిత్రులకు ఆహ్వాన పత్రికలను పంచుతున్నారు. ఈ మార్పు 'ప్రతి ఆడపిల్ల పుట్టుక ఒక పండుగ కావాలనీ, ఇది సమాజ పునరుజ్జీవానికి దారి తీయాలనీ' ఆశిద్దాం. □

### చిరు ధాన్యాల లడ్డు



**కావాల్సినవి** .. కొర్రలు, రాగులు, సజ్జలు, అరికలు, సామలు, పెసరపప్పు, బార్లీ ఒక్కో కప్పు చొప్పున తీసుకోవాలి.తురిమిన బెల్లం ఆరు కప్పులు యాలకుల పొడి కొద్దిగా నెయ్యి వేయించడానికి సరిపడాజీడిపప్పు పావుకప్పు

**తయారీ:** ముందుగా స్టౌపై ప్యాన్ పెట్టి.. అందులో నెయ్యి వేడి చేసి జీడిపప్పును దొరగా వేయించుకోవాలి. ఇప్పుడు ప్యాన్ లో కొర్రలు, రాగులు, సజ్జలు, అరికలు, సామలు, పెసర పప్పు, బార్లీలను ఒక దాని తర్వాత మరొకటి విడివిడిగా వేయించు కొని చల్లార్చుకోవాలి. ఆపై వీటిని కలిపి మిక్సీలో మెత్తటి పొడిలా మిక్సీ పట్టుకోవాలి. ఆపై మళ్లీ తురిమిన బెల్లం కూడా వేసి మళ్లీ గ్రైండ్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఒక వెడల్పాటి గిన్నెలోకి తీసుకుంటే.. ఇందులో వేయించిన జీడిపప్పు, కరిగించిన నెయ్యి, యాలకుల పొడి వేసి కలుపుకోవాలి. అరచేతు లకు నెయ్యి రాసుకుంటూ ఈ మిశ్రమాన్ని లడ్డూల మాదిరిగా చుట్టుకోవాలి. ఇలా తయారైన లడ్డూలను గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేస్తే 23 వారాల పాటు చేసుకుంటే నిల్వ ఉంటాయి.

### మొక్కజొన్న గారెలు



**కావాల్సినవి:** ఆరోగ్యమస్తు అనుబంధంయూత్ కార్నర్ రిపురామొక్క జొన్న గింజలు ఒకటిం పావు కప్పు.. శెనగపప్పు అరకప్పు (గంట పాటు నీళ్లలో నానబెట్టాలి).. ఉల్లిపాయ ఒకటి (సన్నగా తరిగి పెట్టుకోవాలి).. పచ్చిమిర్చి రెండు (సన్నగా తరిగి పెట్టుకోవాలి)నిజూ ఇయర్, నిజూ హోమ్అల్లం చిన్న ముక్కజీలకర్ర అరటీస్పూన్.. తరిగిన కొత్తిమీర కొద్దిగాశోక ఉప్పు రుచికి సరిపోతుంది నూనె డీప్ ఫ్రైకి సరిపడ.

**తయారీ :** ముందుగా మిక్సీ జార్‌లో కప్పు మొక్కజొన్న గింజలు, నానబెట్టిన శెనగపప్పు, పచ్చిమిర్చి, అల్లం.. వేసి బరకగా గ్రైండ్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఒక గిన్నె లోకి తీసుకొని, మిగిలిన పావు కప్పు మొక్క జొన్న గింజలు, ఉల్లి పాయ ముక్కలు, జీలకర్ర, ఉప్పు, కొత్తిమీర తరుగు వేసి కలుపుకోవాలి. ఇప్పుడు అరచేతులకు కాస్త నూనె రాసుకొని, ఈ మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకొని మునివేళ్లతో కాస్త మందపాటి వడల మాదిరిగా ఒత్తుకోవాలి. ఇప్పుడు బాండీలో నూనె వేడి చేసుకొని వీటిని వేసి డీప్ ఫ్రై చేసుకోవాలి. అంతే.. ఎంతో టేస్టీగా ఉంటే మొక్కజొన్న గారెలు రడీ!

### చెరకు మురుకులు

**కావాల్సినవి:** చెరకు రసం అర కప్పు బియ్యప్పిండి కప్పువెన్న రెండు టేబు ల్స్పూన్లు (కరిగించుకోవాలి).. నువ్వులు టీస్పూన్ఉప్పు టీస్పూన్ డీప్ ఫ్రైకి నూనె సరిపడ



**తయారీ** ఒక గిన్నెలో బియ్యప్పిండి, వెన్న, నువ్వులు, ఉప్పు వేసి కలుపుకోవాలి. ఆపై ఇందులో చెరుకు రసాన్ని కొద్దికొద్దిగా పోసుకుంటూ, చపాతీ పిండిలా కలుపుకోవాలి. ఇప్పుడు స్టౌ పై బాండీ పెట్టి అందులో డీప్ ఫ్రైకి సరిపడా నూనె పోసి వేడి చేసుకోవాలి. ఇందాక తయారుచేసుకున్న పిండి మిశ్రమాన్ని మురుకుల ప్రెస్సర్ వేసుకొని నూనెలో ఒత్తుకోవాలి. వీటిని డీప్ ఫ్రై చేసుకుంటే ఎంతో టేస్టీగా ఉంటే చెరకు మురుకులు రడీ అయినట్లే! □

## పదును పెట్టి.. తరిగేయొచ్చు !



కూరగాయలు తరిగేందుకు ఒకప్పుడు కత్తిపీటలుండేవి. ఇప్పుడు మాడ్యులర్ కిచెన్ల పుణ్యమా అని వాకులకూ, కటింగ్ బోర్డులకూ ప్రాధాన్యత పెరిగింది. అలాగని ఏదో ఒకటి వాడేద్దామని సరి పెట్టేసుకోలేం. ఇవి అనుకూలంగా ఉండాలి. పనీ త్వరగా పూర్తివ్వాలి. అలా ఆలోచించే వారికోసమే వచ్చింది ఈ మల్టీ ఫంక్షనల్ డబుల్ సైడెడ్ కటింగ్ బోర్డు. దీనికే హ్యాండిల్ దగ్గర చాకుకి పదును పెట్టుకునే అవకాశం, వెల్లుల్లి వంటివాటిని నూరుకునే అవకాశం ఉంది. శుభ్రం చేయడమూ సులువే. □

## సంప్రదాయ నోము

**ముత్తయిదువులు ఏటా ఏదో ఒక నోము నోచుకోవడం తెలుసు.** చిన్నపిల్లలూ నోము చేసుకునే సంప్రదాయం తెలంగాణాలో కనిపిస్తుంది. ఇది చోటు చేసుకునేదీ సంక్రాంతి సమయంలోనే ఇక్కడ అయిదేళ్ల వరకూ అందరిలాగే చిన్నారులకు భోగిపండ్లు పోస్తారు. తరువాత మిగిలిన చోట్ల ఓణీల వేడుకను ఇక్కడ గురుగుల నోము చేస్తారు. దీన్ని సాధారణంగా అమ్మాయిలకు 9, 11, 13 ఏళ్లలో ప్రారంభిస్తారు. 13 దొంతులు పెట్టి, 13వస్తువులతో నోము నోయిస్తారు. ఒక్కసారి ప్రారంభమైతే ఏటా చేసుకోవాల్సిందే. ఏటా ఒక్కోరకం నోము నోచుకుంటారు. పెళ్లయ్యాక 'పెళ్లి నోము'లు మొదలవుతాయి. వధూవరులిద్దరి తరపు బంధువులూ ఒక్కచోట కలుసు కుంటారు. వదువుచేత నోము నోయిస్తారు. ఊళ్ళో వాళ్లందరినీ బంధుత్వపు వరస కలిపి నోరారా పలకరిస్తారు. 'సందె దీపాలనోము నోచుకున్న మహిళలు సంధ్య వేళ ఇళ్లకు వెళ్లి స్వయంగా ఆ ఇళ్లలో దీపం పెడతారు. ఇంట్లో దీపం పెట్టిన ఆడపిల్ల పట్ల ఆ ఇంటివారికి బాధ్యతతో కూడిన బంధం ఏర్పడుతుంది. ఏ నోము నోచుకున్నా ఇంటింటికీ వెళ్లి నోచుకున్న వస్తువులను పంచుతారు. ఆడపిల్లల చేత నోములన్నీ చేయించే బాధ్యత పుట్టింటివారిదే. ఏటా ఆడపిల్ల పుట్టింటికి రావాలి, వాళ్లకి ఎల్లవేళలా మాతోడు అని చెప్ప డమే దీని ఉద్దేశం. ఇంకా పెళ్లి చేసి పంపించ డంతో అమ్మాయి పట్ల తల్లిదండ్రుల బాధ్యత తీరిపోలేదనీ, అమ్మానాన్నలతో పాటు బంధువులూ ఎప్పుడూ ఆమెకు అండగా నిలవడం కూడా ఈ నోముల్లోని అంతరార్థం. □



## వయసు ఆటంకం కాదు

నేనేమన్నా చిన్నపిల్లనా.... చెప్పగానే ఇట్టే పట్టేయడానికి వయసు పైబడ్డ వాళ్ళు ఇలాంటి మాటలు అనడం మనం వింటూ ఉంటాం. కానీ ఓ కళే, నైపుణ్యంతో నేర్చుకోవడానికి మనం చిన్నపిల్లలుగానే ఉండక్కర్లేదని చెబుతోంది ఈ అధ్యయనం. కోపెన్ హెగెన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు చేసిన పరిశోధన ఇది. నాట్యం, సంగీతం ... ఇలా నైపుణ్యం ఏదైనా సరే, చిన్నవయసులోనే ఒంట పడతాయి అన్న భావన మనలో ఉంటుంది. ఆ వయసుని గోల్డెన్ పీరియడ్ అంటుంటారు. కానీ ఒక విద్యను నేర్చుకోవడానికి గోల్డెన్ పీరియడ్ అంటూ ఏది ఉండదని స్పష్టం చేస్తోంది ఈ పరిశోధన, పదేళ్లలోపు పిల్లల్ని ఒక బృందంగా, పదహారేళ్లలో ఉండేవారిని ఒక బృందంగా, అలాగే ముప్పైఏళ్లలోపు వారిని ఒక బృందంగా తీసుకుని వారికి కొన్ని నైపుణ్యాలను నేర్పించారు. ఇందులో చిన్నపిల్లలు ఎలా చురుగ్గా నేర్చుకున్నారో పెద్దవాళ్లూ అంతకన్నా చురుగ్గా, వేగంగా నేర్చుకున్నారట. కాకపోతే.... ఎంత వేగంగా నేర్చుకున్నారో అంతే వేగంగా ఆ నైపుణ్యాలని మర్చిపోయారట. పెద్దవాళ్లకుండే బాధ్యత, నిద్రలేమి కారణంగా వాళ్ళు సాధన చేయకపోవడమే ఇందుకు కారణమని తేల్చారు. తప్ప మేధో అంతే వాళ్లికే సమస్య లేదని నిర్ణయించారు. కాబట్టి శ్రద్ధా, సాధనా తోడైతే ఎంత పెద్దవాళ్లైనా కొత్త అంశాలు నేర్చుకోవచ్చు. □

## రంగవల్లి





శాంతి సర్వా
సరూర్‌నగర్

21 చుక్కలు
3 వరుసలు
రథం ఆకారంలో
పెటుకోవలెను

18 చుక్కలు
6 వరుసలు
ఇటు అటు వదిలి
6 వరకు





జానకి , కెఆర్‌ఆర్ హిల్స్ , హైద్రాబాద్

32 చుక్కలు
6 వరుసలు
6 వచ్చే వరకు



ఎ. మహాలక్ష్మి , టాటానగర్ బెంగళూరు

16 చుక్కలు
2 వరుసలు
2 వనరే
సరిచుక్క





చాపాకు ఇందుసాయి
తడ సూళ్ళూరుపేట
తిరుపతి జిల్లా

# రెండో వన్డేలో.. భారత్ గ్రాండ్ విక్టరీ

## ఐర్లాండ్‌పై 2-0తో సిరీస్ కైవసం



**ఢిల్లీ:** ఐర్లాండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో భారత మహిళలు వరుసగా రెండో విజయం నమోదు చేశారు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో భారత్ 116 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి రికార్డు స్థాయిలో 370 పరుగులు చేసింది. భారీ లక్ష్య ఛేదనలో దిగిన ఐర్లాండ్ 7 వికెట్లు నష్టానికి కేవలం 254 పరుగులకే పరిమితమైంది. భారత బౌలర్లలో దీప్తి శర్మ 3, ప్రియా మిశ్రా 2, సాధు, సయాలి తలో వికెట్ తీశారు. సూపర్ సెంచరీతో అదరగొట్టిన జెమీమా రోడ్రిగ్స్ ఖిప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుంది. ఇక భారీ లక్ష్య ఛేదనలో కౌల్టర్ (80 పరుగులు) మినహా పెద్దగా ఎవరూ రాణించలేక పోయారు. ఏ దశలోనూ ఐర్లాండ్ పోటీలో లేదు. టీమ్ఇండియా బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేశారు. అయితే వికెట్లు పడకపోయినప్పటికీ ఐర్లాండ్ వేగంగా పరుగులు సాధించలేకపోయింది. ఫార్బెస్ (38 పరుగులు), డెలానీ (37 పరుగులు), పాల్ (27 పరుగులు) ఫర్వాలేదనిపించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ రికార్డు స్థాయి స్కోర్ (370 5 పరుగులు) నమోదు చేసింది. మహిళల వన్డే హిస్టరీలో భారత్‌కు ఇదే అత్యధిక స్కోర్. జెమీమా రోడ్రిగ్స్ (102 పరుగులు; 91 బంతుల్లో 124) సెంచరీతో చెలరేగగా, ఓపెనర్లు స్మృతి మంధాన (73 పరుగులు), ప్రతీకా రావల్ (67 పరుగులు) హార్లీన్ డియోల్ (89 పరుగులు) హాఫ్ సెంచరీలు బాదారు. రిచా ఘోష్ (10) వేగంగా ఆడే క్రమంలో ఔట్ అయ్యింది. ఐర్లాండ్ బౌలర్లలో ఓర్లా 2, కెల్లీ 2, డెంప్సీ ఒక వికెట్ తీశారు. తాజా విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ మరో మ్యాచ్ మిగిలుండగానే 20తో కైవసం చేసుకుంది. ఇక ఇరు జట్ల మధ్య మూడో వన్డే జనవరి 15న జరగనుంది.

## ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో..

# తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టిన నగాల్




**ఢిల్లీ:** ఆస్ట్రేలిస్ట్రేయన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్‌లో భారత కథ ముగిసింది. బరిలో ఉన్న ఏకైక భారత ప్లేయర్ సుమిత్ నగాల్ తొలి రౌండ్లోనే ఇంటిదారి పట్టాడు. ప్రపంచ 25వ ర్యాంకర్, చెక్ రిపబ్లిక్‌కు చెందిన టొమాస్ మఖచ్‌తో మెల్‌బోర్న్‌లో జరిగిన తొలి రౌండ్స్‌లో ప్రపంచ 91వ ర్యాంకర్ నగాల్ 3-6, 1-6, 5-7తో ఓడిపోయాడు. 2 గంటల 5 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో నగాల్ ఐదు డబుల్ ఫాల్ట్‌లు, 20 అనవసర తప్పిదాలు చేశాడు. 19 విన్నర్స్ కొట్టిన నగాల్ తన సర్వీసును ఏడుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీసును రెండుసార్లు బ్రేక్ చేశాడు. తొలి రౌండ్లో ఓడిన నగాల్‌కు 1,32,000 ఆస్ట్రేలియన్ డాలర్ల (భారత్ కరెన్సీలో 69 లక్షల 94 వేల రూపాయలు) ప్రైజ్ మనీ లభించింది.

# హాకీ ఇండియా లీగ్‌లో.. కళింగపై 5-1 తేడాతో హైదరాబాద్ గెలుపు

### మహిళల హాకీలో ఒడిశా వారియర్స్ శుభారంభం

**ఢిల్లీ:** పురుషుల హాకీ ఇండియా లీగ్‌లో హైదరాబాద్ తూఫాన్స్ జట్టు విజయాల పరంపర కొనసాగిస్తోంది. తాజాగా వేదాంత కళింగ లాన్సరనజట్టుపై నాలుగో విజయం నమోదు చేసింది.



వేదాంత కళింగ లాన్సర్స్ జట్టుతో రూర్కెలాలో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ తూఫాన్స్ జట్టు 5-1 గోల్స్ తేడాతో గెలిచింది. తూఫాన్స్ తరఫున గొంజాలో పిలాట్ (6వ నిముషం, 30వ నిమిషాల్లో) రెండు గోల్స్ చేయగా, మైకో కసెల్లా (21వ నిమిషంలో), టిమ్ బ్రాం డ్ (47వ నిమిషంలో), అర్ ద్వీప్ సింగ్ (54వ నిమిషంలో) ఒక్కో గోల్ సాధించారు. కళింగ లాన్సర్స్ జట్టుకు అలెగ్జాండర్ హెండ్రిక్స్ (5వ నిమిషంలో) ఏకైక గోల్ అందించాడు. ఆరు మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న హైదరాబాద్ తూఫాన్స్ జట్టు 10 పాయింట్లతో రెండో స్థానానికి చేరుకుంది.

**ఒడిశా వారియర్స్ బోణీ..** కాగా రాంచీలో మొదలైన తొలి మహిళల హాకీ ఇండియా లీగ్‌లో ఒడిశా వారియర్స్ జట్టు శుభారంభం చేసింది. ఒడిశా వారియర్స్ 4-0 గోల్స్ తేడాతో ఢిల్లీ ఎస్జీ పైపర్స్ జట్టును ఓడించింది. ఒడిశా వారియర్స్ తరఫున యిబ్బీ జాన్సెన్ (16వ నిముషంలో, 37వ నిమిషంలో) రెండు గోల్స్ చేయగా, బల్జీత్ కౌర్ (42వ నిమిషంలో), ఫ్రీక్ మోయిస్ (43వ నిమిషంలో) ఒక్కో గోల్ సాధించారు.



# భారత్‌లో ఒలింపిక్స్!

### అహ్మదాబాద్ సహా వివిధ చోట్ల విశ్వక్రీడలు

**ఢిల్లీ:** కామన్వెల్త్ క్రీడలు-2010లో బహుళ క్రీడల టోర్నీకి చివరి సారిగా ఆతిథ్యమిచ్చిన భారత్, ఇప్పుడు 2036 ఒలింపిక్స్‌ను నిర్వహించేందుకు తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే ఆ విషయాన్ని తెలియజేస్తూ అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీకి ఓ లేఖను కూడా సమర్పించింది. అయితే అహ్మదాబాద్‌లో ఈవిశ్వ క్రీడలను నిర్వహించాలన్నదే కేంద్ర ప్రభుత్వ ఆలోచన. ఈ క్రమంలో ఒకవేళ బిడ్ గెలిస్తే ఒక్క అహ్మదాబాద్‌లోనే కాకుండా దేశంలోని వివిధ నగరాల్లోనూ ఈ పోటీలను నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే దేశంలో ఉన్న క్రీడా సౌకర్యాలను ఉపయోగించుకోవాలన్నదే వారి ఉద్దేశం. అయితే ఈ ప్లాన్ ఓకే చేసినా కూడా అహ్మదాబాద్ ప్రధాన కేంద్రంగానే పోటీలు జరుగుతాయని తెలుస్తోంది. ఖర్చును తగ్గించడం కోసం ఏ ఆతిథ్య దేశమైనా సరే ఒలింపిక్ క్రీడలను ఒకటి కంటే ఎక్కువ నగరాల్లో నిర్వహించడానికి వీలు కల్పించే ప్రతిపాదనకు అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం (ఐఓసీ) 2014లోనే ఆమోదం తెలిపింది. అందుకే ఒలింపిక్ ఆతిథ్య హక్కులు భారత్‌కు దక్కితే ఇక ఇక్కడి వివిధ నగరాల్లో ఉన్న క్రీడా వసతులకు తగినట్లుగా ఆయా ఈవెంట్లను నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతాయి. ఎలా ఉంటే హాకీ కేంద్రంగా పేరున్న ఒడిశాలో హాకీ మ్యాచ్‌లను ఆడిస్తారు. అలాగే రోయింగ్ ఈవెంట్లను భోపాల్‌లో, ఆ తర్వాత కనోయింగ్, కయాకింగ్‌లకు పుణె వేదికగా మారనుంది. ఇక క్రికెట్, రెజ్లింగ్, బ్యాడ్మింటన్ లాంటి క్రీడలకు సంబంధించిన వేదికల గురించి ప్రభుత్వం అలాగే క్రీడా మంత్రిత్వశాఖ మధ్య చర్చలు జరుగుతున్నాయి. క్రికెట్ టోర్నీలను నిర్వహించేందుందుకు ముంబయి, ఢిల్లీ, అహ్మదాబాద్‌లు టాప్ ప్రియారిటీ లిస్ట్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఇండోర్ ఈవెంట్లకు చాలా వరకు అహ్మదాబాద్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదిక అయ్యే అవకాశం ఉంది. పెద్ద మొత్తంలో ఈవెంట్లను ఆర్గనైజ్ చేసేందుకు అవసరమయ్యే అన్ని వసతులు అక్కడ ఉన్నాయి. అయితే ఒలింపిక్స్ నిర్వహణకు సంబంధించిన సమగ్ర ప్రణాళికను అధికారులు త్వరలోనే ఐసీసీకి సమర్పించనున్నట్లు సమాచారం. కాగా 2028 ఒలింపిక్స్‌కు లాస్‌ఏంజిలెస్, ఆ తర్వాత 2032 ఒలింపిక్స్‌కు బ్రిస్బేన్ ఆతిథ్యమివ్వనున్నాయి. అయితే 2036 ఒలింపిక్ నిర్వహణ హక్కుల కోసం భారత్‌తో పాటు దక్షిణ కొరియా, మెక్సికో, ఇండోనేసియా, తుర్కియే, పోలెండ్, ఈజిప్ట్ పోటీ పడుతుండగా, మరి ఎవరికి అవకాశం వస్తుందనేది సందేహాస్పదమవుతోంది.

# ఛాంపియన్ ట్రోఫీకి 6 టీమ్‌లు రెడీ






### తేలని మరో 2 జట్ల ప్లేయర్లు

### ఖరారు కాని భారత్, పాకిస్థాన్ స్క్వాడ్‌లు

**ఢిల్లీ:** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నీకి సన్నాహాలు మొదలయ్యాయి. ఈ సన్నాహాల్లో తొలి అడుగుగా ఇప్పుడు అన్ని క్రికెట్ బోర్డులు తమ జట్టులను ప్రకటిస్తున్నాయి. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో మొత్తం 8 జట్లు పోటీపడుతున్నాయి. ఈ ఎనిమిది జట్లలో 6 జట్లను ప్రకటించారు. పాకిస్థాన్, భారత్ తమ జట్లను ఇంకా ప్రకటించలేదు. ఆతిథ్య దేశమైన పాకిస్థాన్ ఈ వారంలోనే తమ జట్టును ప్రకటించే ఛాన్స్ ఉంది. ఆ తర్వాత టీమిండియా ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఖరారైన జట్లలో దక్షి ణాఫ్రికా జట్టుకు సంబంధించి టెంబా బావుమా (కెప్టెన్), టోనీ డి జోర్జి, మార్కో జాన్సెన్, హెన్రిక్ క్లాసెన్, కేశవ్ మహరాజ్, ఐడెన్ మార్క్రామ్, డేవిడ్ మిల్లర్, వియాన్ ముల్డర్, లుంగి ఎన్గిడి, హెన్రిక్ నోకియా, కగిసో రబడ, ర్యాన్ రికెల్టన్, తబ్రెజ్సీ, టాబ్రెజ్సీ డస్సెన్, ట్రిస్టన్ స్టబ్స్ ఉన్నారు. ఇంగ్లండ్ జట్టులో జోస్ బట్లర్ (కెప్టెన్), జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెతెల్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్స్, బెన్ డకెట్, జామీ ఓవర్‌టన్, జామీ స్మిత్, లియామ్ లివింగ్‌స్టోన్, ఆదిల్ రషీద్, జో రూట్, సాకిబ్ మహమూద్, ఫిల్ సాల్ట్, మార్క్ విల్ట్, న్యూజిలాండ్ జట్టులో మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), డెవాన్ కాన్వే, టామ్ లాథమ్ (వికెట్ కీపర్), కేన్ విలియమ్సన్, రచిన్ రవీంద్ర, విల్ యంగ్, మార్క్ చాప్‌మన్, గ్లెన్ ఫిలిప్స్, డారిల్ మిచెల్, నాథన్ స్మిత్, లాకీ ఫెర్గూసన్, బెన్ సియర్స్, విలియం ఒరోక్ మాట్ హెన్రీ, మైఖేల్ బ్రేస్‌వెల్, ఆఫ్ఘనిస్థాన్ జట్టులో హష్మతుల్లా షాహిదీ (కెప్టెన్), ఇబ్రహీం జద్రాన్, రహ్మానుల్లా గుర్బాజ్, సెదిఖుల్లా అటల్, రహమత్ షా, ఇక్రమ్ అలీఖిల్, గుల్బాదిన్ నాయబ్, అజ్మతుల్లా ఒమర్జాహి, మహ్మద్ నబీ, రషీద్ ఖాన్, ఏఎం గజన్‌ఫార్, నౌరల్‌హక్‌మెద్, ఫరూఖీ, ఫరీద్ మాలిక్, నవీద్ జద్రాన్, బంగ్లాదేశ్ జట్టులో నజ్ముల్ హుస్సేన్ శాంటో (కెప్టెన్), ముష్ఫికర్ రహీమ్ (వికెట్ కీపర్), తౌహిద్ హృదయ్, సౌమ్య సర్కార్, తాంజిద్ హసన్, మహ్మదుల్లా, జాకర్ అలీ, మెహిదీ హసన్ మిరాజ్, రిషద్ హుస్సేన్, తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రహ్మాన్, అహ్మద్, పరిజుర్ రహ్మాన్ టాంజిమ్ హసన్, నహీద్ రాణా, ఆస్ట్రేలియా వన్డే జట్టులో పాట్ కమ్మిన్స్ (సి), అలెక్స్ కారీ, నాథన్ ఎల్లిస్, ఆరోన్ హార్డీ, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మార్నస్ లాబుషాగ్నే, మిచెల్ మార్ష్, గ్లెన్ మాక్స్‌వెల్, మాట్ షార్ట్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోనిస్ జంపా ఉన్నారు.

# బడ్జెట్‌పై బులియన్ మార్కెట్ ఆశలు..

**ముంబై, జనవరి 13:** ఫిబ్రవరి 1న యూనియన్ బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్ల మెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశంఉంది. అయితే ఈ బడ్జెట్‌పైనే దేశంలో బులియన్ మార్కెట్ రంగం ఆశ లు పెట్టకుంది. ముఖ్యంగా బంగారంపై జీఎస్టీ విషయంలో కేంద్ర నిర్ణయంపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యాస్పెక్ట్ గ్లోబల్ వెంచర్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్‌పర్సన్, ఇండియా బులి యన్, జ్యుయెలర్స్ అసోసి యేషన్ (ఐబీజేఏ) వైస్ ప్రెసిడెంట్ అక్ష కాంబోజ్ కేంద్రం తీసుకునే చర్యలపై తన అంచనాలను ఇటీవల సోషల్ మీడియాలో వెల్లడించారు. భారతఆర్థికవ్యవస్థ, సాంస్కృతిక వారసత్వంలో బంగారు రంగం కీలక పాత్ర పోషిస్తుందని కాంబోజ్ చెప్పారు. దిగుమతి సుంకాలను తగ్గించడం వంటి పోటీతత్వాన్ని పెంచే విధానాలను తమ ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఇలాంటి చర్యలుఅక్రమ దిగుమతులను అరికట్టవచ్చని వివరించారు. అలాగే గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్‌లకు మద్దతు ఇచ్చే చర్యలపై బులి యన్ మార్కె



ట్ కూడా ఆసక్తిగా ఉందని వెల్లడించారు. ఈ కార్య క్రమాలు నిష్క్రియ బంగారం నిల్వల విలువను అన్ లాక్ చేయడంతో పాటు అధికారిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ గోల్డ్ రసీదుల (ఈజీఆర్‌ఎస్)లో ట్రేడింగ్‌లో ఉన్న అడ్డంకు లను పరిష్కరించేందుకు తక్షణ ప్రభుత్వ జోక్యం అవసరమని కాంబోజ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా జీఎస్టీ సమ్మతిని క్రమబద్ధీకరించడంతో హాల్‌మార్కింగ్ నిబంధనలను స్పష్టం చేయాలని కోరుతు న్నారు. కేంద్రం బంగారంపై తీసుకునే మార్పు లు ఈ రంగం సామర్థ్యాన్ని విశ్వసనీయతను బలోపేతం చేస్తాయని కాంబోజ్ చెప్పారు. గ్రామీణ పొదుపు, ఉపాధికి అంటే ముఖ్యంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎం ఈలు) గణనీయమైన సహకారాన్ని అందించే బంగారు రంగం, స్థిరత్వాన్ని నిర్ధారించే ఆర్థిక విధానాలను కోరుకుంటుందని వివరించారు. గిఫ్ట్ సిటీలో నగల ఎగుమతి కేంద్రాలు, టైర్ 2 నగరాల్లో చిన్న జ్యువెలరీ పార్కులను ఏర్పాటు చేయాలని పరిశ్రమ వాటాదారులు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలతో బంగారం ఎగుమతులు భారీగా పెంచుతాయని కాంబోజ్ చెప్పారు.

# ఆర్‌బిఐకి రాని రూ.2వేల నోట్లు రూ.6,700కోట్లు


**ముంబై, జనవరి 13:** రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2000 నోట్లను ఉపసంహరించుకుం టున్నట్లు ప్రకటించి ఏడాదిన్నర దాటింది. అయితే 1.88శాతం కరెన్సీ నోట్లు ఇంకా వెనక్కి రాలేదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనవరి 1, 2025 న అధికారికంగా ప్రకటించింది. ఆర్‌బిఐ డేటా ప్రకారం, తిరిగి రాని కరెన్సీనోట్లు రూ.6,691 కోట్లు ఉందని తెలిపింది. 2023లో రూ.2 వేల నోట్లను వెనక్కి తీసుకున్నారు. తదనంతరం, భారతదేశంలోని అన్ని బ్యాంకు శాఖలలో రూ.2000 నోట్లను డిపాజిట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. దీని ప్రకారం ప్రజలు తమ వద్ద ఉన్న రూ.2 వేల నోట్లను బ్యాంకులతో పాటు ప్రభుత్వ ఆమోదం పొందిన స్థలాల్లో డిపాజిట్ చేశారు. ఈ పథకం చెలామణిలో ఉన్నప్పుడు మొత్తం రూ.2000 నోట్ల విలువ రూ.3.56 లక్షల కోట్లు. ఇది డిసెంబర్ 31, 2024 నాటికి రూ.6,691 కోట్లకు తగ్గిందని ఆర్‌బీఐ అధికారిక గణాంకాలు తెలిపాయి. అంటే చెలామణిలో ఉన్న రూ.2000 నోట్లలో 98.12 శాతం తిరిగి వచ్చినట్లు ఆర్బీఐ ప్రకటించింది. దానికి సంబంధించి రూ.2




వేల నోట్లలో 1.88 శాతం తిరిగి రాలేదు. ఆర్‌బీఐ అధికా రిక గణాంకాల ప్రకారం దీని విలువ రూ.6,691కోట్లు. ప్రింటింగ్ నిలిపివేత గతంలో 2018 -19లో రూ.2 వేల నోట్ల ముద్రణ నిలిచి పోయింది. అంటే రూ.1000, రూ.500 నోట్ల రద్దు తర్వాత ప్రజలకు డబ్బులు అందడంలో ఇబ్బంది ఏర్పడింది. ఈ క్రమంలోనే రూ.2 వేల నోట్లను ప్రవేశపెట్టారు. ఈ లక్ష్యం నెరవేరిన తర్వాత రూ.2వేల నోట్ల ముద్రణ నిలిపి వేసింది.

# ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థలపై చర్యలు!

**ముంబై, జనవరి 13:** ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ దిగ్గజాలు జొమాటో, స్విగ్గీలపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఆర్ఏఐ) సన్నద్ధమవుతోంది. ఈ కంపెనీలు అనుసరిస్తున్న పద్ధతుల ద్వారా మార్కెట్ తటస్థతకు భంగం వాటిల్లుతున్నట్లు తెలిపింది. దాంతో దేశ వ్యాప్తంగా వేలాది రెస్టారెంట్ల మనుగడ భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఎన్ఆర్ఏఐ ఆందోళన వ్యక్తం చేసింది. ఫుడ్ ఐటమ్స్ డెలివరీ చేయడానికి జొమాటో, స్విగ్గీలు, బ్లింకిట్ బిస్ట్రో, స్విగ్గీ స్నాక్ వంటి ప్రత్యేక యాప్ లను ప్రారంభించాయి. దీని వల్ల మార్కెట్‌పై గుత్తాధిపత్యాన్ని చలాయించాలని భవిస్తున్నాయి. ఇది న్యాయబద్ధమైన పోటీకి వ్యతిరేకం అని విమర్శలున్నాయి. సంబంధిత వినియోగదారుల డేటాను రెస్టారెంట్లతో పంచుకోకుండా పోటీ ఉత్పత్తులను సృష్టించడానికి జొమాటో, స్విగ్గీ పకడ్బందీ విధానాలు అనుసరిస్తున్నాయి. రెస్టారెంట్ డేటాను మాత్రం తమకుఅనుకూలంగా వినియోగిస్తున్నాయని ఎన్ఆర్ఏఐ పేర్కొంది. రెస్టారెంట్ పరిశ్రమ ప్రయోజనాలను పరిరక్షించడానికి అందుబాటులో ఉన్న అన్ని చట్టపరమైన పరిష్కారాలను అనుసరించడానికి కట్టుబడి ఉన్నామని ఎన్ఆర్ఏఐ పేర్కొంది.




జొమాటో, స్విగ్గీలు మార్కెట్‌పై గుత్తాధిపత్యం సాధించకుండా నిరోధించ డానికి సంబంధిత అధి కారులకు ఫిర్యాదు చేయడం, చట్టపరమైన చర్యలు తీసుకోవడం వంటివి చేస్తున్నట్లు తెలిపింది. జొమాటో, స్విగ్గీ తమ వినియోగదారులకు భోజనంతో పాటు ఇతర ప్రత్యేక సేవలందించేందుకు కొన్ని యాప్‌లను ఇటీవల ప్రారంభించాయి. జొమాటో బ్లింకిట్ బిస్ట్రో పేరుతో కొత్త యాప్‌ను లాంచ్ చేసింది. భోజనం,స్నాక్స్, పానీయాలను 10 నిమిషాలు, అంతకంటే తక్కువ సమయంలో డెలివరీ చేస్తామని తెలిపింది.


# ఫేస్‌బుక్ నుంచి వైదొలగుతున్న యూజర్లు

**వాషింగ్టన్, జనవరి 13:** ప్రముఖ సోషల్ మీడియాకంపెనీ మెటా తాజా నిర్ణయం బూమ్ రాంగ్ లా మారింది. సోషల్ మీడియాలో పారదర్శ కత ఉండాలనే స్ఫూర్తికి విరుద్ధంగా మారింది. దీంతో ఆ కంపెనీకి చెందిన సోషల్‌మీడియా ప్లాట్ ఫాంలు ఫేస్‌బుక్, ఇన్‌స్టా యూజర్లు తమ ఖాతాలను డిలీట్ చేస్తున్నారు. సోషల్ మీడియా విస్తృతంగా అందుబాటులోకి రావడంతో సమాచార వ్యాప్తి వేగంగా జరుగుతోంది. అదేసమయంలో తప్పుడు, నిరాధార వార్తలు కూడా వేగంగా జనంలోకి వెళుతున్నాయి. ఈ క్రమంలోనే పలు సామాజిక మాధ్యమాలు 'ఫ్యాక్ట్ చెకింగ్' ప్రమాణాలను పాటిస్తున్నాయి. తమ యూజర్లు పెట్టే పోస్టులకు సంబంధించి క్రాస్ చెకింగ్‌కు ఏర్పాట్లు చేశాయి. ఇందులో భాగంగా ఏదేని పోస్టుపై మిగతా యూజర్లు సందేహం వ్యక్తం చేస్తే సాంకేతికత సాయంతో క్రాస్ చెకింగ్ చేసి నిజాలు వెల్లడించే అవకాశం కల్పిస్తున్నాయి. సోషల్ మీడియాలో పారదర్శకతకు ఫ్యాక్ట్ చెకింగ్ టూల్స్ సాయపడుతున్నాయి. అయితే, మెటా కంపెనీ ఈ ఫ్యాక్ట్ చెకింగ్ వ్యవస్థను వినియోగించకూడదని తాజాగా నిర్ణయం తీసుకుంది. తమ కంపెనీకి చెందిన ఫేస్‌బుక్, ఇన్‌స్టా సహా పలు సామాజిక మాధ్యమాలలో పెట్టే పోస్టులకు ఫ్యాక్ట్ చెకింగ్ మెజర్స్ పాటించబోమని ప్రకటించింది. ఈ నిర్ణయంపై సాంకేతిక నిపుణులతో పాటు ఫేస్ బుక్, ఇన్ స్టా యూజర్ల నుంచి కూడా వ్యతిరేకత వ్యక్తమైంది. మెటా నిర్ణయాన్ని నిరసిస్తూ యూజర్లు తమ ఫేస్ బుక్, ఇన్ స్టా ఖాతాలను డిలీట్ చేస్తున్నారు. ఆయా సామాజిక మాధ్యమాల నుంచి వైదొలుగుతున్నారు.




# నకిలీ రూ.500 నోట్ల హల్‌చల్!

**న్యూఢిల్లీ, జనవరి 13:** సాధారణంగా బ్రాండెడ్ వస్తువులు, బట్టలు లేదా ఏదైనా ప్రొడక్ట్స్ కాపీ చేసి ఒరిజినల్ వాటికీ అచ్చం జిరాక్స్ కాపీ చేసి అమ్ముతుంటారు. ఇండియాలో నోట్ల రద్దు గురించి మీకు గుర్తుండే ఉంటుంది. మన దేశంలో అతిపెద్ద కరెన్సీ నోటు 2000ను 2016 సమయంలో చలామణి నుండి తొలగించారు. ఇందుకు ఒక ముఖ్యమైన కారణం నకిలీ నోట్లను అరికట్టడానికి, 2000నోటు రద్దు తరువాత ప్రస్తుతం పెద్ద కరెన్సీ అయినా రూ.500 నోటుకి సంబంధించి సోషల్ మీడియాలో ఒక వార్త చక్కర్లు కొడుతుంది. అదేంటంటే రూ.500 నకిలీ నోటు. అసలు విషయం ఏంటంటే రూ.500 నోటుపై "రిజర్వ్" అనే పదం ఉంటుంది. అయితే అది కాస్త తేడా ఉంది. ఆ నోట్‌ను చూపిస్తూ ఒకతను వీడియో తీసి సామజిక మాధ్యమాల్లో వదిలాడు. దీంతో సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ అవడంతో నకిలీ నోట్ల వ్యవహారం వెలుగు చూసింది. ఫేక్ 500 నోట్లను గుర్తించడం గురించి కొందరు ఫోటోలు, వివరాలతో వీడియోలు చేసి అప్రమత్తం చేస్తున్నారు. అయితే ఇవన్నీప్రజల్లో అవగాహన పెంచడానికి మాత్రమే. నకిలీ 500నోట్లను అరికట్టాలంటే వ్యాపారులు, ప్రజలు కూడా ఏదైనా లావాదేవీలు చేస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని, నకిలీ నోట్ల గురించి అనుమానం వస్తే స్థానిక పోలీసులు, అధికారులు తెలియజేయాలని కోరుతున్నారు. రూ.500నోటుపై ఉన్న గ్రీన్ కలర్‌స్ట్రిప్‌ను గమనించండి. దాన్ని కాస్త క్రాస్‌గా చూస్తే బ్లూ కలర్‌లో మెరుస్తూ కనిపిస్తే అది నిజమైన నోట్. ఒక వేళ కలర్ మారకుండా గ్రీన్ కలర్‌లోనే ఉంటే అది ఫేక్ నోట్ అని గుర్తించుకోవాలి. రూ.500 నోటుపై కుడి వైపు ఉన్న నంబర్లు చిన్న సైజులో ఉండాలి. ఒకవేళ ఆలా కాకుండా పెద్దగా లేదా వేరే స్టయిల్‌లో ఉంటే అలంటి నోటు నకిలీ అని కన్ఫర్మ్ చేసుకోవాలి. రూ.500 నోటు ఎడమ వైపు కింద ఉన్న బాక్సులో సరిగ్గా గమనిస్తే 500 అని రాసి ఉండాలి. అలా లేకపోతే అసలైన నోటు కాదని తెలుసుకోవాలి. ఇండియాలో నకిలీ నోట్ల హల్చల్ కొత్తేమి కాదు, గతంలో చాలా నకిలీ నోట్ల కుంభకోణం బయట పడింది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది 14.4 శాతం ఫేక్ నోట్లు పెరిగాయని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా యాన్యువల్ రిపోర్ట్‌లో తెలిపింది. దీన్ని బట్టి నకిలీ రూ.500 నోట్లు ఎన్ని ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.




# వాణిజ్యం

## ఇటిఎఫ్‌లో పెట్టుబడికి ఇదే సమయం!

**న్యూఢిల్లీ, జనవరి 13:** చాలా మంది ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఇటిఎఫ్)లో ఇన్వెస్ట్ చేసి లాభాలు గడిస్తున్నారు. మ్యూచువల్ ఫండ్‌లు, షేర్ల మాదిరిగానే, ఇటిఎఫ్‌లు కూడా పెట్టుబడి సాధనం. ఇక్కడ మీరు బంగారం, ఇండెక్స్, బాండ్ ఇటిఎఫ్‌లు, అంతర్జాతీయ ఇటిఎఫ్‌లు వంటి ఏ రూపంలోనైనా పెట్టుబడి పెట్టవచ్చు. ఇది పాసివ్ ఇన్వెస్ట్‌మెంట్, చాలా మంది మ్యూచువల్ ఫండ్స్ కంటే ఇటిఎఫ్‌లను మంచి పెట్టు బడి ఎంపికగా భావిస్తారు. మీరు కూడా ఇటిఎఫ్‌లలో ఇన్వెస్ట్ చేయాలనుకుంటే పెట్టుబడికి సరైన సమయాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యమని నిపుణులు అంటున్నారు. అందుకే ఇటిఎఫ్‌లో పెట్టుబడిపెట్టడానికి ఉత్తమసమయం ఏమిటో చూద్దాం. ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ సాధారణంగా పదవీ




విరమణ ప్రణాళిక వంటి లక్ష్యాల కోసం మంచి పెట్టుబడులుగా పరిగణి స్తారు. ఎందుకంటే వాటి తక్కువ ఖర్చులు, దీర్ఘకాలికంగా అధిక రాబడిని అందించగల సామర్థ్యం ఉంటుంది. ఇటిఎఫ్ సంబంధిత పెట్టుబడులలో నిపుణులు పెట్టుబడి సమయాని కి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తారు. మీరు ఇటిఎఫ్‌లో పెట్టుబడి పెట్టాలనుకుంటే మీరు ఎప్పుడు పెట్టుబడి పెట్టాలి? అని తెలుసుకోవడం చాలా ముఖ్యం. సరైన ప్లాన్‌ను అనుసరించి పెట్టుబడి పెట్టకపోతే భవిష్యత్తులో నష్టపోయే ప్రమాదం ఉంది. అందుకే ఇటిఎఫ్‌లలో పెట్టుబడి పెట్టడానికి సులభమైన మార్గం కొనుగోలు చేయడం. స్టాక్ మార్కెట్ లేదా ఇటిఎఫ్ ఇండెక్స్ పడిపోయినప్పుడు ఇటిఎఫ్‌లలో పెట్టుబడి పెట్టడానికి ఇది సరైన సమయం అని నిపుణులు సలహా ఇస్తారు. మరొక విషయం ఏమిటంటే ఈటీఎఫ్ నిజానికి ఒక పాసివ్ పెట్టుబడి, దానిని కొనడానికి, విక్రయించడానికి నిర్దిష్ట సమయం లేదు. కానీ మీరు తెలివిగా ఆలోచించి పెట్టుబడి పెట్టడం ద్వారా మీ పెట్టుబడికి సంబంధించిన నష్టాన్ని తగ్గించుకోవచ్చని సూచిస్తున్నారు నిపుణులు. మీరు 5 నుండి 10 సంవత్సరాల పాటు దీర్ఘకాలం పాటు పెట్టుబడి పెట్టినట్లయితే, మీరు మీ నష్టాన్ని చాలా వరకు తగ్గించుకోవచ్చు. మీరు 23 సంవత్సరాల కాలానికి పెట్టుబడి పెట్టాలనుకుంటే మీరు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.